

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


రెవెన్యూ శాఖలో జగన్ పాపాలను కడుగుతున్నాం

- తప్పులు బయటకొస్తున్నాయనే డైవర్షన్ పాలిటిక్స్
- ధర్మాన ప్రసాదరావు అబద్ధాలు సిగ్గుచేటు
- మంత్రి అనగాని సత్యప్రసాద్

9

## స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా..

# అమరావతిలో అమరజీవి స్మృతివనం



- రాజధానిలో 58 అడుగుల విగ్రహం
- పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో తెలుగుజాతిని అగ్రపథాన నిలిపేలా సుపరిపాలన
- మూడు రాజధానుల పేరుతో గత పాలకుల మహా కుట్ర
- గత పాలనలో రాజధాని పేరు చెప్పుకోలేని దుస్థితి
- అభివృద్ధి వికేంద్రీకరణతో మూడు ప్రాంతాల అభివృద్ధి
- పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

3

*అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నాను. మహాత్మా గాంధీ సిద్ధాంతాల ప్రభావంతో భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని ఉప్పు సత్యాగ్రహంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న ధీరోదాత్తుడు ఆయన. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే దృఢ సంకల్పంతో పోరాడి లక్ష్యం సాధించిన మహనీయుడు ఆయన. తన ప్రాణాలను కూడా లెక్కచేయని ఆయన త్యాగం మనలో స్ఫూర్తి నింపాలి. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు తన ప్రాణత్యాగంతో నాంది పలికిన ఆ మహనీయునికి శిరస్సు వంచి నమస్కరిస్తూ మరొక్కమారు నివాళి అర్పిస్తున్నాను.*

– సీఎం చంద్రబాబు నాయుడు



## ఆధ్యాత్మికత ద్వారా విశ్వ చైతన్యం

- కన్హా శాంతివనం సందర్శనలో సీఎం చంద్రబాబు
- హైదరాబాద్ శివారులోని శాంతివనంలో ముఖ్యమంత్రి పర్యటన
- దేశంలోనే అతి పెద్ద ధ్యాన కేంద్రం, వెల్‌నెస్ సెంటర్, రెయిన్ ఫారెస్ట్, హార్ట్‌ఫుల్ ఇంటర్నేషనల్ స్కూల్ సందర్శించిన సీఎం

2

*ప్రపంచంలోని అతిపెద్ద ధ్యాన కేంద్రాలలో ఒకటైన కన్హా శాంతివనాన్ని సందర్శించాను. పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం, విద్య, యువత.. మహిళా సాధికారత, ఆధ్యాత్మికతల కలబోతగా ఈ కేంద్రం విరాజిల్లుతోంది. ముఖ్యంగా ఇక్కడి హార్ట్‌ఫుల్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎంతో ప్రత్యేకం. యువతను, మహిళలను ఆధ్యాత్మికత వైపు నడిపిస్తోంది. పిల్లల్లో అంతర్ దృష్టి సామర్థ్యాలను అభివృద్ధి చేయడంతో పాటు వారిలో విజయ జిజ్ఞాసను పెంపొందిస్తోంది. కన్హా శాంతివనం నిర్వాహకులు, శ్రీరామచంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీ దార్శనికతను అభినందిస్తున్నాను. ఈ మహా యజ్ఞంలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను.*

– సీఎం చంద్రబాబు నాయుడు

## విశాఖలో ఎన్ఎస్‌టీఐ ఏర్పాటు చేయండి



- కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి జయంత్ చౌదరికి మంత్రి లోకేష్ వినతి

4



## నైపుణ్య గణనకి సహకరించండి

- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరిన మంత్రి నారా లోకేష్
- వివిధ ప్రాజెక్టులపై చర్చించిన మంత్రి

4

### కూటమి ప్రభుత్వంలో

## భారీగా కానిస్టేబుల్ పోస్టుల భర్తీ

- ఉద్యోగాలు పొందిన 5,757 మందికి 22 నుంచి శిక్షణ
- సివిల్, ఏపీఎస్పీ కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారితో నేడు సీఎం చంద్రబాబు సమావేశం
- మంగళగిరి ఏపీఎస్పీ 6వ బెటాలియన్ ప్రాంగణంలో సాయంత్రం 5 గంటలకు కార్యక్రమం

5

## దేశంలోనే మొదటి ఏఐడీ ఎడ్యుసిటీ

- భోగాపురంలో అభివృద్ధికి శ్రీకారం
- జీఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ ప్రాజెక్టును నేడు లాంఛనంగా ప్రారంభించనున్న మంత్రి లోకేష్

4

### విద్యా ప్రమాణాల పెంపునకు

## ఏపీకి మద్దతుగా నిలవాలి



- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు మంత్రి లోకేష్ వినతి

5

### హెల్మెట్ వినియోగంపై అవగాహనకు..

## తిరుపతి పోలీసుల చర్యలు భేష్

- సీఎం చంద్రబాబు అభినందనలు

4

## పీపీపీతో వైద్య రంగంలో విప్లవం

- రెండేళ్లలోనే మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి
- మొత్తం మెడికల్ సీట్లు 500 నుంచి 1700-2000కి పెరుగుతాయి
- పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 850 సీట్లు కేటాయింపు
- జగన్ హయాంలో మొండిగోడల్లో మెడికల్ కాలేజీలు
- కేంద్ర నిధులు రూ.1550 కోట్లతో కేవలం 18 శాతం నిర్మించి వదిలేశారు
- వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు
- మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టీకరణ

7

## కోటి సంతకాల పేరుతో జగన్‌రెడ్డి డ్రామాలు

- పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలతో మేలు
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా సిఫారసు చేసింది
- ఎక్కువమందికి వైద్య విద్య అందాలంటే తప్పనిసరి
- ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ ఎన్.విజయ్‌కుమార్

9

## జర్నలిస్టులకు అవకాశం

జర్నలిజంలో అనుభవం ఉండి.. సమకాలీన రాజకీయ అంశాలపై సమర్థ విశ్లేషణలు అందించగల అనుభవజ్ఞులకు ఆహ్వానం. తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో అనలిస్టులుగా పని చేయడానికి ఆసక్తికలిగిన అభ్యర్థులు.. తమ దరఖాస్తులను కింద పేర్కొన్న వాట్సాప్ నెంబర్‌కు పంపించవచ్చు. రాజకీయ, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహనతోపాటు.. సరళమైన తెలుగుపై పట్టు ఉండాలి. సంక్షిప్తరూపంలో భావ వ్యక్తీకరణ చేయగల సమర్థత ఉండాలి.

*తెలుగుదేశం పార్టీపట్ల నిబద్ధత, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న జర్నలిస్టులు, అనుభవజ్ఞులు దరఖాస్తు చేయవచ్చు.*

దరఖాస్తులను 9440477221 మొబైల్ నెంబరుకు పీడీఎఫ్ ఫార్మాట్‌లో వాట్సాప్ చేయవచ్చు.

టీడీపీ నాలెడ్జ్ సెంటర్,
తెలుగుదేశం కేంద్ర కార్యాలయం, మంగళగిరి.

చైతన్యరథం

# ఆధ్యాత్మికత ద్వారా విశ్వ చైతన్యం

- కన్హా శాంతివనం సందర్శనలో సీఎం చంద్రబాబు
- హైదరాబాద్ శివారులోని శాంతివనంలో ముఖ్యమంత్రి పర్యటన
- దేశంలోనే అతి పెద్ద ధ్యాన కేంద్రం, వెల్‌నెస్ సెంటర్, రెయిన్ ఫారెస్ట్, హార్ట్‌ఫుల్ ఇంటర్నేషనల్ స్కూల్ సందర్శించిన సీఎం



హైదరాబాద్ (చైతన్యరథం): ఆధ్యాత్మికత ద్వారానే విశ్వ చైతన్యం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం హైదరాబాద్ శివారులోని కన్హా శాంతివన ఆశ్రమాన్ని ఆయన సందర్శించారు. కన్హా శాంతివనం నిర్వాహకులు, శ్రీరామచంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీతో సమావేశమయ్యారు. శాంతివనంలోని ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం, వెల్‌నెస్ సెంటర్, యోగా కేంద్రం, హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్, పుల్లెల గోపీచంద్ స్టేడియంను దాజీతో కలిసి సీఎం చంద్రబాబు సందర్శించారు. అలాగే శాంతి వనంలో జరుగుతోన్న శాస్త్రీయ,వృక్షశాస్త్ర పరిశోధనల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. శాంతి వనంలో చేపడుతున్న జీవ వైవిధ్యం, పర్యావరణ కార్యక్రమాలను వీక్షిస్తూ సీఎం చంద్రబాబు రెయిన్ ఫారెస్ట్‌ను సందర్శించారు. రెయిన్‌ఫారెస్ట్ రూపకల్పన, దానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను సీఎంకు దాజీ వివరించారు. అలాగే ధ్యాన మందిరం వెలుపల ఉన్న వర్షపు నీటి సంరక్షణ ప్రాంతమైన బాబూజీ వనాన్ని సీఎం సందర్శించారు. హార్ట్‌ఫుల్‌నెస్ స్కూల్‌ను, గోపీచంద్ ఇంటర్నేషనల్ ట్రైనింగ్ అకాడమీని, ప్రపంచ స్థాయి శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...కన్హా శాంతివనంలో ఆధ్యాత్మికత ఉట్టిపడే వాతావరణం ఉందన్నారు. విద్యా రంగంలో కొత్త ప్రమాణాలు పాటిస్తూ... హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ చేపడుతున్న కార్యక్రమాలు బాగున్నాయన్నారు. కన్హా శాంతివనం స్వర్గాన్ని తలపించేలా ఉందని, పర్యావరణాన్ని కాపాడుతూ శాంతివనాన్ని తీర్చిదిద్దిన తీరు అద్భుతమని వ్యాఖ్యానించారు. రేపటి తరం నాయకులను తీర్చిదిద్దేలా హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నెషనల్ స్కూల్ నడుపుతున్నారని సీఎం ప్రశంసించారు. కాగా ఏపీ ముఖ్యమంత్రి శాంతివనాన్ని సందర్శించడం సంతోషాన్నిస్తోందని శ్రీరామచంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీ అన్నారు. అలాగే విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సేవలను అందిస్తున్నామని దాజీ తెలిపారు.

## కన్హా శాంతివనంలో సీఎం చంద్రబాబు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం హైదరాబాద్ నగర శివార్లలోని ఆధ్యాత్మిక కేంద్రమైన కన్హా శాంతివనం ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కన్హా ధ్యానమందిరం అధ్యక్షులు దాజీతో కలిసి దాదాపు నాలుగు గంటలపాటు ఆశ్రమంలోని వివిధప్రాంతాలను పరిశీలించారు. కన్హాశాంతి వనంలో ఆధ్యాత్మిక, పర్యావరణ, విద్య, ఆరోగ్యపర మైన సదుపాయాలను గురించి సీఎంకు దాజీ వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన మందిరం, వెల్‌నెస్ సెంటర్, యోగా సదుపాయాలు, హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్, పుల్లెల గోపీచంద్ అంతర్జాతీయ శిక్షణ అకాడమీని ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. అదే విధంగా చెట్ల సంరక్షణ కేంద్రం, వర్షపు నీటి సంరక్షణ, వ్యవసాయ క్షేత్రాలను కూడా సీఎం చంద్రబాబు సందర్శించారు. ధ్యాన మందిరం సందర్శన అనంతరం దాని రూపకల్పన, సామర్థ్యం, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత గురించి సీఎం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దాజీ నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు దేశ విదేశాల్లో ఆశ్రమం ద్వారా అందుతోన్న సేవలు, నిర్వహిస్తున్న కార్యకలాపాలను గురించి తెలుసుకున్నారు.















చైతన్యరథం

# స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా..

# అమరావతిలో అమరజీవి స్మృతివనం

- రాజధానిలో 58 అడుగుల విగ్రహం
- పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో తెలుగుజాతిని అగ్రప్రధాన నిలిపేలా సుపరిపాలన
- మూడు రాజధానుల పేరుతో గత పాలకుల మహా కుట్ర
- గత పాలనలో రాజధాని పేరు చెప్పుకోలేని దుస్థితి
- అభివృద్ధి వికేంద్రీకరణతో మూడు ప్రాంతాల అభివృద్ధి
- పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



విజయవాడ (చైతన్యరథం): భావితరాలకు గుర్తుండిపోయేలా అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనాన్ని అమరావతిలో నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఆయన పోరాడిన 58 రోజులకు గుర్తుగా రాజధానిలో 58 అడుగుల ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమరజీవి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పొట్టిశ్రీరాములు కుటుంబ సభ్యులను సీఎం సత్కరించారు. నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి తెలుగు ప్రజల ఆస్తి అని అన్నారు. ప్రాణాలు తృణప్రాయంగా అర్పించి తెలుగు ప్రజల ప్రత్యేక రాష్ట్రం కలను 58 రోజుల్లోనే సాకారం చేసిన త్యాగధనుడు పొట్టి శ్రీరాములని సీఎం కీర్తించారు. అమరజీవి మరణంతో తెలుగు ప్రజలు ఉద్యమ బాట పట్టారని.. ఉద్యమ తీవ్రతను గుర్తించిన నాటి ప్రధాని నెహ్రూ ఆంధ్ర రాష్ట్రం ఇస్తామని 1952 డిసెంబర్ 19న ప్రకటించారని అన్నారు. అమరజీవి త్యాగంతో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని, కర్నూలు రాజధానిగా 1953, అక్టోబర్ 1 నుంచి ఆంధ్ర ప్రజలకు స్వయం పాలన మొదలైందని వివరించారు. ఆ తర్వాత 1956, నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ భాషా సంయుక్త రాష్ట్రంగా ఏర్పాటైందని అన్నారు. ఈ తేదీలపై కొందరు రాజకీయ దుమారం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందుకే అమరజీవి ఆత్మార్పణ చేసిన దినాన్ని డే ఆఫ్ శాక్రిఫైస్‌గా నిర్వహిస్తున్నట్టు సీఎం తెలిపారు. 2026 మార్చి 16న శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని... ఆ మహనీయుడిని శాశ్వతంగా స్మరించుకునేలా ఆయన గొప్పతనాన్ని భావితరాలకు తెలిసేలా చేయడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. ఏడాది పాటు జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహిస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. వచ్చే ఏడాది డిసెంబర్ 15న 58 రోజుల దీక్షకు గుర్తుగా, మనందరికీ స్ఫూర్తి నింపేలా రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. జయంతి రోజున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని, ఇందు కోసం 6.8 ఎకరాల స్థలం కేటాయించామన్నారు. ఇందులో పొట్టి శ్రీరాములు స్మృతి వనం, అలాగే ఆయన జీవిత విశేషాలతో మ్యూజియం సిద్ధం అవుతోందని స్పష్టం చేశారు. రాజధాని అమరావతిలో ఇలా ఒకరి కోసం స్మృతి వనం నిర్మించడం ఇదే తొలిసారి అని.. ఇది పొట్టి శ్రీరాములుకు కూటమి ప్రభుత్వం ఇచ్చే గౌరవమని ముఖ్యమంత్రి తెలిపారు.

## గుర్తింపు ఇచ్చింది ఎన్టీఆర్

పొట్టి శ్రీరాములు త్యాగానికి గుర్తింపు ఇచ్చిన వ్యక్తి ఎన్టీఆర్. అందుకే 1985లో తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు పెట్టారు. 2003, మార్చి 10న నెల్లూరు జిల్లాకు ఆయన పేరు పెట్టి కేంద్రానికి పంపాం. ఆ తర్వాతే కేంద్రం జిల్లా పేరును పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నోటిఫై చేసింది. అలాగే చెన్నైలో ఆయన ఆత్మార్పణ చేసిన భవనాన్ని సంరక్షించాలని నిర్ణయించాం. భావితరాలకు గుర్తుండేలా దానిని మెమోరియల్‌గా తీర్చిదిద్దుతాం. అలాగే ఆర్య వైశ్యుల సెంటిమెంట్ ను కూటమి ప్రభుత్వం ఎప్పుడూ గౌరవిస్తుంది. ఆర్య వైశ్యుల కులదైవం వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాం. అమ్మవారు జన్మించిన పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ గ్రామం పేరును వాసవీ పెనుగొండ అని మార్చాం. ఆర్య వైశ్యుల విన్నపం మేరకు కేస్ట్ సర్టిఫికెట్లలో మార్పులు చేస్తున్నామని సీఎం తెలిపారు. కాగా వాసవీ పెనుగొండ మండలంగా పేరు మార్చినందుకు మహిళలు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియచేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు.

## మూడు రాజధానులు మహా కుట్ర

గత పాలకులు మూడు రాజధానుల పేరుతో మహా కుట్ర చేశారు. ప్రపంచమంతా మనల్ని అపహాస్యం చేశారు. మన రాష్ట్రం పేరు, రాజధాని పేరు కూడా చెప్పుకోలేని పరిస్థితి తెచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మన రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పగలుగుతున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేసి తెలుగు జాతిని ముందుకు తీసుకెళ్తున్నాం. అమరావతిని ప్రపంచం మెచ్చే నగరంగా తయారు చేస్తున్నాం. తిరుపతి, విశాఖలను మేటి నగరాలుగా తీర్చిదిద్దుతాం. ఇటీవల ఆర్బీఐ ఇచ్చిన నివేదిక ప్రకారం ఫలాలు, చేపలు పండించే ప్రాంతంగా ఏపీ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు తరలి వస్తున్నాయి. 18 నెలల్లోనే రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజల్ని మభ్య పెట్టేందుకు మెడికల్ కాలేజీల అంశాన్ని కొందరు రాజకీయం చేస్తున్నారు. మెరుగైన చదువు, సేవలు కావాలంటే పీపీపీనే సరైన విధానమని పార్లమెంటరీ కమిటీ సైతం స్పష్టం చేసింది. పీపీపీ విధానంలోనే రహదారులు, ఎయిర్ పోర్టులు వంటి సదుపాయాలు అందరికీ అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు పీ4 తెచ్చాం. 2047 నాటికి ప్రపంచంలోనే తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలబెట్టాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అంతకుముందు అమరజీవి జీవిత విశేషాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ముఖ్యమంత్రి తిలకించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కందుల దుర్గేష్, సవిత, ఆర్య వైశ్య కార్పోరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు..












# మహా దార్శనికుడు సర్దార్ పటేల్

- సీఎం చంద్రబాబు నివాళి



అమరావతి (చైతన్యరథం): భారత తొలి ఉప ప్రధాని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనకు నివాళులర్పించారు. భారత రాజ్యాంగం ద్వారా పౌరులకు ప్రాథమిక హక్కులు కల్పించటం నుంచి, ఉక్కు సంకల్పంతో దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యతను సాకారం చేయడం వరకు భారత ప్రజలకు సుస్థిరమైన, శాంతియుత జీవనానికి పునాదులు వేసిన మహా దార్శనికుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుంటూ ఆయన చూపిన మార్గంలో పయనిద్దామని పిలుపు ఇచ్చారు.

### హెల్మెట్ వినియోగంపై అవగాహనకు..

# తిరుపతి పోలీసుల చర్యలు భేష్

- సీఎం చంద్రబాబు అభినందనలు



అమరావతి (చైతన్యరథం): రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, ద్విచక్ర వాహనదారుల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన చర్యలు హర్షణీయమని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు అభిప్రాయపడ్డారు. ద్విచక్ర వాహనదారుల భద్రత కోసం "నో హెల్మెట్ నో పెట్రోల్" నిబంధనను తీసుకు రావడం మంచి ఆలోచన అని అభిప్రాయపడ్డారు. దీనిపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు పోలీసు సిబ్బందితో కలిసి 700 మందితో ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించడాన్ని సీఎం అభినందించారు. ఈ అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు స్వయంగా పాల్గొనడం ద్వారా మంచి సందేశాన్ని ఇచ్చారని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజల భద్రత కోసం ప్రభుత్వం తెచ్చే నిబంధనలు, సూచనలు పాటించాలని ప్రజలకు సీఎం చంద్రబాబు పిలుపు ఇచ్చారు.



# విశాఖలో ఎన్ఎస్‌టీఐ ఏర్పాటు చేయండి

- కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి జయంత్ చౌదరికి మంత్రి లోకేష్ వినతి



ఢిల్లీ (చైతన్యరథం): విశాఖలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ (నేషనల్ స్కిల్స్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ - ఎన్ఎస్‌టీఐ) ఏర్పాటు చేయాలని కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి జయంత్ చౌదరిని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. మంత్రి లోకేష్ సోమవారం ఢిల్లీలో కేంద్రమంత్రి జయంత్ చౌదరితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ విశాఖజిల్లా పెదగంట్యాడలోని 5 ఎకరాల స్థలాన్ని జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ స్థాపన కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా గుర్తించిన విషయాన్ని జయంత్ చౌదరి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సంస్థ ఏర్పాటు ద్వారా అధ్యాపక అభివృద్ధి, పరిశ్రమ అనుసంధానిత నైపుణ్య శిక్షణ, గ్రీన్ స్కిల్స్, డిజిటల్ రూపాంతరం కోసం ప్రాంతీయ కేంద్రంగా సేవలందించడమే కాకుండా జాతీయ నైపుణ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రస్తుతం అమల్లో ఉన్న పరిమితిని మించి SBTET-AP ద్వారా NCVET అర్హతలను పెద్ద ఎత్తున స్వీకరించేందుకు ప్రత్యేక అనుమతి మంజూరు చేయాలని కోరారు. ఈ మానవేశంలో మంత్రి లోకేష్ వెంట కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీలు పాల్గొన్నారు.

# దేశంలోనే మొదటి ఏఏడీ ఎడ్యుసిటీ

- భోగాపురంలో అభివృద్ధికి శ్రీకారం
- జీఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్‌ను నేడు లాంఛనంగా ప్రారంభించనున్న మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): దేశంలోనే మొదటి ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ (ఏఏడీ) ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విజయనగరం జిల్లా భోగాపురంలో అభివృద్ధి చేయనున్న 'జీఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్'ను విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం లాంఛనంగా ప్రారంభించనున్నారు. దేశంలో విమాన యానం, ఏరోస్పేస్, రక్షణ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. దేశవ్యాప్తంగా 200 విమానాశ్రయాల్లో ప్రయాణికుల రాకపోకలు 700 మిలియ న్లకు చేరనున్నట్లు అంచనా. 2030 నాటికి ఈ సంఖ్య రెట్టింపును దాటి 1,700 మిలి యన్లకు చేరనుంది. ఏరోస్పేస్, డిఫెన్స్ మార్కెట్ విలువ 2024లో 28.7 బిలియన్ డాలర్ల నుంచి 2034 నాటికి 57 బిలియన్ డాలర్లకు పెరగనుంది.

### నైపుణ్యం కలిగిన మానవవనరుల కొరత

విమానయాన రంగంలో దేశం గణనీయమైన నైపుణ్య లోటును ఎదుర్కొం టోంది. అర్హత కలిగిన పైలట్లు (12-15%), ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్లు (AMEs), విమాన భద్రతా నిపుణుల కొరత వేధిస్తోంది. ఏరోస్పేస్ డిజైన్, సస్టైనబుల్ ఏవియేషన్, ఏఐ/సైబర్ సెక్యూరిటీ, UAV వ్యవస్థలు, స్పేస్ టెక్నాలజీలో ఉన్నత కోర్సుల కొరత ఉంది. ఏటా కేవలం సుమారు 8వేల మంది ఏరోస్పేస్ ఇంజనీర్లు మాత్రమే బయటకు వస్తున్నారు. ఇది మొత్తం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో కేవలం 0.5శాతం మాత్రమే.

### దేశంలోనే తొలి సమగ్ర విద్య, ఆవిష్కరణ కేంద్రంగా..

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ప్రతిపాదిత ఏవియేషన్, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ (ఏఏడీ) ఎడ్యుకేషన్ సిటీ దేశంలోనే ఏఏడీ రంగానికి అంకితమైన ఫస్ట్ ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ హబ్‌గా నిలవ నుంది. ప్రపంచప్రఖ్యాత యూనివర్సిటీలు తరలివస్తాయి. అంతర్జాతీయంగా పేరు గాంచిన యూనివర్సిటీల ఇంటర్నేషనల్ బ్రాంచ్ క్యాంపస్‌లు (IBSc) ఏర్పాటుకాను న్నాయి. అడ్వాన్స్‌డ్ రీసెర్చ్, ఇన్నోవేషన్ సెంటర్లు అప్లైడ్ టెక్నాలజీస్‌పై దృష్టి సారిస్తాయి. స్టార్టప్‌లు, పరిశ్రమలతో సహకారం కోసం ఇంక్యుబేషన్, ప్రోటో టైపింగ్ సదుపాయాలను కల్పించ నున్నారు. చైతన్యం, స్వయం సమృద్ధి గల ఎకోసిస్టమ్ కోసం నివాస, సామాజిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తారు.

ఈ ఎడ్యుకేషన్ సిటీ నేషనల్ సివిల్ ఏవియేషన్ పాలసీ (NCAP), ఎన్ఈపీ (NEP)-2020, మేకిన్ ఇండియా, డిఫెన్స్ కారిడార్ లక్ష్యాలకు అనుగుణంగా ఒక జాతీయ సామర్థ్య వేదికగా పనిచేస్తుంది. ఈ ఎడ్యుకేషన్ సిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌తోపాటు భారత దేశం..ఏవియేషన్, ఏరోస్పేస్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్‌లలో గ్లోబల్ లీడర్‌గా ఎదగ డమే లక్ష్యం. 160 ఎకరాల్లో ఎడ్యుసిటీ క్యాంపస్‌ను నిర్మించనున్నారు.

# నైపుణ్య గణనకి సహకరించండి

- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరిన మంత్రి నారా లోకేష్
- వివిధ ప్రాజెక్టులపై చర్చించిన మంత్రి

ఢిల్లీ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్య గణనకు సహకరించాలని కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో న్యూఢిల్లీలో సోమవారం మంత్రి లోకేష్ సమావేశమై పలు ప్రాజెక్టులపై చర్చించారు.

రాష్ట్రంలో నైపుణ్య గణన కోసం అత్యాధునిక ఏఐ టెక్నాలజీతో రూపొందించిన నైపుణ్యం పోర్టల్ గురించి వివరించారు. మంగళగిరిలో నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్, అందులో ఎదుర్కొన్న సమస్యలు అధిగమించడానికి ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ విధానం తీసుకొచ్చామని తెలిపారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే నైపుణ్య గణనకు కేంద్ర సహాయం కావాలని లోకేష్ కోరారు. దీనికి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు.




అంతే కాకుండా రాష్ట్రంలో యువ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులకు అద్భుతమైన వేదికగా ఏర్పాటుచేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు వీవర్క్ స్టార్టప్ హబ్ మద్దతుగా నిలవాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో AVGC-XR, WAVEX ఫ్రేమ్‌వర్క్ కింద InnoXR యానిమేషన్, AR/VR, Immersive Technologies కోసం సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. ఇండియా ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) మిషన్ కింద రాష్ట్రంలో ఏఐ విస్తృతి వేగవంతానికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీలు ఉన్నారు.

చైతన్యరథం

# కూటమి ప్రభుత్వంలో కానిస్టేబుల్ పోస్టుల భర్తీ

- ఉద్యోగాలు పొందిన 5,757 మందికి 22 నుంచి శిక్షణ
- సివిల్, ఏపీఎస్పీ కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారితో నేడు సీఎం చంద్రబాబు సమావేశం
- మంగళగిరి ఏపీఎస్పీ 6వ బెటాలియన్ ప్రాంగణంలో సాయంత్రం 5 గంటలకు కార్యక్రమం



అమరావతి (చైతన్యరథం): పోలీసు శాఖలో ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న కానిస్టేబుళ్ల భర్తీ ప్రక్రియను కూటమి ప్రభుత్వం పూర్తి చేసింది. గత ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో సరిపుచ్చిన కానిస్టేబుల్ పోస్టుల భర్తీ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిచేసింది. 6,100 మందిని రిక్రూట్ చేసుకునేందుకు నోటిఫికేషన్ ఇవ్వగా అందులో 6,014 మంది సెలక్ట్ అయ్యారు. వీరిలో 5,757 మంది ట్రైనింగ్‌కు ఎంపిక అయ్యారు. సివిల్ కానిస్టేబుళ్లుగా 3,343 మంది, ఏపీఎస్పీ కానిస్టేబుళ్లుగా 2,414 మంది ఎంపికయ్యారు. సివిల్ లో మహిళా కానిస్టేబుళ్లు 993 మంది ఉన్నారు. వీరందరికీ ఈ నెల నుంచి ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఈ సందర్భంగా పోలీసు శాఖలో నూతనంగా చేరుతున్న వారితో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. మంగళగిరి ఏపీఎస్పీ 6వ బెటాలియన్ ప్రాంగణంలో సాయంత్రం 5 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెండింగ్‌లో ఉన్న నోటిఫికేషన్‌ను పూర్తి చేసి ఉద్యోగాల భర్తీ చేపట్టింది. కొద్ది నెలల క్రితం మెగా డీఎస్సీ నిర్వహించి 15,941 మందికి ఉద్యోగాలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం... నేడు 6,104 పోస్టులతో పోలీసు శాఖలో ఖాళీలను భర్తీ చేసింది. నిరుద్యోగ యువతను మభ్య పెట్టడానికి గత ప్రభుత్వం మొక్కుబడిగా నోటిఫికేషన్ ఇచ్చింది. నియామకాల దగ్గరకు వచ్చే సరికి తీవ్ర నిర్లక్ష్యం, అలసత్వం చూపించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యపై దృష్టి పెట్టింది. రిక్రూట్మెంట్‌పై దాఖలైన 31 రిట్ పిటిషన్లను న్యాయస్థానాల్లో చట్టబద్ధంగా సమాధానం చెప్పి సమస్యను పరిష్కరించింది. పరీక్షలు కూడా రికార్డ్ టైమ్‌లో పారదర్శకంగా నిర్వహించారు. 60రోజుల్లోనే ఫలితాలు ప్రకటించారు.ఇప్పటికే అభ్యర్థులు ఆయాజిల్లాల్లో నియామక పత్రాలుతీసుకున్నారు. ఈ నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన వారితో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. ఈ కార్యక్రమానికి కొత్తగా ఎంపికైన ఉద్యోగులు, వారి తల్లిదండ్రులు కూడా హాజరవుతారు. పోలీసు శాఖలోకి కొత్తగా వస్తున్న వారికి స్వాగతం పలికేందుకు,వారికి శుభాకాంక్షలు తెలిపేందుకు స్వయంగా సీఎం ఈ కార్యక్రమానికి హాజరు అవుతున్నారు. ఈ నెల 22 నుంచి వారికి ట్రైనింగ్ ప్రక్రియ మొదలు కాబోతోంది.

## అమరజీవి జీవితం.. అందరికీ ఆదర్శం


**- మంత్రి నారా లోకేష్**



అమరావతి (చైతన్యరథం): ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఘన నివాళులు అర్పించారు. గాంధీజీ బోధించిన సత్యం, అహింస, అణగారిన వర్గాల ఉన్నతికి పొట్టి శ్రీరాములు జీవితాంతం కృషిచేశారన్నారు. పొట్టి శ్రీరాములు జీవితం నేటి తరానికి ఆదర్శం. ఆయన వర్ధంతిని కూటమి ప్రభుత్వం ఆత్మార్పణ సంస్మరణ దినంగా నిర్వహిస్తోంది. పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం అందరం కృషిచేద్దామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

## ఉక్కుమనిషి పటేల్ దేశభక్తి స్ఫూర్తిదాయకం

**- మంత్రి నారా లోకేష్**



అమరావతి (చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఘన నివాళులు అర్పించారు. దేశ సమైక్యత, సుస్థిరతకు పటేల్ ఎనలేని కృషిచేశారని కొనియాడారు. స్వదేశీ సంస్థానాలను భారత్‌లో విలీనం చేసి ఉక్కుమనిషిగా పేరు గడించారన్నారు. ఆయన దార్శనికత, అచంచలమైన దేశభక్తి అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.. సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా దేశానికి ఆయన అందించిన సేవలను స్మరించుకుందామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

# విద్యా ప్రమాణాల పెంపునకు ఏపీకి మద్దతుగా నిలవాలి

**- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు మంత్రి లోకేష్ వినతి**





ఢిల్లీ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు మద్దతుగా నిలవాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో సోమవారం కేంద్రమంత్రి ప్రధాన్‌తో మంత్రి లోకేష్ సమావేశమై రాష్ట్రంలో విద్యా ప్రమాణాల పెంపు కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు.

ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కనీస సామర్థ్యాలైన పఠన, గణన నైపుణ్యాలు సాధించేందుకు గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు క్లిక్కర్ ఆధారిత ఇంటరాక్టివ్ క్లాస్ రూమ్ రెస్పాన్స్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టామన్నారు. చిన్న వయసులోనే రాజ్యాంగ హక్కులు, బాధ్యతల గురించి తెలియజేసేందుకు రాజ్యాంగ దినోత్సవం నాడు 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' పేరుతో విద్యార్థుల మాక్ అసెంబ్లీ నిర్వహించాం. బాలల భారత రాజ్యాంగాన్ని పుస్తక రూపంలో తీసుకువచ్చాం. దేశంలోనే మొదటిసారిగా ప్రభుత్వ పాఠశాలలు స్వయంగా నిర్వహించే సెంట్రల్ స్మార్ట్ కిచెన్‌ను కడపలో ప్రారంభించామని మంత్రి లోకేష్ వివరించారు.

ఈ సందర్భంగా విద్యా ప్రమాణాలు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అభినందించారు.

### సాయం చేయండి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 11 జవహర్ నవోదయ విద్యాలయాల(JNV) మంజూరుతోపాటు, రాష్ట్రానికి ఇటీవల కాలంలో కేంద్రం కేటాయించిన 12కేంద్రీయ విద్యాలయాల(KV) ఏర్పాటు, కార్యాచరణకు చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ కోరారు. సమగ్ర శిక్ష సంస్కరణల్లో భాగంగా స్టార్స్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రానికి రూ.4,400 కోట్ల ఆర్థిక సాయం అందించి మద్దతుగా నిలవాలని కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రూ.1,270 కోట్ల అదనపు నిధుల మంజూరుకు ఆమోదం తెలిపాలని విజ్ఞప్తి చేశారు. పీఎం పోషణ్ పథకం కింద పైలట్ ప్రాతిపదికన రాష్ట్రంలో 155 స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో గుంటూరు జిల్లా చినకాకానిలో అభివృద్ధి చేసిన మోడల్ ఆటిజం సపోర్ట్ సెంటర్‌ను ప్రారంభించాలని కేంద్ర ధర్మేంద్ర ప్రధాన్‌ను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేష్ వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీలు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం




న్యూఢిల్లీ (చైతన్యరథం): కేంద్ర మంత్రులతో భేటీ కోసం ఢిల్లీ వెళ్లిన రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌కు సోమవారం పార్లమెంట్‌లో కేంద్ర మంత్రులు, ఎంపీలు ఘన స్వాగతం పలికారు. టీడీపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఎంపీలతో సమావేశమైన మంత్రి లోకేష్ పలు అంశాలపై చర్చించారు.



## జగన్ పాలనలో 40సార్లు గృహనిర్బంధం చేశారు!

# చంద్రబాబునాయుడే నా రోల్ మోడల్!



నసీర్ అహమ్మద్
గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే



(చైతన్యరథం ప్రతినిధి - అమరావతి)

ముస్లిం మైనారిటీ ప్రజలు అత్యధికంగా నివసించే గుంటూరు తూర్పు నియోజకవర్గం నుంచి గతఏడాది జరిగిన ఎన్నికల్లో 32వేల పైచిలుకు మెజారిటీతో విజయదుందుభి మోగించారు యువ శాసనసభ్యుడు నసీర్ అహమ్మద్. ఓ సాధారణ ఆటోమొబైల్ డీలర్ కుమారుడైన నసీర్ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ ప్రోత్సాహంతో 2018లో తెలుగుదేశం పార్టీలో చేరారు. 2019లో తొలిసారిగా తూర్పు నియోజకవర్గం నుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు. అయినప్పటికీ 2019-24 నడుమ అయిదేళ్లపాటు ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేశారు. టిడిపి జాతీయ అధికార ప్రతినిధిగా తమ గళాన్ని విన్పించారు. రాష్ట్రాభివృద్ధిపై చంద్రబాబు నాయుడు విజన్, యువనేత లోకేష్ పోరాట పటిమను చూసి స్ఫూర్తిపొంది తెలుగుదేశం పార్టీలో చేరాను, రాజకీయాల్లో చంద్రబాబు గారే నా రోల్ మోడల్ అంటున్న నసీర్ అహమ్మద్ అంతరంగం ఆయన మాటల్లోనే...!

### వైసిపి అంటేనే ఫేక్ ఫ్యాక్టరీ!

వైసిపి అంటేనే ఒక ఫ్యాక్ ఫ్యాక్టరీ. దుష్ప్రచారం, గోబెల్స్ ప్రచారానికి వైసిపి పెట్టింది పేరు. గత 18నెలలుగా కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక నిత్యం సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ అభాసు పాల్జేయాలని కుట్రపన్నుతున్నారు. 20ఏళ్ల తర్వాత గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పసుపు జెండా ఎగురవేశామన్న ఆక్రోశంతో నాపై తప్పుడు ప్రచారానికి దిగారు. ఒక మహిళతో అసభ్యంగా మాట్లాడుతున్నట్లుగా ఫేక్ వీడియో సృష్టించి బురదజల్లే ప్రయత్నం చేశారు. తర్వాత ఆ మహిళ కుటుంబసభ్యులే ఆ వీడియో ఫేక్ అని బహిరంగంగా చెప్పారు. సజావుగా సాగుతున్న శంకర్ విలాస్ బ్రిడ్జి పనులు ఆగిపోయాయంటూ తాజాగా తప్పుడు వీడియోలు సృష్టించి సోషల్ మీడియాలో వదిలారు. గత ఎన్నికల్లో 11సీట్లకు పరిమితం చేసినా వారికి ఇంకా బుద్ధిరాలేదు.

### 5ఏళ్లు అడుగడుగునా నిర్బంధాలే!

జగన్మోహన్ రెడ్డి అయిదేళ్లపాటు నియంత పాలన సాగించారు. ఆనాటి ప్రభుత్వం తీసుకున్న ప్రజావ్యతిరేక చర్యలను ప్రశ్నిస్తున్నందుకు నన్ను 40సార్లు హౌస్ అరెస్టు చేశారు. వ్యక్తిగతంగా, ఉమ్మడిగా 11 తప్పుడు కేసులు బనాయించారు. టిడిపి నేతలు అశోక్ బాబు, రఘురామకృష్ణంరాజు తదితరులను సిఐడి పోలీసులు అరెస్టు చేసినపుడు, వారికి మద్దతుగా వెళ్లిన నాపై అత్యంత అమానవీయంగా వ్యవహరించి నా చేతివేలు విరగ్గొట్టారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ ఇచ్చిన ధైర్యంతో ప్రజాక్షేత్రంలో నిలబడి పోరాటం చేశా. ఇంజనీరింగ్ విద్యార్థిని రమ్య హత్యానంతరం కుటుంబసభ్యుల పరామర్శకు గుంటూరు వచ్చిన యువనేతను లోకేష్ ను వైసిపి మూకలు అడ్డుకోవాలని చూస్తే, తీవ్రంగా ప్రతిఘటించాం. ఒకవైపు అధికారపార్టీ వేధింపులు ఎదుర్కొంటూ, మరోవైపు కేడర్ ను కాపాడుకుంటూ పార్టీ కార్యక్రమాలను జనంలోకి తీసుకెళ్లాను.



### మైనారిటీలపై జగన్ ఉక్కుపాదం

జగన్మోహన్ రెడ్డి అయిదేళ్ల పాలనలో మైనారిటీలపై అత్యంత కిరాతకంగా వ్యవహరించారు. వేలకోట్ల వక్ఫ్ బోర్డు ఆస్తులను వైసిపి నేతలు విచ్చలవిడిగా కబ్జాచేశారు. గత ప్రభుత్వంలో షాదీ ముబారక్, చంద్రన్న బీమా, అంబేద్కర్ విదేశీవిద్య వంటి పథకాలను రద్దుచేసి మైనారిటీలకు తీరని ద్రోహం చేశారు. నంద్యాలలో దొంగ ముద్ర వేయడంతో అబ్దుల్ సలాం కుటుంబం రైలుకింద పడి సామూహికంగా ఆత్మహత్య చేసుకుంది. చిత్తూరు జిల్లా పలమనేరులో వైసిపి నేత కుమార్తె కంటే ఎక్కువ మార్కులు వచ్చాయని వేధింపులకు గురి చేయ డంతో మిస్బా అనే చిన్నారి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె కుటుంబ సభ్యులు యువగళం యాత్రలో లోకేష్ ను కలవడానికి ప్రయత్నిస్తే పెద్దిరెడ్డి మనుషులు అడుగడుగునాఅడ్డంకులు సృష్టించారు. నర్సరావు పేటలో మసీదు ఆస్తుల కబ్జాపై ప్రశ్నించిన ఇబ్రహీంను నడిరోడ్డుపై కత్తులతో నరికి చంపేశారు. ఇవన్నీ జగన్ ప్రభుత్వం చేసిన హత్యలే.



## లీడర్ వాయిస్

### మైనారిటీలకు చంద్రబాబు అండ

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మైనారిటీలకు రక్షణ కవచంలా నిలుస్తున్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.19కోట్లతో డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇమామ్, మౌజంల గౌరవవేతనం పెంచారు. మసీదులు, కబరిస్తాన్ల మరమ్మతులకు నిధులు కేటాయించారు. మైనారిటీ సోదరులు విజయవాడ నుంచి హజ్ యాత్రకు వెళ్లే అవకాశం కల్పించారు. మైనారిటీ విద్యార్థులు అధికంగా ఉన్న స్కూళ్లలో ఉర్దూ విద్యావాలంటీర్లను నియమించారు. గుంటూరులో మైనారిటీ భవన్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నాం. గత ప్రభుత్వం రద్దుచేసిన పథకాలన్నీ పునరుద్దరించేందుకు చంద్రబాబు నాయుడు చర్యలు చేపడుతున్నారు.

### అమరావతి గ్రోత్ ఇంజన్

చంద్రబాబునాయుడు నేతృత్వంలో అమరావతి రాజధాని ఎపి గ్రోత్ ఇంజన్‌గా తయారవుతుంది. రాబోయే మూడేళ్లలో అమరావతి పనులు పూర్తిచేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకుసాగుతున్నారు. ప్రస్తుతం రాజధానిలో రూ.65వేల కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయి. చంద్రబాబు గారు 30ఏళ్ల ముందు జరగబోయేది ఆలోచించి అభివృద్ధికి బాటలు వేస్తారు. ఉమ్మడి రాష్ట్రంలో విజన్-2020 అంటే ప్రతిపక్షాలు ఎగతాళి చేశాయి. ఇప్పుడు ఆ ఫలాలను ఇరు రాష్ట్రాల ప్రజలు అనుభవిస్తున్నారు. ప్రస్తుతం స్వర్ణాంధ్ర విజన్ - 2047తో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. చంద్రబాబుగారి నేతృత్వంలో దేశంలోనే నెం.1 రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తయారవుతుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు.

### 18నెలల్లో ఎంతో అభివృద్ధి చేశా!

గత 18నెలల కాలంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇదివరకెన్నడూ జరగని అభివృద్ధి చేశాం. నియోజకవర్గ పరిధిలో రూ.40కోట్లతో ఇంటర్నల్ రోడ్లు, డ్రెన్లు నిర్మించాం. రూ.8కోట్లతో బిసి ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణం చేపట్టాం. దీర్ఘకాలిక సమస్య అయిన రైల్వే మొండిగేటు మంజూరు చేయించాం. త్వరలో రూ.8కోట్లతో ఈ పనులు ప్రారంభమవుతాయి. నందివెలుగు, సుద్దపల్లి డొంక, పొన్నూరు రోడ్లను అభివృద్ధిచేశాం. బిఆర్ స్టేడియం అభివృద్ధికి రూ.2.5కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశాం. ఉమెన్స్ కాలేజిలో రూ.40లక్షలతో క్లాసురూమ్‌లు, మౌలిక సదుపాయాలు కల్పించాం. ప్రభుత్వాసుపత్రిలో డక్కన్ టుబాకో సహకారంతో రూ.10కోట్ల వ్యయంతో ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు చేశాం. గుంటూరు ప్రభుత్వాసుపత్రికి అనుబంధ విభాగాన్ని బొంగరాల బీడులో 6ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఇందుకోసం రూ.140 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి కేంద్రానికి పంపించాం. ముందుకు స్థలాన్ని శుభ్రం చేసి రూ.కోటి వ్యయంతో ప్రహరీగోడ నిర్మించాం. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నిరుపయోగంగా ఉన్న సుమారు రూ.16కోట్ల విలువైన పరికరాలను గుంటూరు ప్రభుత్వాసుపత్రికి రప్పించాం. దేవాలయాలు, మసీదుకమిటీల్లో పనిచేసే కార్యకర్తలకు స్థానం కల్పించాం. గుంటూరు శివారు ప్రాంతాల్లో మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలు నివసించే అన్ని ఏరియాలకు, ముఖ్యంగా దళితవాడలకు నూరుశాతం సిమెంటు రోడ్లు నిర్మించాం. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, నగర మేయర్ సహకారం, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో తూర్పు నియోజక వర్గ సమగ్రాభివృద్ధికి శక్తివంచనలేకుండా కృషిచేస్తున్నాను.







# పీపీపీతో వైద్య రంగంలో విప్లవం

- రెండేళ్లలోనే మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి
- మొత్తం మెడికల్ సీట్లు 500 నుంచి 1700-2000కి పెరుగుతాయి
- పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 850 సీట్లు కేటాయింపు
- యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలకు ఉచిత, కార్పొరేట్ స్థాయి వైద్యం
- జగన్ హయాంలో మొండిగోడల్లో మెడికల్ కాలేజీలు
- కేంద్ర నిధులు రూ.1550 కోట్లతో కేవలం 18 శాతం నిర్మించి వదిలేశారు
- వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు
- మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్‌షిప్) మోడల్ ద్వారా వైద్య విద్యలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న ఈ విధానం పేద ప్రజలకు, మధ్యతరగతి విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా రూపొందించారన్నారు. పీపీపీ విధానానికి వ్యతిరేకంగా ధర్నాలంటూ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందన్నారు. ఈ పార్టీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనక్కి తీసుకెళ్లి, ప్రజలను గాలికి వదిలేసిందన్నారు. అందుకే గత ఎన్నికల్లో కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. జగన్ మోహన్ రెడ్డి పులివెందుల ఎమ్మెల్యేగా మిగిలిపోయి, అసెంబ్లీకి రాకుండా చరిత్ర హీనుడిగా నిలిచిపోతున్నారన్నారు. ఇలాంటి పార్టీకి ప్రజా ఉద్యమాలు చేసే అర్హత లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న పీపీపీ



మోడల్ ద్వారా మెడికల్ కాలేజీల నిర్మాణం కేవలం 2 సంవత్సరాల్లో పూర్తవుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అనుసరించిన విధానాలనే కొనసాగిస్తే అవి పూర్తయ్యేందుకు 20 ఏళ్లు పడుతుందని వివరించారు. పీపీపీ విధానం ద్వారా మొత్తం మెడికల్ సీట్లు 500 నుంచి 1700-2000కి పెరుగుతాయని, ప్రత్యేకంగా పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం 850 సీట్ల కేటాయింపు ఉంటుందని చెప్పారు. అదనంగా 220 సీట్లు.. ప్రభుత్వ కోటాలో 110 సీట్లు పెరుగుతాయన్నారు. పీపీపీ ఆసుపత్రుల్లో అంతర్జాతీయ స్థాయి వసతులు, హై-క్వాలిటీ సిబ్బంది, సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు అందుబాటులో ఉంటారని, యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

### వైఎస్సార్‌సీపీ పాలనలో వైఫల్యాలు

ఐదేళ్ల పాలనలో వైసీపీ వైఫల్యాలను మంత్రి అచ్చెన్నాయుడు ఎత్తిచూపారు. వైద్య కళాశాలల కోసం వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేసిన రూ.1550 కోట్లు పూర్తిగా కేంద్ర నిధులేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. జగన్ హయాంలో మెడికల్ కాలేజీల నిర్మాణం కేవలం 18 శాతం మాత్రమే పూర్తయిందని తెలిపారు. జగన్ ప్రారంభించిన ఐదు కాలేజీలపై నేషనల్ మెడికల్ కౌన్సిల్ అభ్యంతరాలు వ్యక్తం చేసిందని, వాటిని పాఠశాలల స్థాయిలో నిర్మించారని తప్పుబట్టి.. సీట్లు తగ్గించిందన్నారు. కోవిడ్ సమయంలో వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఎవరూ రాష్ట్రంలో లేరని, ప్రజలను గాలికొదిలేసి.. బయట రాష్ట్రాలకు వెళ్లిపోయారకి మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. పేదవారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస మౌలిక వసతులు కూడా పొందలేకపోయారని, ప్రజలకు పలు కఠిన పరిస్థితులు ఎదురయ్యాయని మంత్రి అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.

### ప్రజలకు భవిష్యత్ లాభాలు

మహిళలు, పిల్లలు, పేదవారికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో, కూటమి ప్రభుత్వం పీపీపీ మోడల్ ద్వారా 2 సంవత్సరాల్లో మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తిచేస్తుందన్నారు. ఆసుపత్రుల్లో 1500 బెడ్స్ వరకు విస్తరణ జరుగుతుందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ డ్రామాలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. పీపీపీ మోడల్ ద్వారా పేదలకు, మధ్యతరగతికి, ప్రజలకు అత్యాధునిక వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.

### కోటి సంతకాల సేకరణ ఓ మాయాజాలం

వైఎస్సార్‌సీపీ "కోటి సంతకాల సేకరణ" పేరుతో ప్రజలను మోసగించేందుకు ప్రయత్నిస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. ఇలాంటి నాటకాలు పేద, మధ్యతరగతి ప్రజలను వంచించడమేనన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. తప్పుడు ప్రచారాలతో ప్రజల్లో గందరగోళం సృష్టించడం వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల శ్రేయస్సుకు, పేదవారి అభివృద్ధికి చిత్తశుద్ధితో ముందడుగు వేస్తోందన్నారు. వైసీపీ వ్యర్థ నాటకాలను ప్రజలు గమనించి, ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు.

# గ్రామీణ ప్రాంతాల్లోనూ పూర్తి స్థాయి మౌలిక వసతులు

- పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం కూటమి ప్రాధాన్యత
- రావినూతల, చందలూరుల్లో జూనియర్ కళాశాలలు
- సోలార్ తో తగ్గనున్న విద్యుత్ వినియోగ భారం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గ్రామాల్లోనూ పట్టణాలకు దీటుగా పూర్తి స్థాయిలో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గ పరిధిలోని కొరిశపాడు మండలం, రావినూతల గ్రామంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రూ.1.30 కోట్లతో నిర్మించిన అంతర్గత రహదారులు, కల్వర్టులు, సైడు కాల్వలను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. రావినూతల గ్రామంలోనే రూ.20 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాలును మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

అనంతరం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ.. పేదలకు నాణ్యమైన విద్య, వైద్యాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతగా చెప్పారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో సుమారు 30 హెల్త్ సబ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్కటీ రూ.36 లక్షలతో నిర్మించే హెల్త్ సబ్ సెంటర్లతో నియోజకవర్గ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. సెంటర్ల నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాలను సంబంధిత తహశీల్దార్లు వెంటనే గుర్తించాలని ఆదేశించారు. ప్రైవేటు దాతలు స్థలాలు ఇవ్వడానికి ముందుకు వస్తే హెల్త్ సెంటర్లకు




వారి పేర్లను పెట్టాలని మంత్రి సూచించారు. నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడం తన బాధ్యత అన్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇప్పటికే రూ.21.50 కోట్లు నిధులు మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఐదు మండలాల పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు.

### సోలార్ పవర్‌తో ప్రయోజనం

సోలార్ వినియోగంతో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం గణనీయంగా తగ్గుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. గుజరాత్ రాష్ట్రం సోలార్ వినియోగంతో ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. సూర్యఘర్ సోలార్ పథకం ద్వారా ఒక్కో వినియోగదారునికి రూ.78 వేలు సబ్సిడీ అందిస్తున్నామన్నారు. మిగిలిన మొత్తాన్ని బ్యాంక్ రుణం ద్వారా ఐదారేళ్లలో తీర్చే వెసులుబాటు ఉందన్నారు. దేశవ్యాప్తంగా కోటి సోలార్ కనెక్షన్లను లక్ష్యంగా పెట్టుకుంటే, అందులో 25 లక్షల కనెక్షన్లను ఆంధ్రప్రదేశ్‌కు మంజూరు చేసినట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. ఒక్కో నియోజకవర్గానికి 10 వేల సోలార్ కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ముందుగా 10, 20 మంది సోలార్ పెట్టుకుని దాని వల్ల ఉపయోగం ఉంటుందని భావిస్తేనే మిగిలిన వారు పెట్టుకోవాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో వచ్చే సోలార్ పథకాలను వినియోగించుకుంటే ప్రజలకే లాభమని మంత్రి తెలిపారు.

### కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

విద్యార్థులు కష్టపడి చదివితేనే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఎస్ఆర్ఆర్ ప్రాజెక్ట్, అసిస్ట్ సంస్థ సహకారంతో రావినూతల ఉన్నత పాఠశాలకు చెందిన 150 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి ఉచితంగా సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాజకీయాలకు అతీతంగా విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని తెలిపారు. గతంలో ఒక్కో టీచర్ రెండు, మూడు సబ్జెక్ట్‌లను బోధించేవారన్నారు. ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో ఒకేసారి 16,300 ఉపాధ్యాయులను డీఎస్సీ ద్వారా నియమించామని చెప్పారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణతా శాతం మరింత పెరిగే విధంగా బోధన సాగాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనంతో పాటు సమయానికి యూనిఫార్ములు, బుక్స్, బ్యాగులను కూడా అందించామని మంత్రి గుర్తు చేశారు. అదే విధంగా రావినూతల, చందలూరు ప్రాంతాల్లో వచ్చే ఏడాదికి జూనియర్ కాలేజ్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# త్యాగధనుడు పొట్టి శ్రీరాములు

- ఆయన సంకల్పబలం స్ఫూర్తిదాయకం
- హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో వర్ధంతి
- నివాళులర్పించిన పార్టీ నాయకులు

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, శాసన మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యులు ఏవీ రమణ, నేతలు పర్చూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగం కేవలం భౌగోళిక సరిహద్దుల ఏర్పాటు కాదని, అది మన భాష, సంస్కృతి, మన ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవడానికి చేసిన మహోన్నత త్యాగమని వివరించారు. ఒక గొప్ప ఆశయం కోసం 58 రోజుల పాటు ఆహారం, నీరు తీసుకోకుండా చేసిన ఆమరణ నిరాహార దీక్ష సాధారణమైన త్యాగం కాదు..అద్భుతమైన సంకల్ప బలమని అన్నారు. ఆయన త్యాగం ఫలితమే తెలుగు ప్రజల రాష్ట్ర సాధన కల సాకా రమైందని, మన భాషకు, మన ఉనికికి ఒక గుర్తింపు లభించిం దని, వారు ప్రజల హృదయాల్లో సంపాదించుకున్న ప్రత్యేక స్థానం ఎప్పటికీ చెక్కుచెదరనిదన్నారు. శాసనమండలి చీఫ్ విప్ పంచుమ ర్తి అనురాధ



మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తన కృషి, సేవా భావంతో ప్రతి తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు. ఆయన జీవితం ప్రజలకు మార్గదర్శకంగా ఉంటుంది. ఆయన చూపిన స్ఫూర్తిని మనం నిత్యం అనుసరించి సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు.

చైతన్యరథం

# రోడ్ల నాణ్యతలో రాజీపడొద్దు



● త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తిచేయాలి
● ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశం
● అన్నమయ్య జిల్లాలో పనుల పురోగతిపై సమీక్ష

మదనపల్లె(చైతన్యరథం): అన్నమయ్య జిల్లాలో రహదారుల పనుల పురోగతిపై మదనపల్లె ఆర్అండ్‌బీ శాఖ ఉన్నతాధికా రులతో రోడ్లు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. జిల్లాలో రహదా రుల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడవద్దని సూచించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో కలిసి మీడియాతో మాట్లాడారు. రహదారులను జనవరి నెలాఖరుకు గుంతల రహితంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పాట్ హోల్ ఫ్రీతో కలిపి మొత్తంగా రూ.3 వేల కోట్లతో నిధులు మంజూరు చేసి రహదారులు అభివృద్ధి చేస్తున్నామని వివరించా రు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాట్ హోల్ ఫ్రీ, మెయింటినెన్స్, సీ క్యాటగిరి రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. నూతనంగా మరో రూ. 200 కోట్లతో రోడ్ల అభివృద్ధికి టెండర్లు పిలవబోతున్నాం. గత ప్రభుత్వంలో చెల్లించని పెండింగ్ బిల్లులు కూడా మా ప్రభుత్వ వచ్చిన తర్వాత చెల్లించాం. ఒక్క అన్నమయ్య జిల్లాలో రహదారుల అభివృద్ధి కోసం రూ.123 కోట్లు నిధులు కేటాయించారు. జిల్లాలోని 7 నియోజకవర్గాలకు సంబంధించి 2,721 కిలోమీటర్ల మేర పాట్ హోల్ ఫ్రీ, మెయింటినెన్స్ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. ఇప్పటికే మొదలు పెట్టని పనులు త్వరలో ప్రారంభించి పూర్తిచేస్తామని చెప్పారు. జిల్లాలో నూతన రోడ్ల ప్రతిపాదనలకు సంబంధించి అంచనాలు సిద్ధం చేయమని ఆదేశించారు. మదనపల్లె నియోజకవర్గంకు సంబంధం చి ఇప్పటికే రూ.18 కోట్లు విడుదల చేసి రహదారులను అభివృద్ధి చేశాం. ఇవి కాకుండా డీఎంఎఫ్ నిధులు రూ.3 కోట్ల ద్వారా స్థానికంగా రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. భవిష్యత్తులో అవసరమైతే మరిన్ని నిధులు కేటాయించి నియోజకవర్గాన్ని అభివృ ద్ధి చేస్తాం. మదనప ల్లిలో స్థానిక ఎమ్మెల్యే కోరిక మేరకు సీటీఎం రోడ్డుకు రూ.3 కోట్ల నిధులు ఆమోదం తెలిపాం.. వారంలో టెండర్లు పిలిచి డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయనున్నాం. ఇప్పటికే స్థానికంగా నిమ్మలపల్లి రోడ్డుకు రూ.5 కోట్లు, రామసముద్రం రోడ్డుకు రూ.5 కోట్లు, బెంగళూరు రోడ్డుకు రూ.5 కోట్లు చొప్పున నిధులు కేటాయించా మని తెలిపారు.

# నైతిక విలువలు, నీతి నిజాయితీకి మారుపేరు వాజ్ పేయి

● మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
● ఒంగోలులో అటల్ - మోదీ సుపరిపాలన యాత్ర, వాజ్ పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



ఒంగోలు (చైతన్యరథం): నమ్మిన సిద్ధాంతం కోసం నైతిక విలువలు, నీతి నిజాయితీతో మాజీ ప్రధాని వాజ్ పేయి కడవరకు జీవించారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలులో అటల్ – మోదీ సుపరిపాలన యాత్ర, వాజ్ పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జిల్లా కూటమి నేతలతో కలిసి సోమవారం మంత్రి డా.స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి డా.స్వామి మాట్లాడుతూ....అటల్ – మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా రాష్ట్రంలోని 20 జిల్లాల్లో 20 చోట్ల వాజ్ పేయి విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజల ఆవేదనను తన కవిత్వం ద్వారా వ్యక్తపరిచిన నేత వాజ్ పేయి. పార్లమెంట్‌లో వాజ్ పేయి ప్రసంగాలు దేశం మొత్తం వినేలా ఆసక్తికరంగా ఉండేవి. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సమన్వయం, ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనను తరిమికొట్టి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పాటుపడుతోంది. సూపర్ సిక్స్ హామీలు.. తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం, అన్నదాత సుఖీభవతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. ప్రజా సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి డా.స్వామి అన్నారు.

# అమరజీవి ఆశయసాధనకు కృషిచేద్దాం

ఆయన భావితరాలకు స్ఫూర్తి: మంత్రి కందుల దుర్గేష్



విజయవాడ(చైతన్యరథం): దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అమరజీవి పొట్టి శ్రీరాములు నాంది పలికారని, ఆయ న త్యాగనిరతి వల్లే ప్రత్యేక తెలుగు రాష్ట్రం ఏర్పాటైందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం – భాషా ప్రయు క్త రాష్ట్రాల ఆవిర్భావం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొనగా మంత్రి కందుల దుర్గేష్ సహచర మంత్రు లు, స్థానిక ప్రజాప్రతినిధులతో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఘన నివాళులు అర్పిం చారు. అనంతరం సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నాడు ఉమ్మడి రాష్ట్రాలు ప్రెసిడెన్సీలుగా ఉన్న సమయంలో భాష కు సంబంధం లేకుండా తెలుగువారు రెండవ పౌరులుగా పరిగ ణించబడిన నేపథ్యంలో 58 రోజుల పాటు నిరవధిక నిరాహార దీక్ష చేసి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసుకున్నారని గుర్తుచేశా రు. ప్రత్యేక భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటు ద్వారా దేశంలో వినూత్న మార్పుకు ఆయన మరణం నాంది పలికిందన్నారు. కేవలం భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటులోనే కాదు, మహాత్మా గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు భారత స్వాతంత్ర సమరంలో పాల్గొనడం జరిగిందని, ఊరువాడ తిరిగి దళిత జనోద్ధరణకు కృషి చేశారని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని గుర్తించి అమరావతిలో 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేసేందుకు నిర్ణ యించినట్లు చెప్పారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసుకున్న డిసెంబర్ 15ను ఆత్మార్పణ దినంగా నిర్వహించాలని నిర్ణయించా రని తెలిపారు. అమరజీవి ఆశయ సాధనకు కృషి చేద్దామని, జాతి పునర్నిర్మాణం కోసం పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు.

# కూటమి పాలనలో జీవన ప్రమాణాల మెరుగు

● ఆర్బీఐ నివేదికే అందుకు నిదర్శనం
● పండ్లు, ఆక్వా ఉత్పత్తుల్లో దేశంలోనే ప్రథమం
● మైక్రో ఇరిగేషన్‌ను నిర్వీర్యం చేసింది జగన్‌రెడ్డే
● చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌తో పెట్టుబడులు
● మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు



మంగళగిరి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం తీసుకున్న విప్ల వాత్మక చర్యలతో పండ్లు, ఆక్వా ఉత్పత్తుల్లో దేశంలోనే నెంబర్ 1గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయనడానికి ఆర్బీఐ నివేదికే నిదర్శనమని పేర్కొన్నారు. 193 లక్షల టన్నుల పండ్లు ఉత్పత్తిలో భారతదేశంలో నెంబర్ 1గా ఏపీ నిలిచిందన్నారు. పరిశ్రమల వృద్ధి, పవర్ ప్రొడక్షన్, ఆక్వా, పర్ క్యాపిటా ఇన్‌కాం, జీఎస్‌డీపీలో ఆర్బీఐ నివేదిక ప్రకారం రాష్ట్రం మెరుగ్గా కనిపించిందని తెలిపారు. 90 శాతం సబ్సిడీతో కూటమి ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్ పరికరాలు ఇస్తున్నట్లు గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా ఇంత రాయితీ ఇవ్వలేదన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చినట్లు పేర్కొన్నారు. జగన్‌రెడ్డి మైక్రో ఇరిగేషన్‌ను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో పర్ క్యాపిటా ఇన్‌కం రూ.2.66 లక్షలు వచ్చిందన్నారు. 16 లక్షల జీఎస్‌డీపీ వచ్చిందని తెలిపారు. మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కనీసం అవగాహన లేకుండా మాట్లాడుతు న్నారని ధ్వజమెత్తారు. చేస్తున్న అప్పులకు జీఎస్‌డీపీకు అసలు సంబంధం లేదన్నారు. జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారని.. కూట మి ప్రభుత్వం దానిని గాడిలో పెడుతుందని వ్యాఖ్యానించారు.

**నిరుద్యోగుల నడ్డి విరిచిన జగన్‌రెడ్డి**

జగన్ హయాంలో నిరుద్యోగం దాదాపుగా 7 శాతానికి పెరిగిం ది. కూటమి ప్రభుత్వంలో 15,941 టీచర్, 6100 కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చాం. పెట్టుబడులను ఆకర్షించి 20 లక్షల ఉద్యోగా లు కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నాం. చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్ తో ఇవాళ రాష్ట్రానికి పెట్టుబడులు క్యూ కడుతున్నాయి. గూగుల్, కాగ్నిజెంట్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయి. డబుల్ ఇంజిన్ గ్రోత్ నినాదంతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. జగన్ ఐదేళ్ల హయాంలో కేవలం 1205 కంపెనీలు మాత్రమే వచ్చాయి. సుమారు 913 కంపెనీలు వెళ్లిపో యాయని దీంతో జీఎస్‌డీపీలో కోత వచ్చిందని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగ యువతను జగన్ మోసం చేశారని ధ్వజమెత్తారు.

**8 లక్షల హెక్టార్లలో వరి సాగు పెరిగింది**

2018-19 ఆర్థిక సంవత్సరంలో 82 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి ఉంటే.. 2023-24 నాటికి 81 లక్షల మెట్రిక్ టన్ను ల వరి ఉత్పత్తి ఉంది. జగన్ హయాంలో లక్ష మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి తగ్గింది. 73 లక్షల హెక్టార్ వరి సాగు నుంచి 81 లక్షల హెక్టార్లలో వరి సాగు విస్తీర్ణం తీసుకొచ్చాం. దాదాపుగా 8 లక్షల హెక్టార్లలో వరి సాగు విస్తీర్ణం పెంచాం. దీనికి కారణం సాగు ప్రాజెక్టులను సరిగ్గా నిర్వహించడం. రైతులకు ఉచిత విద్యుత్, సబ్సిడీపై సాగు పరికరాలు ఇస్తున్నాం. పంచ సూత్రాల పేరుతో ఇవాళ సాగులో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నాం. జగన్ చర్యలతో వరి విస్తీర్ణం తగ్గుతూ పోయిందని పేర్కొన్నారు.

**ఆక్వా రంగాన్ని జగన్ భ్రష్టుపట్టించారు**

జీఎస్‌డీపీలో ఆక్వా రంగం ప్రధానమైంది. జగన్ మూడు చట్టాలు తీసుకొచ్చి ఆక్వా రంగాన్ని భ్రష్టుపట్టించారు. జగన్ హయాంలో 40 లక్షల టన్నుల ఆక్వా ఉత్పత్తులు ఉంటే.. 51.58 లక్షల టన్నులకు తీసుకొచ్చాం. కూటమి ప్రభుత్వంలో ఆక్వా రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. రైతులకు అనేక ప్రోత్సాహకాలు ఇస్తుంది. కరెంట్ ఛార్జీలు తగ్గించాం. జగన్ తీసుకొచ్చిన మూడు చట్టాలతో ఆక్వా రంగం భ్రష్టు పట్టింది. అరటి, మొక్క జొన్న రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంది. సాగు ప్రాజెక్టులతో రాయలసీమ ఉద్యానవన హబ్‌గా మారిందని వివరించింది.

**జగన్ చేసిన అప్పులు రూ.10 లక్షల కోట్లు**

జగన్‌రెడ్డి ఐదేళ్ల కాలంలో సుమారు రూ.10 లక్షల కోట్లు అప్పు చేసినట్లు విమర్శించారు. రూ.లక్ష కోట్లు పెండింగ్ బిల్లులు వదిలి పెట్టినట్లు పేర్కొన్నారు. చివరకు విద్యార్థులకు ఇవ్వాల్సిన చిక్కీలు సైతం బాకీ పెట్టి వెళ్లాడని మండిపడ్డారు. అప్పులు తెచ్చిన డబ్బులతో స్కూల్స్, ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులు వేయించారు.. జగన్ ఇంటి సెక్యూరిటీకి రూ.40 కోట్లు ఖర్చు చేశారు..25 సంవత్సరాలకు లిక్కర్ ఆదాయం తాకట్టు పెట్టాడని ధ్వజమెత్తారు.

## కొనసాగుతున్న టీడీపీ శిక్షణా తరగతులు

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ మండల స్థాయి క్యాడర్ శిక్షణా తరగతులు (4వ గ్రూప్) సోమవారం ప్రారంభమయ్యాయి. శాసనమండలి ప్రభుత్వ విప్, టీడీపీ మానవ వనరుల విభాగం చైర్మన్ వేపాడ చిరంజీవిరావు, పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ జ్యోతి ప్రజ్వలన చేసి తరగతులను ప్రారంభించారు. మొదట ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రెండ్రోజులు జరిగే ఈ శిక్షణ తరగతులకు వివిధ మండలాల నుంచి మండల పార్టీ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు హాజరయ్యారు.



# రెవెన్యూ శాఖలో జగన్ పాపాలను కడుగుతున్నాం

- తప్పులు బయటకొస్తున్నాయనే డైవర్షన్ పాలిటిక్స్
- ధర్మాన ప్రసాదరావు అబద్ధాలు సిగ్గుచేటు
- రేపల్లె పర్యటనలో మంత్రి అనగాని సత్యప్రసాద్
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు
- పాల్గొన్న మరో మంత్రి కొలుసు పార్థసారథి



రేపల్లె (చైతన్యరథం): రేపల్లె నియోజకవర్గంలో సోమవారం రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రేపల్లె రూరల్ మండలం రాజుకాల్వ వద్ద 10.20 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న పెనుముడి - లంకెవానిదిబ్బ ఆర్అండ్‌బీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం లంకెవానిదిబ్బ గ్రామంలో గృహ నిర్మాణ సంస్థ, వీఆర్ఓ సంస్థ సంయుక్త సహకారంతో నిర్మితమవుతున్న 39 పీఎంఏవై గృహాలకు శంకుస్థాపన చేశారు. దాతల సహకా రంతో నూతనంగా నిర్మించిన యానాదుల సామాజిక సభా మందిరం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో చేసిన తప్పులు ఒకదాని తర్వాత ఒకటి వెలుగు చూస్తున్నాయని, వీటిపై ప్రజలు చర్చించుకుంటారనే భయంతో వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోం దని ఆరోపించారు. టీటీడీలో వైసీపీ నేతల అరాచకాలు విచారణ సందర్భంగా బయటకు వస్తున్న నేపథ్యంలో ప్రజల దృష్టి మరల్చేం దుకు మాజీ రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు మొదటిసారిగా బయటకు వచ్చి రెవెన్యూ వ్యవస్థ సరిగ్గా లేదంటూ అబద్ధాలు ప్రచారం చేయడానికి ప్రయత్నించారని చెప్పారు. అయితే జగన్ రెడ్డి పాలనలో రెవెన్యూ వ్యవస్థను నాశనం చేశారని, దాన్ని గాడిలో పెట్టేందుకు అప్పుడు చేసిన పాపాలన్నింటినీ తాము కడుగుతున్నామని చెప్పారు. ఎన్నికల సందర్భంగా కూటమి ఇచ్చిన వాగ్దానాల న్నింటినీ తమ ప్రభుత్వం అమలు చేసిందని, సూపర్‌సిక్స్ కాదు సూపర్ 16 పథకాలను అమలు చేస్తున్నాం. చరిత్రలో ఎప్పుడూ ఎరుగని సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. మత్స్యకారులకు అత్యధిక సహాయం కూటమి ప్రభుత్వం లోనే అందుతుంది. ఒక్కసారి అవకాశం ఇవ్వండంటూ ఐదేళ్లు పాలించిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని ధ్వజమెత్తారు. చంద్రబాబు పెట్టుబడులు తీసుకొచ్చి 20 లక్షల మందికి ఉద్యోగా వకాశాలు కల్పించే దిశగా అభివృద్ధి పథాన రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు. అనాడు చంద్రబాబు వేసిన పునాదితో హైదరాబాద్ అభివృద్ధి చెందింది..నేడు అటువంటి అభివృద్ధి కోసం చంద్రబాబు పనిచేస్తున్నారని స్పష్టం చేశారు.

# కోటి సంతకాల పేరుతో జగన్‌రెడ్డి డ్రామాలు

- పీపీపీపై వారికి కొంచెమైనా అవగాహన లేదు
- ఆ విధానంలో మెడికల్ కాలేజీలతో మేలు
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫారసు చేసింది
- ఎక్కువమందికి వైద్య విద్య అందాలంటే తప్పనిసరి
- ఐదేళ్లలో దేశంలో 75 వేల మెడికల్ సీటు వస్తాయి
- ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ ఎన్.విజయ్‌కుమార్



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ ఎప్పుడూ ప్రజలను మోసం చేయలేదని, మన రాష్ట్రం దేశానికే మార్గదర్శకంగా నిలవాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ తెలిపారు. టీడీపీ కేంద్ర కార్యాల యంలో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడు తూ పబ్లిక్- ప్రైవేట్ - పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంపై జరుగుతు న్న రాజకీయ దుష్ప్రచారాలకు స్పష్టమైన సమాధానం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాన్నే కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదించి అదే మార్గంలో ముందుకు వెళ్లాలని స్పష్టంగా చెప్పడం సంతోషకరమని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ఎంబీబీ ఎస్ చదవాలనుకునే ప్రతి 10 లక్షల మందికి కేవలం 75 సీట్లు మాత్రమే ఉన్నాయని, ఈ సంఖ్యను గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉందని కమిటీ స్పష్టం చేసినట్లు చెప్పారు. అందుకే ఇకపై పీపీపీ విధానంలోనే మెడికల్ కాలేజీలు ప్రారంభించాలం టూ పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సిఫారసు చేసిందని, కేంద్ర ప్రభుత్వం దీనిని ఆమోదించిందని చెప్పారు. భువనేశ్వర్ గారి అధ్యక్షతన 31 మంది పార్లమెంట్ సభ్యులు ఈ నివేదికను రూపొం దించారని, వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 75 వేల కొత్త మెడికల్ సీట్లు అందుబాటులోకి రావాలంటే పీపీపీ మోడల్ తప్ప మరో మార్గం లేదని కమిటీ తేల్చి చెప్పిందన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలను ప్రారంభించి, 4 కూడా పూర్తి చేయకుం డా రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిందని విమర్శించారు. పీపీపీ విధానంలోనే వేగంగా మెడికల్ కాలేజీల నిర్మాణం సాధ్యమవుతుందని గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విధానాన్ని ప్రారంభించా రని తెలిపారు. అయితే ఈ విధానంపై అవగాహన లేకుండా జగన్ రెడ్డి కోటి సంతకాల పేరుతో ర్యాలీలు, ఆందోళనలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆధార్ ఆధారాలు లేని సంతకాల్ని ఎలా నమ్మాలం టూ ప్రశ్నించారు. కోటి కాదు, కనీసం 10-20 లక్షల నిజమైన సంతకాలు కూడా రాబట్టలేరని ఎద్దేవా చేశారు. జగన్‌రెడ్డి "15 ఏళ్లు పడుతుంది, సమయం కావాలి" అంటున్నారని, కానీ ఆయనకు తొందర లేదు.. పేద విద్యార్థులే ఈ ఆలస్యానికి బలైపోతారని అన్నారు. ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం వేగంగా అందిం చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటివర కు ఒక్కో మెడికల్ కాలేజీకి 150అండర్‌గ్రాడ్యుయేట్ సీట్లు ఉండేవని, కానీ పీపీపీ విధానంలో ఒక్కో కాలేజీకి 250 సీట్లు వరకు పెంచుకోవచ్చని కేంద్రం నివేదిక ఇచ్చిందన్నారు. దాంతో ఏపీలో పీపీపీ విధానంలో 10 మెడికల్ కాలేజీల ద్వారా మొత్తం 2500 కొత్త ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. పీపీపీ మోడల్ కావడంతో ఈ సీట్లకు కేంద్ర కోటా ఇవ్వాల్సిన అవసరం లేదని, జగన్ విధానం అయితే 15 శాతం కేంద్ర కోటాకు వెళ్లేదని తెలిపారు. గతంలో 1750 సీట్లు వస్తాయని చెప్పామని, ఇప్పుడు ఏకంగా 2500 సీట్లు రావడం ద్వారా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరిగ్గా ఉందని కేంద్రం కూడా నిర్ధారించిందన్నారు. ఈ విధానం ద్వారా రెండేళ్లలోనే కనీసం 2500 మంది కొత్త డాక్టర్లు రాష్ట్రానికి అందుబాటులోకి వస్తారని చెప్పారు. జగన్ విధానం అయితే ఇదే పనికి 15-20 ఏళ్లు పట్టేదని, కానీ పీపీపీ ద్వారా అదే కాలంలో 10 వేల మంది కొత్త డాక్టర్లు తయారవుతారని వివరించారు. వైద్య విద్య ఖర్చు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో, ఎక్కువమందికి చదువు అందాలంటే పీపీపీ మోడల్ అవసరమని కేంద్రం కూడా భావిస్తోందన్నారు. కన్వీనర్ కోటాలో పేద విద్యార్థులకు కేవలం రూ.15 వేల ఫీజుతో ప్రవేశం ఉంటుందని తెలిపారు. గతంలో జగన్ ప్రభుత్వం ప్రైవేట్ కోటాలో 50 శాతం సీట్లు ఇచ్చిందని, కూటమి ప్రభుత్వం కూడా 50 శాతం ప్రైవేట్ భర్తీ చేస్తుందని, అయితే మొత్తం వ్యవస్థను ప్రభుత్వమే నియంత్రిస్తుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అప్పులు పెట్టేశారని చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని, ఆ అప్పుల న్నీ గత జగన్ ప్రభుత్వమే చేసిందని, వాటిని ఇప్పుడు కూటమి ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. ప్రజలను తప్పుదోవ పట్టించే కోటి సంతకాల డ్రామాలు మానుకోవాలని హితవుపలికారు.

# టీడీపీ హయాంలోనే గుంటూరు అభివృద్ధి

- ఐదేళ్లలో వైసీపీ ఏం చేసిందో చెప్పాలి
- డమ్మీ కాబట్టే అంబటిని ఇంట్లో కూర్చోబెట్టారు
- శంకర్ విలాస్ బ్రిడ్జిపై చర్చకు సిద్ధమా?
- వైసీపీ పాలనలో గోతులు కూడా పూడ్చలేదు
- గుంటూరు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): చంద్రబాబు విజన్ కలిగిన నాయకు డైతే..జగన్ విధ్వంసానికి మారుపేరని గుంటూరు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విధ్వంసంతో మొదలైన వైసీపీ పరిస్థితి 11 సీట్లతో అవసాన దశకు చేరింది. రాష్ట్రానికి రాజధాని ఏది అని గూగుల్‌లో వెతుక్కోవాల్సిన పరిస్థితుల నుంచి మా రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పు కునే స్థితికి చంద్రబాబు తీసుకొచ్చారు. గత రెండురోజుల క్రితం గుంటూరు శంకర్ విలాస్ ఆర్ఓబీ బ్రిడ్జిని పరిశీలించిన అనంత రం మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైసీపీ నాయకులు మాట్లాడి న మాటలు అర్థం లేనివని మండిపడ్డారు. 18 నెలల కూటమి పాలనలో గుంటూరు నగర దశ దిశను మార్చేశాం. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు నగరంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అంబటి రాంబాబు అసూయలతో రగిలిపోతు న్నారు. గుంటూరు నగరం అరాచకం నుంచి అభివృద్ధి వైపు వేగంగా పరుగులు తీస్తోంది. వైసీపీ హయాంలో గుంటూరులోని శంకర్ విలాస్ బ్రిడ్జి వద్ద వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతుండేవారు. కూటమి హయాంలో బ్రిడ్జి నిర్మాణంతో ఆ ఇబ్బందులు తొలగిపో తున్నాయి. వైసీపీ ఐదేళ్లలో బ్రిడ్జిపై పడిన గుంటలను కూడా పూడ్చలేకపోయింది. 2014-19లోనే ఈ బ్రిడ్జి అభివృద్ధికి ప్రణాళి కలు తయారుచేస్తే ఆ తరువాత వచ్చిన వైసీపీ నేతలు దాని గురించి పట్టించుకోలేదు. నేడు గుంటూరు అభివృద్ధిలో భాగంగా నూతన బ్రిడ్జి నిర్మాణానికి ముందడుగు వేశాం. ప్రజల చేత ఎన్ను కోబడిన ఎమ్మెల్యేలను అంబటి రాంబాబు డమ్మీలనడం సరికాదు. మీరు డమ్మీలు కాబట్టే ఓడించి ఇంట్లో కూర్చోబెట్టారని అన్నారు. వైసీపీ ఐదేళ్లు గుంటూరుకు ఏమీ చేసిందో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. శంకర్ విలాస్ బ్రిడ్జిని ఐకానిక్ బ్రిడ్జిలాగా హిందూ కాలేజీ కూడలి వద్ద నుంచి అరండల్ పేటలోని బీఈడీ కాలేజీ వరకు వేయాలని అంబటి అవగాహన లేక మాట్లాడుతున్నారు. ఆయన తీరును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. బ్రిడ్జిపై నిజా నిజాలు చర్చించడానికి అంబటి రాంబాబు బహిరంగ చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. పెమ్మసానిని గెలిపించిన మరు క్షణం నుంచే నగర అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నారు. సెంటు పట్టా పేరుతో మోసం చేసిన దౌర్భాగ్యపు పరిపాలన వైసీపీదని ధ్వజమెత్తారు.

చైతన్యరథం

# వైసీపీ నేత పెద్దిరెడ్డి అక్రమాలపై ఫిర్యాదు

- క్వారీ లీజులు రాకుండా అడ్డుకున్నారు
- అక్రమ కేసులు పెట్టి వేధించారు
- ప్రజావినతుల్లో బాధితుడి ఆవేదన
- అర్జీలు స్వీకరించిన హెూంమంత్రి అనిత, అనురాధ



మంగళగిరి(చైతన్యరథం): చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన కె.రమణ టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో హెూం మంత్రి వంగలపూడి అనిత, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ అర్జీలు స్వీకరించారు. దుర్గసముద్రం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్లు 329, 611, 612, 613, 618లలో సుమారు 3 హెక్టార్ల నల్లరాయి (గ్రానైట్) క్వారీ భూమికి సంబంధించి అన్ని నిబంధనలను అనుసరించి దరఖాస్తులు చేసుకున్నాం. ఎన్‌వోసీలు కూడా జారీ అయ్యాయి. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయ ఒత్తిళ్లతో తనకు లీజులు రాకుండా అడ్డుకున్నారు. ఈ కారణంగా నాలుగు సంవత్సరాలు జైలులో ఉండాల్సి వచ్చింది. అంతేకాకుండా తన కుమారులపై కూడా తప్పుడు కేసులు పెట్టి కుటుంబాన్ని వేధించారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

**వైసీపీ నేతల భూకబ్జాపై ఫిర్యాదు**

నంద్యాల జిల్లా గడివేముల మండలం కొర్రపోలూరు గ్రామానికి చెందిన మాలిక్ బాష గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో వైసీపీ నాయకులు, వారి అనుచరులు భారీగా భూములను అక్రమంగా కబ్జా చేశారు. జడ్పీటీసీ చంద్రశేఖర్ రెడ్డి 25 ఎకరాలు, షబ్బీర్ 42 ఎకరాలు, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి 35 ఎకరాలు, దివాన్ సాకుమారులు 45 ఎకరాలు, మాలింద బ్రదర్స్ 45 ఎకరాలు, జంగల రమణయ్య 15 ఎకరాలు, వడ్డే రాజు 18 ఎకరాల భూమిని ఆక్రమించుకున్నారు. కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుని ఆ భూములను స్వాధీనం చేసుకుని భూమిలేని పేదలకు కేటాయించాలని కోరారు.

**ఆక్రమణలను తొలగించాలి**

చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన ఈశ్వరమ్మ, వెంకటరమణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పుంగనూరు మున్సిపాలిటీ భగత్‌సింగ్ కాలనీ, షుగర్ ఫ్యాక్టరీ రోడ్డుకు పడమటి వైపున ఉన్న సర్వే నెం.30/5లో 10 మంది పేదలకు 21-11-2010న ఇళ్ల పట్టాలు మంజూరు చేయగా, తాము పునాదులు వేసుకుని ఉన్నాం. అయితే సమీపంలోని సర్వే నెం. 30/4లో భూమి కొనుగోలు చేసిన రామసముద్రం మండలం రాగిమాకుల పల్లి చెందిన వైసీపీ నేత భాస్కర్ పేదలు వేసుకున్న పునాదులను తొలగించి తన ఆక్రమణలో కలుపుకున్నాడు. ఈ విషయమై అప్పట్లో తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. వారిపై చర్యలు తీసుకుని ఆక్రమణలను తొలగించి పేదల ఇళ్ల స్థలాలకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరారు.

**పోలీసులు వేధిస్తున్నారు**

ప్రకాశం జిల్లా కనిగిరి మండలం ఏరువారిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస రెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ కుటుంబ భూమి విషయంలో కొనసాగుతున్న సివిల్ వివాదాన్ని ఉద్దేశపూర్వకంగా క్రిమినల్ కేసులుగా మార్చి తమను పోలీసులు వేధిస్తున్నారు. తమ పొలంలో వేసిన కంది పంటను ప్రత్యర్థులు ట్రాక్టర్‌తో నాశనం చేసి ప్రశ్నించినందుకు దాడి చేశారు. డయల్ 100కు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. పైగా తమపై తప్పుడు కేసులు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీలు ఇవ్వకుండా తరచూ స్టేషన్‌కు పిలిపిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కొందరు పోలీసు అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడి అవమానాలకు గురిచేశారు.. సీసీటీవీ ఫుటేజీలు పరిశీలిస్తే నిజాలు బయటపడతాయి. భూవివాదాన్ని సివిల్ పరిధి లోనే పరిష్కరించి, అధికార దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

**అక్రమంగా పట్టాను రద్దుచేశారు**

చిత్తూరు జిల్లా నగరికి చెందిన శక్తివేల్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. 15-09-2025న తన ఇంటి స్థలానికి సంబంధించిన సమస్యపై ముఖ్యమంత్రి కార్యాలయానికి అర్జీ ఇవ్వగా ఆ తర్వాత 22-09-2025న నగరి ఆర్డీవో కార్యాలయం నుంచి తమకు నోటీసు వచ్చింది. ఆర్డీవోను కలిసినప్పుడు "సీఎం కార్యాలయానికి ఎందుకు వెళ్లావు" అంటూ బెదిరించి తన పేరిట ఉన్న పట్టాను రద్దు చేశారు. ఈ వివాదానికి కారణం గతంలో వీఆర్వో విజయభాస్కర్‌రెడ్డి లంచం తీసుకుని చేసిన అక్రమ చర్యలే, ప్రస్తుతం వీఆర్వో జయచంద్ర డాక్యుమెంట్లు ఉన్నాయని చెబుతున్నా చూపించడం లేదు. 29-08-2025న విచారణకు పిలిచి అన్ని ఆధారాలు తీసుకెళ్లినా ఆర్డీవో స్వీకరించలేదు. సీఎం కార్యాలయానికి ఫిర్యాదు చేసిన కారణంతోనే అక్రమంగా పట్టా రద్దు చేశారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.

# నో హెల్మెట్-నో పెట్రోల్

- తిరుపతిలో భారీ ర్యాలీ
- ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ
- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని పిలుపు





తిరుపతి (చైతన్యరథం): హెల్మెట్ ధరిస్తే రోడ్డు ప్రమాదాల నుండి వాహనదారులు ప్రాణాలను రక్షించుకునే అవకాశం ఉంటుందని, ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో తప్పక హెల్మెట్ ధరించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఉద్ఘోదించారు. సోమవారం తిరుపతి పట్టణంలోని జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నుండి సుమారు 700 మందితో ఏర్పాటు చేసిన నో హెల్మెట్- నో పెట్రోల్ ర్యాలీని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడితో కలసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల కారణంగా సుమారు 500 మంది ద్విచక్ర వాహనదారులు మరణిస్తున్నారన్నారు. వీరిలో చాలా వరకు హెల్మెట్ లేకపోవడంతో తలకు బలమైన గాయాలైన కారణంగానే మరణించారన్నారు. హెల్మెట్ ధరించినట్లయితే వీరు ప్రాణాలతో ఉండే అవకాశం ఉండేదన్నారు. జిల్లా పోలీస్ శాఖ ద్వారా నో హెల్మెట్ - నో పెట్రోల్ ర్యాలీ నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా పెట్రోల్ బంక్ లో హెల్మెట్ లేనిదే ద్విచక్ర వాహనాలకు ఇంధనం నిలుపుదల చేస్తున్నామన్నారు. రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. వాహనాలు నడిపే సమయంలో ద్విచక్ర వాహనదారులు బాధ్యతగా హెల్మెట్ ధరించాలని, వారు బాధ్యత విస్మరించినట్లైతే ప్రభుత్వం నిర్బంధ చర్యలు చేపట్టవలసి ఉంటుందన్నారు. తిరుపతి పట్టణం అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నదని, ఇటువంటి పట్టణాలలో చేపట్టే కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు రూపొందించుటకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు.

జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు మాట్లాడుతూ హెల్మెట్ లేని కారణంగా రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు ఎక్కువ శాతం మరణిస్తున్నారని, హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకుని తమ కుటుంబాలతో సురక్షితంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. హెల్మెట్ ధరించని వారికి జరిమానా విధించడం తమ ధ్యేయం కాదని, ప్రజల భద్రత తమ బాధ్యత అన్నారు. హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించడంలో భాగంగా నో హెల్మెట్ -నో పెట్రోల్ ర్యాలీ నిర్వహించామన్నారు. ద్విచక్ర వాహనదారులు చిన్న ప్రమాదాల్లో కూడా తలకు బలమైన గాయాల కారణంగా మరణిస్తున్నారన్నారు. ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో తప్పక హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ ర్యాలీలో ఏఎస్పీ లు రవి మనోహరాచారి, డి శ్రీనివాసరావు, నాగభూషణం, డీఎస్పీలు, సిఐలు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే రాష్ట్రం

- భావితరాలకు ఆయన స్ఫూర్తిని చాటాలి
- అమరావతిలో 58 అడుగుల విగ్రహం ఏర్పాటు
- పీపీపీ విధానంతో అదనంగా మెడికల్ సీట్లు
- పేదలకు మెరుగైన వైద్య సేవలు
- జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే ఐదేళ్లలో
- పులివెందుల కాలేజీ ఎందుకు పూర్తి చేయలేదు?
- కోటి సంతకాలంటూ ఫోర్జరీ సంతకాలతో డ్రామాలు
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



ఒంగోలు(చైతన్యరథం): అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగ ఫలితంతోనే ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక సీవీఎన్ రీడింగ్ రూమ్ ఎదురుగా ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి ని ఆత్మార్పణ దినోత్సవంగా గత సంవత్సరం అధికారి కంగా ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని చెప్పారు. ఆయన త్యాగానికి చిహ్నంగా అమరావతి రాజధానిలో 55 అడుగుల విగ్రహాన్ని ఏర్పా టు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు.

**పీపీపీ మోడల్‌లో మెడికల్ కాలేజీలతో మేలు**

పీపీపీ మోడల్‌లో మెడికల్ కాలేజీ నిర్మాణం వల్ల పేద విద్యా ర్థులకు అదనంగా మెడికల్ సీట్లు పెరగడంతో పాటు పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. కానీ వైసీపీ నేతలు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పీపీపీ మోడల్‌లో నిర్మించే కాలేజీలకు పీపీపీ ప్రభుత్వ వైద్య కళాశాల అని పేరు పెడతాం..ఉచిత ఓపీ వైద్యసేవలు అందిస్తామని తెలిపారు. మెడికల్ కాలేజీల పట్ల జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే ఐదేళ్లలో పులి వెందుల మెడికల్ కాలేజీ కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో కనీసం 18 శాతం కూడా మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయలేని జగన్ అండ్ కో నేడు సంత కాల సేకరణ, ర్యాలీలు అంటూ ఫోర్జరీ సంతకాలతో డ్రామాలు దుతున్నారని మండిపడ్డారు.

చైతన్యరథం

# ఉనికి కోసమే జగన్‌రెడ్డి తప్పుడు సంతకాలు

**- చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీ సమావేశాలకు రావాలి**

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**



రాయచోటి(చైతన్యరథం): ఉనికి కోసమే జగన్‌రెడ్డి కోటి సంతకాల పేరుతో తప్పుడు సంతకాలు సేకరిస్తున్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మండిపడ్డారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోటి సంతకాల పేరుతో వైసీపీ నానా యాగీ చేస్తుం ది. ఎక్కువ మంది సభ్యులు ఉన్న శాసన మండలికి వస్తారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నా అసెంబ్లీకి ఎందుకురావడం లేదు. గవర్నర్‌ను కలిసే బదులు వచ్చే శీతాకాల అసెంబ్లీ సమావేశాలకు రావాలని హితవుపలికారు. ప్రజలు మనకు ఓట్లేసి మనల్ని గెలిపిం చినప్పుడు మాట్లాడే హక్కు మనకు ఉంటుంది. ఏదైనా అసెంబ్లీ సాక్షిగా తేల్చుకోవాలే తప్ప.. మీ కింద ఉన్న క్యాడర్‌ను ఉత్తేజపరి చేందుకో లేక మీ ఉనికిని కాపాడుకునేందుకో కాదని మండిపడ్డా రు. బిర్యానీ పొట్లాలు, మందు బాటిల్ ఇచ్చి కలెక్టరేట్లను ముట్ట డించడం భావ్యం కాదని, ఇప్పటికైనా జగన్మోహన్‌రెడ్డి తెలుసు కోవాలని హితవుపలికారు. ప్రజలు ఎంతో చిత్తశు ద్ధితో ఉన్నారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా వైసీపీకి పరాభవం తప్పదన్నారు. ఇవన్నీ గుర్తుంచుకునే వైసీపీ మనుగడ కోసమే ఇలాంటి పనులు చేస్తున్నారని మండిపడ్డారు.

# పరీక్షలకు విద్యార్థులను సమాయత్తం చేయాలి

**- టెన్త్, ఇంటర్‌లో నూరుశాతం ఉత్తీర్ణత రాబట్టాలి**

**- విద్యార్థుల ఆరోగ్యం, భద్రత కూడా ముఖ్యం**

**- నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు తప్పవు**

**- చలి దృష్ట్యా వేడి ఆహారం మాత్రమే ఇవ్వాలి**

**- హాస్టళ్లను అధికారులు తరచూ సందర్శించాలి**

**- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశం**



అమరావతి(చైతన్యరథం): టెన్త్, ఇంటర్ పరీక్షల్లో వంద శాతం ఫలితాలు రాబట్టాలని, ఇందుకోసం ఇప్పటి నుంచే విద్యార్థులను సమాయత్తం చేయాలని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఫలితాలతో పాటు విద్యార్థు ల ఆరోగ్య సంరక్షణ ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమరావతి సచివాలయంలో ఏబీసీడబ్ల్యూఈవోలు, డీబీసీడబ్ల్యూఈవోలు, ఎంజేపీ కన్వీనర్లు, ప్రిన్సిపాళ్లు, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, ఎంజేపీ కార్యదర్శి మాధవీలతతో కలిసి జూమ్ కాన్ఫ రెన్స్ నిర్వహించారు. టెన్త్, ఇంటర్ పరీక్షలపై జిల్లాల వారీగా ఆయా హాస్టళ్లు, ఎంజేపీ గురుకులాల్లో తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. నూరు శాతం ఉత్తీర్ణ సాధించాలని దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రోజు రోజుకూ పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు తాజా, వేడి ఆహారం మాత్రమే అందించాలని స్పష్టంచేశారు. విశ్రాంత, తరగతి గదుల్లో దోమలు చొరబడకుండా ద్వారాలు, కిటికీల దగ్గర దోమ తెరలు వాడాలని, హెల్త్ చెకప్‌లు చేయించా లని, హాస్టళ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. వార్డెన్లు హాస్టల్లో భోజనాన్ని ముందుగా రుచి చూచి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని మంత్రి స్పష్టంచేశారు. ఏబీసీడబ్ల్యూఈ వోలు, డీబీసీడబ్ల్యూఈవోలు, ఎంజేపీ కన్వీనర్లు తరుచూ తమ పరిధిలో ఉన్న హాస్టళ్లను, గురుకులాలను సందర్శించాలని ఆదేశిం చారు. రాత్రిళ్లు హాస్టళ్లలో లేని వార్డెన్లను ఉపేక్షించేది లేదని, విద్యా ర్థుల భద్రత ఎంతో ముఖ్యమని స్పష్టంచేశారు. డీబీసీడబ్ల్యూఈవో లు తమ జిల్లాల కలెక్టర్లను కలిసి, సీఎస్సార్ ఫండ్స్ సేకరణకు కృషి చేయాలని ఆదేశించారు. అంతకుముందు అమరజీవి పొట్టి శ్రీరాముల వర్ధంతి సందర్భంగా తన ఛాంబర్‌లో మంత్రి సవిత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# వైసీపీది విధ్వంసం.. టీడీపీది నిజమైన అభివృద్ధి

- **జగన్ జమానాలో రాష్ట్రం తిరోగమనం**
- **సకల వ్యవస్థలూ సర్వనాశనం**
- **పడిపోయిన ఆదాయం**
- **వాస్తవాలు మరిచి బుగ్గన అసత్యాలు**
- **నిస్సిగ్గుగా బురదజల్లే యత్నం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక స్థితిపై వైసీపీ నేత, మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తాజా వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవి. అవి రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నంగానే కనిపిస్తున్నాయి. జూలై 2024లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం, రాష్ట్ర ఆర్థిక శాఖ డేటా, కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) నివేదికలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. శ్వేతపత్రం రాష్ట్ర ఆర్థిక స్థితిని పారదర్శకంగా వివరించింది. వైసీపీ పాలనలో జరిగిన ఆర్థిక అవినీతి, అప్పులు, అభివృద్ధి నిరోధాన్ని అది బయటపెట్టింది.

అసలు వాస్తవాలను కాదని ఏపీ సీఎం చంద్రబాబు లెక్కలు "పిచ్చి లెక్కలు, కాకిలెక్కలు" అని వ్యాఖ్యానించారు బుగ్గన. కానీ, శ్వేతపత్రం ప్రకారం 2014-2019 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర జీఎస్‌డీపీ సగటు వృద్ధిరేటు 13.49%గా నమోదైంది. ఇది దేశంలోనే అత్యధికం. దాంతో అభివృద్ధి పరంగా నెంబర్-1 రాష్ట్రంగా ఏపీ నిలిచింది. ఇక 2019-2024 మధ్య జగన్ హయాంలో ఇది 10.93% కు పడిపోయింది. జగన్ తిరోగమన విధానాల వల్ల రాష్ట్రానికి రూ.6.94 లక్షల కోట్ల ఆదాయ నష్టం వాటిల్లింది. బుగ్గన ఏమో ఇదంతా ప్రజలు నమ్మరు అంటున్నారు. కానీ కాగ్, రాష్ట్ర ఆర్థికశాఖ రికార్డులు ఇదే విషయాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. వైసీపీ పాలన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిన తీరును అవి కళ్ళకు కడుతున్నాయి.

**భారీగా ఆదాయ నష్టం**

2019-2024 (వైసీపీ హయాం)లో స్థూల ఉత్పత్తి 10.2%, ఆదాయం 9% పెరిగినట్లు బుగ్గన చెబుతున్నారు. ఇది పూర్తిగా అసత్యం. అధికారిక డేటా ప్రకారం, వైసీపీ హయాంలో జీఎస్‌డీపీ వృద్ధి రేటు సగటున 10.93% మాత్రమే, కానీ కొవిడ్ సమయంలో -2.58% నెగటివ్ గ్రోత్ చూసింది. వ్యవసాయ రంగం వృద్ధి 16% నుంచి 11.9% కు, సేవల రంగం 11.9% నుంచి 9.9%కు పడిపోయింది. దీని వల్ల రాష్ట్రం రూ.76,195 కోట్ల అదనపు ఆదాయం కోల్పోయింది. టీడీపీ హయాంలో మాదిరిగా 13.5% గ్రోత్ కొనసాగి ఉంటే ఏపీ పరిస్థితి మరోలా ఉండేది. తలసరి ఆదాయం విషయంలో కూడా 2014లో ఏపీ-తెలంగాణ మధ్య 35% తేడా ఉండగా, టీడీపీ హయాంలో అది 27.5%కు తగ్గింది. వైసీపీ హయాంలో అది 44%కు పెరిగింది. దీని వల్ల తెలంగాణతో పోలిస్తే ఏపీ ఆదాయం చాలా దిగువకు పడిపోయింది. ఇవన్నీ కాగ్, శ్వేత పత్రం లెక్కలే. వైసీపీ అసమర్థతకు ఇవి తార్కాణాలు.

**జగన్ పన్నుల బాదుడు**

కూటమి హయాంలో 12% స్థూల ఉత్పత్తి పెరిగితే ఆదాయం 3% మాత్రమే ఎందుకు ఉంది? మీరు ధనికులయ్యారు కానీ ఆదాయం లేదు అని బుగ్గన అంటున్నారు. ఇది వాస్తవాలను వక్రీకరించడమే. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జీఎస్‌డీపీ వృద్ధి 14% (సగటు 13.49%) ఉండగా, ఆదాయ పెరుగుదల కూడా రెండంకెల్లోనే ఉంది. తలసరి ఆదాయం రూ.82,870 నుంచి రూ.1,43,000కు పెరిగింది. వైసీపీ హయాంలో తలసరి ఆదాయ వృద్ధి సింగిల్ డిజిట్ (1.03%)కు పడిపోయింది. ధనికులు ఎలా అయ్యారని ఎద్దేవా చేసున్న బుగ్గనకు తెలియాల్సిన విషయం ఏంటంటే టీడీపీ హయాంలో సంక్షేమానికి బడ్జెట్‌లో 34% ఖర్చు చేశారు. వృద్ధాప్య పెన్షన్ రూ.200 నుంచి రూ.2,000కు పెంచారు, 20 లక్షల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చారు. ఇదంతా ప్రజల కోసమే. కానీ జగన్ హయాంలో అప్పులు చేసి ప్రజలపై చార్జీలు, పన్నులు మోపారు. విద్యుత్, ఆర్టీసీ, ఇసుక, చెత్తపై కూడా పన్నులు వేశారు.

**ఏపీని అప్పులకుప్పగా మార్చిన జగన్**

2019లో టీడీపీ ప్రభుత్వం దిగిపోయేటప్పుడు రూ.3 లక్షల కోట్లకు పైగా అప్పుఉంటే, తమ హయాంలో 3.32లక్షల కోట్ల అప్పు మాత్రమే చేశామని బుగ్గన చిలకపలుకులు పలుకుతున్నారు. కానీ, 2019లో టీడీపీ హయాంలో రాష్ట్ర అప్పురూ.2.57లక్షల కోట్లు (పబ్లిక్ డెబ్ట్ సహా). జగన్ హయాంలో ఇది రూ.9.74 లక్షల కోట్లకు చేరింది. ఇందులో ప్రభుత్వ అప్పు రూ.4.38 లక్షల కోట్లు, కార్పొరేషన్ల అప్పు రూ.2.48 లక్షల కోట్లు, బకాయిలు రూ.1.35 లక్షల కోట్లు సహా.. ఆఫ్-బడ్జెట్ బారోయింగ్స్ (ఏపీఎస్‌డీసీ వంటివి) ద్వారా వైసీపీ ప్రభుత్వం మరో రూ.25 వేల కోట్లు అప్పులు చేసి, బడ్జెట్ పుస్తకాలో చూపకుండా దారి మళ్లించింది. ఇది రాజ్యాంగం లోని ఆర్టికల్ 293(3), 266(1)కు విరుద్ధం. తలసరి అప్పు టీడీపీ హయాంలో రూ.74,790 ఉంటే, వైసీపీ హయాంలో రూ.1,44,336కు పెరిగింది. విద్యుత్ రంగంలోనే రూ.1.29 లక్షల కోట్ల నష్టాలు, రూ.12,250 కోట్ల అదనపు భారం ప్రజలపై మోపారు. ఈ అప్పుల డేటా కాగ్ నివేదిక, శ్వేతపత్రం చూస్తే తెలుస్తుంది.

**కేంద్ర నిధుల దారి మళ్లింపు**

కేంద్ర నిధులు తాము వాడుకోలేదని, టీడీపీ గత ఏలుబడిలో పోలవరం కోసం రూ.2,348 కోట్లు అడ్వాన్స్ తీసుకుని దారి మళ్లించారని బుగ్గన నిస్సిగ్గుగా బొంకుతున్నారు. వాస్తవానికి వారి హయాంలోనే కేంద్ర నిధులను దారి మళ్లించారు. విపత్తు నిధులు, పోలవరం, గ్రామ పంచాయతీల నిధులు మళ్లించటం సహా రూ.40,000 కోట్ల ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టారు. పోలవరం విషయంలో టీడీపీ హయాంలో రూ.15,364 కోట్లు ఖర్చుచేసి పనులు ముందుకు తీసుకెళ్లారు. వైసీపీ రివర్స్ టెండరింగ్, అసమర్థత వల్ల రూ.45,000 కోట్ల నష్టం వాటిల్లింది. రూ.4,900 కోట్ల మరమ్మతులు, రూ.3,000 కోట్ల హైడల్ విద్యుత్ నష్టం జరిగింది. కేంద్ర జలవనరుల శాఖ హెచ్చరికలు వారి హయాంలోనూ వచ్చాయి, కానీ ప్రాజెక్టును10 సంవత్సరాలు ఆలస్యం చేశారు. వారి నిర్వాకం వల్ల రాష్ట్ర వాటా రూ.6,600 కోట్లు సహా కేంద్ర నిధులు విడుదల కాలేదు.

**సిగ్గు లేదా బుగ్గనా బొంకడానికి?**

ఏపీకి తాము చేసిన నష్టాన్ని మర్చిపోయి కూటమిది అసమర్థ, విధ్వంస పాలన అని వదరుతున్నారు బుగ్గన. అసలు విధ్వంసం వారి హయాంలోనే జరిగింది. అమరావతి రాజధాని నిర్మాణం ఆపేయడం వల్ల రూ.2లక్షల కోట్ల సంపద సృష్టి అవకాశం, 7లక్షల ఉద్యోగాలు కోల్పోయాం. అక్రమ ఇసుక తవ్వకాలతో రూ.7,000 కోట్ల నష్టం, ఖనిజ దోపిడీతో రూ.9,750 కోట్ల నష్టం, మడ అడవుల విధ్వంసంతో రూ.5కోట్ల జరిమానా.. ఇలా అంతా విధ్వంసమే. 33 సంస్థల నుంచి రూ.4,738 కోట్ల నిధులు దారి మళ్లించారు. స్త్రీనిధి (రూ.750కోట్లు), మారిటైం బోర్డు (రూ.1,200కోట్లు) మొదలైనవి. ఇది వైసీపీ అసమర్థత, లూటీకి నిదర్శనం. ఈ విధ్వంసకర పాలన శ్వేతపత్రం ద్వారా బయటపడింది. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆరోపణలు వింటే కోపం రాకుండా ఉండదు. వాస్తవాలు దాచిపెట్టి ప్రజల ముందు అడ్డగోలుగా అబద్ధాలు చెప్పడం అలవాటు అయిపోయింది ఆయనకు. కూటమి చూపిస్తున్నవి కాగ్ లెక్కలు, ఆర్థిక శాఖ రిపోర్టులు. అవి అర్థం కాకపోతే అడగాలి. కానీ వాటిని "పిచ్చి లెక్కలు" అనడం ఆయన అసమర్థతకు నిదర్శనం.

**టీడీపీ హయాంలో అభివృద్ధి వేగవంతం**

టీడీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే వేగంగా ఎదిగింది. వైసీపీ వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి ఆగిపోయింది. ప్రగతి పడిపోయింది. ఇది వాస్తవం. 2019-24లో వృద్ధి అద్భుతమని వైసీపీ నేతలు చెప్పుకుంటారు, కానీ వారి పాలనలోనే రాష్ట్రం నెగెటివ్ గ్రోత్ నమోదు చేసింది. టీడీపీ వేసిన పునాదుల మీదే రాష్ట్రం నడిచింది. వైసీపీ ఐదేళ్ల పాలన వ్యవస్థలను గందరగోళంలోకి నెట్టింది. వైసీపీ హయాంలో "గ్రోత్ వచ్చింది" అనడం పూర్తిగా తప్పుదోవ పట్టించడమే. జగన్ పాలనలో తలసరి ఆదాయం తగ్గింది, ప్రజల చేతిలో డబ్బులేదు. కానీ పన్నులు మాత్రం భారీగా పెంచారు. కరెంట్, ఇసుక, ఆర్టీసీ, మున్సిపల్ చెత్త.. ఇలా ఏది చూసినా ప్రజలపై భారమే పడింది. అలాంటి చరిత్ర కలిగిన వైసీపీ నేతలు టీడీపీని ప్రశ్నించడం విడ్డూరం. వైసీపీ నేతలు "మేం తక్కువ అప్పులు చేశాం" అనడం పెద్ద అబద్ధం. పోలవరం గురించి మాట్లాడే హక్కే వైసీపీకి లేదు. టీడీపీ హయాంలో వేగంగా సాగిన పోలవరం ప్రాజెక్ట్‌ను వైసీపీ వచ్చిన తరువాత ప్రతీకారంతో రివర్స్ టెండరింగ్ పేరుతో నిలిపేశారు. ఆ నిర్ణయంతో ఖర్చులు పెరిగాయి, నష్టాలు పెరిగాయి, కేంద్రం కూడా నిధుల విషయంలో వెనక్కి తగ్గింది.. ఇది రాష్ట్రానికి వైసీపీ చేసిన అతిపెద్ద ద్రోహం.

**అమరావతికి గ్రహణం**

అమరావతి విషయంలోనూ ఇదే జరిగింది. రాజధాని పనులు పూర్తిగా ఆపి రాష్ట్ర భవిష్యత్తుకే అడ్డుకట్ట వేశారు. అంతర్జాతీయ ప్రమాణాల నగరాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం పాడుచేశారు. ఉద్యోగాలు పోయాయి, పెట్టుబడులు పోయాయి, అభివృద్ధి దెబ్బతింది. ఇవన్నీ వైసీపీ అసమర్థ పాలన వల్లే. ఇంత నష్టం చేసి ఇప్పుడు వచ్చి టీడీపీని విమర్శించడం సిగ్గులేని తనమే. రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లింది టీడీపీ.. వెనక్కి నెట్టింది వైసీపీ. బుగ్గన.. ముందు వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పనితీరును చూసుకుని మాట్లాడాలి. కూటమి ప్రభుత్వం గత వైసీపీ విధ్వంసాన్ని సరిచేస్తూ, పారదర్శక పాలనతో రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో నడిపిస్తోంది.

**- శాంతి జలసూత్రం**

**టీడీపీ అనలిస్ట్, నాలెడ్జ్ సెంటర్**

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు జాతికి చిరస్మరణీయం

● నివాళులర్పించిన వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు



నిమ్మాడ (చైతన్యరథం): భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సోమవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి మంత్రి అచ్చెన్న పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావానికి పాటుపడ్డారని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన త్యాగం తెలుగు జాతి ఎన్నటికీ మరచిపోలేదని, చిరస్మరణీయమని అన్నారు. హరిజనోద్ధరణ వంటి ఉన్నత ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన గాంధేయవాది అని కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం మనమంతా పునరంకితమవ్వాలని పిలుపునిచ్చారు. చరిత్ర ఉన్నంత వరకూ ఆయన అందరి మదిలోనే ఉంటారని, ఆయన త్యాగ ఫలితమే భాషాప్రయుక్త రాష్ట్రాలకు నాంది పలికింది ఆయన ఆత్మ బలిదానం తర్వాత రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగంతో ఏర్పడిన రాష్ట్రాన్ని 2047 నాటికి స్వర్ణాంధ్రగా మార్చ డమే మన సంకల్పమని తెలిపారు. దేశానికి ఆయన అందించిన సేవలు మరువలేనివని తెలిపారు.

# విద్యార్థులు పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా కృషి చేయాలి : ఎమ్మెల్యే తోయక



కురుపాం (చైతన్యరథం): విద్యార్థినులు పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా మానసికంగా కృషి చేయాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరీ వ్యాఖ్యానించారు. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం అండ్ జూనియర్ కళాశాల వద్ద ఏపీడబ్ల్యూపీ అండ్ బీ గ్రాంట్ ద్వారా రూ.18.50 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన కంప్యూటర్ రూమ్ను ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బాలికల విద్యలో సాంకేతిక పరిజ్ఞానం కీలకమని, కంప్యూటర్ అవగాహనతో విద్యార్థినులు పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా తయారవుతారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత బాలికలకు ఆధునిక విద్యా సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కడ్రక కళావతి, రాష్ట్ర కార్యదర్శి బిడ్డిక పద్మావతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణ్ రావు, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, బిజెపి నాయకులు సింహాచలం, అప్పలస్వామి, విద్యాశాఖ అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కవిటిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బెందాళం అశోక్



ఇచ్ఛాపురం (చైతన్యరథం): రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌బాబు కోరారు. సోమవారం నియోజకవర్గంలోని కవిటి పీఏసీ కార్యాలయం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న చలి... వర్షాలు పడే అవకాశం

● వచ్చే మూడు రోజుల్లో ఒక మోస్తారు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక



అమరావతి (చైతన్యరథం): తెలుగు రాష్ట్రాల్లో చలి చంపేస్తోంది. తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. హైదరాబాద్‌ని కోల్డ్ వేవ్స్ వణికిస్తున్నాయి. తెలంగాణలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అటు ఏపీలోని మన్యం జిల్లాలో నీళ్లు గడ్డ కట్టే చలిగాలులు వీస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మరో మూడు రోజుల పాటు చలి తీవ్రత కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. అంతేకాకుండా.. కొన్ని చోట్ల వర్షాలు కూడా కురుస్తాయని పేర్కొంది. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో ఈశాన్య, తూర్పు దిశగా గాలులు వీస్తున్నాయి. మంగళవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. కనిష్ట ఉష్ణోగ్రతలు ఒకటి లేదా రెండు చోట్ల సాధారణము కంటే 2-4 డిగ్రీల సెంటీగ్రేడ్ తక్కువగా నమోదయ్యే అవకాశముంది. బుధవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. కనిష్ట ఉష్ణోగ్రతలు ఒకటి లేదా రెండు చోట్ల సాధారణము కంటే 2-4 డిగ్రీల సెంటీగ్రేడ్ తక్కువగా నమోదయ్యే అవకాశముంది. మంగళవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షం ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశము ఉంది. కనిష్ట ఉష్ణోగ్రతలు ఒకటి లేదా రెండు చోట్ల సాధారణము కంటే 2-4 డిగ్రీల సెంటీగ్రేడ్ తక్కువగా నమోదయ్యే అవకాశముంది. బుధవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షం ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశము ఉంది.



తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం, బుధవారం తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే $2^{o}C$ నుండి $3^{o}C$ తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది.

# రైతుల సంక్షేమమే వ్యవసాయ మార్కెట్ యార్డులు పనిచేయాలి



జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణం విలియంపేటకు చెందిన మల్లెల సీతమ్మని వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా, అలాగే జగ్గయ్యపేట మండలం బండిపాలెం గ్రామానికి చెందిన అడుసుమల్లి ప్రభాకర్‌ని వైస్ చైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో సోమవారం జగ్గయ్యపేటలోని నెట్టెం రఘురాం నివాసంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే లక్ష్యంగా వ్యవసాయ మార్కెట్ యార్డులు పనిచేయాలని, రైతులకు న్యాయమైన ధరలు, పారదర్శక లావాదేవీలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై నూతన పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ దళితులకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి నెట్టెం రఘురామ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరామ్ కూడా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్ మరియు డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేక వెంకటేశ్వర్లు గోపాలకృష్ణ సొసైటీ అధ్యక్షుడు ధూళిపాళ్ల లక్ష్మణరావు కౌన్సిలర్ మారేపల్లి సారి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధే కూటమి ప్రభుత్వ ఎజెండా.. బూతులు తిట్టడం మాకు చేతకాదు

● వైసీపీ తీరుపై మండిపడ్డ కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): రాష్ట్రంలో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ఏకైక అజెండా అని, అమ్మనా బూతులు తిట్టడం , చాలెంజ్ లు చేయడం మాకు చేతకాదని కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. దుర్మార్గులను చట్టసభలకు పంపితే ఎంత నీచ రాజకీయాలు చేశారో చూసామని, మంచి వ్యక్తులు చట్టసభలకు వెళితే ఎంత అభివృద్ధి జరుగుతుందో నేడు గుడివాడలో చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం నరసాపురంలో ప్రారంభమైన వందే భారత్ నరసాపురం – చెన్నై సెంట్రల్ ఎక్స్ ప్రెస్ రైలు సాయంత్రానికి గుడివాడ జంక్షన్ చేరుకుంది. కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ,ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తదితర ప్రముఖులు నరసాపురం నుండి గుడివాడ వరకు వందే భారత ఎక్స్ప్రెస్ రైలులో ప్రయాణించారు. అనంతరం స్టేషన్ లాంజ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ ముందే వచ్చిందా అన్నట్లు నేడు వందే భారత్ సర్వీస్ ప్రారంభ కార్యక్రమాలు జరగడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి కోసం పనిచేయమంటే నీచ రాజకీయాలు చేసే వారిని చూసామని, రాము లాంటి మంచి వ్యక్తులను చట్టసభలకు పంపితే జరిగే అభివృద్ధిని కళ్లారా చూస్తున్నామన్నారు. రాష్ట్రంలో రైల్వేలు, హైవేల కనెక్టివిటీ ను అందుబాటులోకి తేవడం, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. వందే భారత్ లాంటి సర్వీసులు, ఇతర కనెక్టివిటీ రవాణా మార్గాలు అందుబాటులోకి వస్తే ఆ ప్రాంతాల్లోని వర్తక వాణిజ్య వ్యాపారాలు పెరిగి అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ...** వందే భారత్ రైలు మన ప్రాంతాలకు ఎప్పుడు వస్తుందా అని ప్రజలు ఆశతో ఎదురు చూసేవారమన్నారు.వందే భారత్ రైలు 100 కిలోమీటర్ల లోపు స్టాప్ అవకాశం లేకపోయినా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎంపీ బాలశౌరి సహకారంతో మన గుడివాడలో కూడా రైలు ఆగుతుందనీ, ప్రజలందరీ తరపున ఆయనకు ధన్యవాదాలు చెబుతున్నానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. మరిన్ని సర్వీసులు గుడివాడ ప్రజలకు అందుబాటులోకి వస్తాయని, మంచి కనెక్టివిటీ ఉంటే ఆ ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయో ఇప్పటికే ప్రత్యక్షంగా అనేకచోట్ల చూసామన్నారు. గుడివాడలో మరిన్ని మంచి కార్యక్రమాలు జరిగేలా సహకరించాలని, విజయవాడ వరకు ఉన్న హైదరాబాద్ సర్వీస్ లను మచిలీపట్నం వరకు పొడిగించాలని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మకు ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. శ్రీనివాస వర్మ, నాయకర్ లాంటి ప్రజా నాయకులు గుడివాడ రావడం సంతోషకరమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు.

# 250 కోట్లతో 220/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం

**●వైసీపీ ఐదేళ్లలో ఒక్క విద్యుత్ సబ్ స్టేషన్ నోచుకోలేదు**

**●మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు వెల్లడి...**



పాలకొల్లు (చైతన్యరథం): నియోజకవర్గంలో రూ.250 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపడుతున్నామని, అందుకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయ్యాయని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిచి మొదలుపెట్టి వేగవంతంగా పూర్తి అయ్యేలా ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. పాలకొల్లులోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి సంబంధించి తొలిగా 160 కోట్లు నిధులు మంజూరు కాగా రెండో దశలో మరో 90 కోట్లు మంజూరు కానుందన్నారు. దీనికి అవసరమైన 12.84 ఎకరాల స్థలంను లంకలకోడేరులో సేకరించడం జరిగిందన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణంతో ప్రజలకు శాశ్వతంగా విద్యుత్ కష్టాలు తీరుతాయి అన్నారు. ఇప్పటివరకు పాలకొల్లు నియోజకవర్గంలో 130 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నోచుకోలేదన్నారు. పక్కనే ఉన్న నరసాపురం, ఆచంట, భీమవరం నియోజకవర్గాల్లో ఉన్నాయని, వీటి ద్వారా విద్యుత్ వినియోగించుకుంటున్నామన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టాలని ఆలోచన చేసి లంకలకోడేరులో ఐదు ఎకరాల స్థలమును సేకరించిన ప్రభుత్వం మారడంతో ఆ పార్టీ నాయకులు పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని 220/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి నిధులు తీసుకువచ్చానని, అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో కొత్తగా 6 విద్యుత్తు సబ్ స్టేషన్ లను తీసుకువచ్చానని, ప్రస్తుత కూటమి ప్రభుత్వ మొదటి సంవత్సరంలోనే నాగరాజు పేటలో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభంతోపాటు మేడపాడుకు మరొకటి మంజూరు అయిందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ప్రజల విద్యుత్ కష్టాలను పట్టించుకోలేదని, కనీసం ఒక్క విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని ఆ నాయకులు చేయలేదన్నారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉండబట్టే అభివృద్ధి, సంక్షేమ అమలు జరిగేలా ప్రతిక్షణం పని చేస్తున్నట్లు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గానికి వచ్చే వలస నాయకులకు ప్రజల కష్టాలు, అభివృద్ధి సంక్షేమం అవసరం లేదన్నారు. వైసీపీ విధానం రఫా రఫా మాత్రమేనన్నారు. ఆ పార్టీలో ఉన్నవారు కూడా రౌడీయిజం, గుండాయిజం, కాటా తూకంలో తేడా, బుకెదారులేనన్నారు. వార్డులో 40 ఓట్లు కూడా రాని వైసీపీకి చెందిన కార్యకర్త కూడా అభివృద్ధి, సంక్షేమం చేసే కూటమి నాయకులను చెప్పుతో కొడతానని పలకడం జ్ఞానం లేకపోవడమే అన్నారు. విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుయే అని అన్నారు. 1999 నందు చంద్రబాబు తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణల వలనే 16 శాతానికి ఉన్న విద్యుత్ నష్టాలు 5 శాతానికి తగ్గాయన్నారు. నాడు చంద్రబాబునాయుడు తీసుకున్న విద్యుత్తు సంస్కరణలను, నేడు దేశమంతా ఆచరణలో ఉన్నాయని తెలిపారు. 2014–19 నందు విద్యుత్ వినియోగం ఓల్టేజ్ తగ్గించేందుకు ఇంటింటికి ఎల్ఈడి బల్బులు, ఫ్యాన్లు సబ్సిడీపై ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

# పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు పునరంకితం కావాలి : బడేటి



ఏలూరు (చైతన్యరథం): ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం కోసం తన ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతిఒక్కరూ పునరంకితులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం ఏలూరు వసంత మహల్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఆర్యవైశ్య ప్రముఖులతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ తెలుగువారందరికీ ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు చేసిన పోరాటం భాషాప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావానికి జీవపోసిందని గుర్తుచేశారు. అటువంటి మహనీయుని త్యాగాలను స్మరించుకుంటూనే, ఆయన ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే చంటి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, మాజీ కార్పొరేటర్ గూడవల్లి శ్రీనివాస్, ఆర్యవైశ్య ప్రముఖులు చలువాది శివకృష్ణ బ్రహ్మయ్య, మద్దుల పవన్ కుమార్, తవ్వా అరుణకుమారి పాల్గొన్నారు.

# ఆపదలో ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్ : చింతమనేని ప్రభాకర్

**● మంజూరైన చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా అందజేసిన దెందులూరు ఎమ్మెల్యే**



దెందులూరు (చైతన్యరథం): ఆపదలో ఆపన్న హస్తం అందిస్తూ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని పలువురు బాధితులకు స్వయంగా వారింటి వద్దకే వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్వయంగా అందజేస్తున్నారు. సీఎంఆర్ఎఫ్ నిధులు పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని, పేదల పాలిట సీఎంఆర్ఎఫ్ ఆరోగ్య సంజీవనగా మారుతుందన్నారు. ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు విడుదలైన నేపథ్యంలో బాధితులైన పెదవేగి మండలం పెదకడిమి గ్రామంలో కూచిపూడి గ్రామానికి చెందిన కనకతాయారుకిరూ.50,227, ఉండవల్లి. సీతారావమ్మకి రూ.80000, దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో ఏరిపాక కృష్ణాకి రూ.42465 ల సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేయించిన చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా ఇంటికి వెళ్లి అందజేశారు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్...

**పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి**

దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో పర్యటించిన ఆయన... గ్రామ రహదారుల్లో చెత్త పేరుకుపోయి ఉండటం చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చెత్త సేకరణ పటిష్టంగా అమలు చేయాలని ఇప్పటికే పలుమార్లు ఆదేశించడం జరిగినా... కూడా కొన్ని గ్రామాల్లో స్థానిక కూటమి నాయకులు, సంబంధిత అధికారులు సిబ్బంది ఉదాసీనత వ్యవహరిస్తున్నారని, గ్రామాల పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యం పట్ల ఎవరైనా అలసత్వం ప్రదర్శిస్తే ఇకపై ఉపేక్షించబోమని హెచ్చరించారు. గ్రామాల్లో చెత్త తొలగింపును చిత్తశుద్ధితో అమలు చేయాలని, తడి చెత్త, పొడి చెత్తను కూడా వేరుచేసి సేకరించాలన్నారు. ఈ అంశంపై గ్రామాల్లో ప్రజలకు సైతం విస్తృతంగా అవగాహన కార్యక్రమం నిర్వహించాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్థానిక కూటమి నాయకులకు, సిబ్బందికి సూచించారు.

# ఎవరైనా తప్పు చేస్తే చర్యలు తీసుకోండి

**●జీవకారుణ్యం స్థలానికి ఫెన్సింగ్ వేయాలని అధికారులకు సూచన**

**●ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదేశాలు**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): దేవాదాయ ధర్మాదాయ స్థలాలు, ఆధ్యాత్మిక స్థలాల్లో ఎవరైనా ఆయా ధార్మిక సంస్థల ఆచార వ్యవహారాలకు వ్యతిరేకంగా, ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హెచ్చరించారు. స్థానిక ఏవి అప్పారావు రోడ్డులో ఉన్న గౌతమి జీవ కారుణ్య సంఘానికి చెందిన స్థలంలో ప్రయివేటు వ్యక్తులు కల్లు విక్రయాలు చేస్తున్నారని తెలియడంతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెంటనే స్పందించి జీవ కారుణ్య సంఘం చైర్మన్ వర్రే శ్రీనివాసరావుతో కలిసి సదరు స్థలాన్ని సందర్శించారు. ఆ స్థలంలో గత వైకాపా పాలనలో జీవ కారుణ్య సంఘం డైరెక్టర్ గా పని చేసిన చొల్లంగి ఏడుకొండలు ఇద్దరు మహిళలతో కల్లు విక్రయాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గుర్తించారు. ఆ కల్లు విక్రయాలు వెంటనే నిలిపివేయించాలని అధికారులను ఆయన ఆదేశించారు. దేవదాయ భూముల్లో ఇటువంటి విక్రయాలు చేయడం తప్పని, వెంటనే ఖాళీ చేయాలని సూచించారు. సదరు స్థలం చుట్టూ వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని జీవ కారుణ్య సంఘం ఈవో ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదేశించారు. ఎవరైనా సరే ఇక్కడ కల్లు అమ్మినా... లేకపోతే మద్యం సేవించిన, మరే ఇతర అసాంఘిక కార్యకలాపాలు చేసిన తక్షణం చర్యలు తీసుకోవాలని లా అండ్ ఆర్డర్ డిపార్ట్మెంట్ వారికి కూడా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కాకినాడలో విస్తృత స్థాయి ప్రజా పిర్యాదుల స్వీకరణ

**● హాజరైన సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**



కాకినాడ (చైతన్యరథం): నగరపాలకసంస్థ అధికారుల సమన్వయంతో ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించాలనే లక్ష్యంతో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పిర్యాదుల స్వీకరణ కార్యక్రమం విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఎస్.వి.వి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు స్వయంగా పాల్గొని, పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 70 మంది అర్జీదారులు తమ సమస్యలను ఎమ్మెల్యే సమక్షంలో ఇన్‌ఛార్జ్ కమిషనర్‌కు తెలియజేశారు. ప్రతి పిర్యాదుపై సంబంధిత శాఖాధికారులతో తక్షణమే సమీక్ష నిర్వహించి, సమస్యల మూలకారణాలను గుర్తించి శాఖల మధ్య సమన్వయంతో పరిష్కారం సాధించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రజలకు చేరువయ్యే పరిపాలన విధానమే నిజమైన పాలనకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. సందర్భంగా సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ... ప్రజా పాలనలో జవాబుదారీతనం, పారదర్శకత పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని, సమస్యల పరిష్కారం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యతాయుత పరిపాలనకు ఈ కార్యక్రమం దిశానిర్దేశం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్, ఎస్ఈపీ వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, డీసీపీ కృష్ణారావు, టీపీఆర్‌వో శైలజ, ఈఈ కనకరావు, ఏసీపీ శ్రీధర్, విద్యుత్ శాఖ ఈఈ, హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి వేంకట కవుల విగ్రహాలు ఆవిష్కరణ



కడియం (చైతన్యరథం): తెలుగుకు వెలుగు తెచ్చిన స్ఫూర్తిదాతలు తిరుపతి వేంకట కవులు, దువ్వూరి సుబ్బమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మండలి బుద్ధ ప్రసాద్ ఈ కార్యక్రమానికి హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు. దువ్వూరి రాజ్యలక్ష్మి, హాస్యబ్రహ్మ శంకరనారాయణ, అవధానులు ధూళిపాళ్ల మహదేవ మణి, తాతా సందీప్ శర్మ, ఆకెళ్ల బాలభాను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాయకులను తయారుచేసే కర్మాగారం టీడీపీ

◆ పార్టీ నాయకులతో ముఖాముఖి నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా



గుంటూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి పునాదిగా నిలుస్తూ, నైతిక విలువలు, క్రమశిక్షణ కలిగిన నాయకులను తయారుచేసే కర్మాగారంలా పనిచేస్తోందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో 23వ, 28వ డివిజన్ల తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజల్లో నిజాలతో తిప్పికొట్టాలని సూచించారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు కల్పించే బాధ్యతను తామే తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళి, వివరించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. అలాగే, నియోజకవర్గంలోని స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతోందని, ప్రతి కార్యకర్తే పార్టీ బలమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ల మేళం సైదయ్య, తన్నీరు కృష్ణ,లామ్ వర్ధన్, ఏపీ యాదవ్ మరియు పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం

◆ ఈ నెల 22న వినుకొండలో మెగా జాబ్ మేళా




వినుకొండ (చైతన్యరథం): నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో వినుకొండలో భారీ మెగా జాబ్ మేళా ఈ నెల డిసెంబర్ 22వ తేదిన వినుకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ. ఆంజనేయులు ఒక ప్రకటనలో ప్రకటించారు. ఈ జాబ్ మేళాకు 35కు పైగా ప్రముఖ కంపెనీలు హాజరు కానున్నాయని, అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనికోరారు. https://forms.gle/mv3owsZtSizQKzNp6 లింకు ద్వారా నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకుని నేరుగా హాజరు కావొచ్చునని జీవీ ఆంజనేయులు తెలిపారు.

## దేశ ఐక్యత కోసం తన సర్వస్వాన్ని ధారపోసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్

◆ నివాళులర్పించిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): సర్దార్ పటేల్ కేవలం ఒక వ్యక్తి కాదు, ఆయన ఒక సిద్ధాంతం అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని పురస్కరించుకొని గొల్లపూడి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సంర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. మహాత్మాగాంధీ నేతృత్వంలోని ఎన్నో ఉద్యమాలకు వెన్నెముకగా నిలిచారని, అందుకే గాంధీజీ ఆయనకు ప్రేమతో "సర్దార్" అనే బిరుదు ఇచ్చారు" అని దేవినేని ఉమ అన్నారు. దేశానికి ఎనలేని సేవలను అందించి ఉక్కు మనిషి అనిపించుకు న్నారని, అనేక సంస్థానాలను దేశంలో విలీనం చేసి దేశాన్ని ఏకం చేశారని అన్నారు. దేశానికి తొలి ఉపప్రధానిగా చేయడమే కాకుండా దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న వ్యక్తి అని, దేశ ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన మహానాయకుడని ఆయన సేవలను గుర్తించి ఆయనకు భారతరత్న ఇవ్వడానికి కాంగ్రెస్ కు 41 ఏళ్ల సమయం పట్టిందని, కానీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అతిపెద్దదైన 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' నిర్మించి పటేల్‌కు అసలైన గౌరవాన్ని అందించారన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## నెరవేరిన పవన్ మాట... విద్యార్థులకు ఆనందమే ప్రతిపూట

◆ పదిరోజుల్లోనే రూ.25 లక్షల సొంత నిధులతో కంప్యూటర్లు అందజేసిన ఉపముఖ్యమంత్రి

◆ వాటిని విద్యార్థులకు అందజేసిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పీటీఎం) సాక్షిగా విద్యార్థులకిచ్చిన మాటను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిలబెట్టుకున్నారని, కేవలం పదిరోజుల్లో రూ.25 లక్షల సొంత నిధులతో 25 కంప్యూటర్లు, రివాల్వింగ్ ఛైర్స్, పుస్తకాలు, వాటిని పెట్టుకోవడానికి రాక్‌లు అందించి విద్యార్థులకు ప్రతి పూటా ఆనందాన్ని అందించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన స్థానిక శారదా జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంపించిన కంప్యూటర్లు, ఛైర్స్, పుస్తకాల్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఎం.వీ.కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లాతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఉన్నత స్థానానికి ఎదగాలనే లక్ష్యంతో చదవాలని, అబ్దుల్ కలాం, అంబేద్కర్ వంటి గొప్ప వ్యక్తులతో పాటు, ఐఏఎస్ కృష్ణతేజ, కలెక్టర్ కృతికా శుక్లా వంటివారిని ఆదర్శంగా తీసుకొని తల్లిదండ్రులకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. అమ్మానాన్న ఆస్తులు లేకపోయినా, సరిగా తిండి తినకున్నా మీ చదువులకోసం తపన పడుతుంటారనే నిజాన్ని ప్రతి విద్యార్థి గుర్తించాలన్నారు. పవన్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుందని ప్రత్తిపాటి తెలిపారు.

## ఏపీ గిరిజన ప్రాంతాల్లో హోమ్‌స్టేల అభివృద్ధికి నిధులు విడుదల కాలేదు

◆కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ వెల్లడి

◆హోమ్ స్టేల అభివృద్ధి పై పర్యాటక శాఖ మంత్రిత్వ శాఖను ప్రశ్నించిన ఎంపీ కేశినేని శివనాథ్



ఢిల్లీ/ విజయవాడ (చైతన్యరథం): దేశవ్యాప్తంగా "గిరిజన ప్రాంతాల్లో హోమ్‌స్టేల అభివృద్ధి" పథకం కింద 17 రాష్ట్రాలు ,కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి హోమ్‌స్టేల అభివృద్ధి కోసం ప్రతిపాదనలు అందాయి. వాటిలో ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మిజోరాం, ఉత్తరాఖండ్ మరియు లడఖ్ నుంచి వచ్చిన మొత్తం 5 ప్రతిపాదనలకు రూ.17.52 కోట్ల వ్యయంతో ఆమోదం లభించినప్పటికి నిధులు మాత్రం విడుదల కాలేదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ వెల్లడించారు. లోక్ సభలో సోమవారం ఎంపీ కేశినేని శివనాథ్ హోమ్‌స్టేల అభివృద్ధిపై కేంద్ర పర్యాటక శాఖ మంత్రిత్వ శాఖను ప్రశ్నించగా, ఆ శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ లిఖిత పూర్వకంగా బదులిచ్చారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకాన్ని ప్రధానమంత్రి జనజాతీయ ఉన్నత గ్రామ అభియాన్ కింద, స్వదేశ్ దర్శన్ పథకానికి అనుబంధ పథకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో పర్యాటక అవకాశాలను పెంపొందించి, గిరిజన కుటుంబాలకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ "గిరిజన ప్రాంతాల్లో హోమ్‌స్టేల అభివృద్ధి" పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పథకం కింద గ్రామ సముదాయ అవసరాలకు రూ.5 లక్షల వరకు, పత్రి కుటుంబానికి రెండు కొత్త గదుల నిర్మాణానికి రూ.5 లక్షల వరకు, గదుల పునరుద్ధరణకు రూ.3 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని స్పష్టం చేశారు. అయితే, ఈ పథకం కింద ఇప్పటివరకు ఏ రాష్ట్రానికి కూడా నిధులు విడుదల కాలేదని, అందువల్ల ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర స్థాయిలో గానీ, జిల్లా స్థాయిలో గానీ నిధుల వినియోగం జరగలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. జిల్లా వారీగా హోమ్‌స్టేల సంఖ్య లేదా నిధుల కేటాయింపు వివరాలు ఇంకా ప్రకటించలేదని పేర్కొన్నారు.

## మొండితోక..! అసత్య ప్రచారాలు మానుకో

◆ వైసీపీ నేతను హెచ్చరించిన నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు



నందిగామ (చైతన్యరథం): నందిగామ మాజీ శాసనసభ్యులు మొండితోక జగన్మోహన్‌రావు కూటమి ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై, నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యపై పదేపదే చేస్తున్న అమర్యాదకరమైన వ్యాఖ్యలను టీడీపీ ఎస్సీ సెల్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో నేతలు మాట్లాడుతూ... ఇటీవల నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పత్రికా ప్రకటన ద్వారా లేవనెత్తిన ప్రతి ఆరోపణకు సవివరమైన జవాబు చెప్పినా, మొండితోక కొన్ని గంటల్లోనే అవే విషయాలతో తిరిగి మీడియా ముందుకు రావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మొండితోక జగన్మోహన్‌రావు ప్రకటన చూస్తుంటే... 'అన్ని నేనే చేశాను, కానీ క్రెడిట్ సౌమ్యకి వస్తుంది' అని యాగి చేసే చిన్నపిల్లల 'పిల్ల చేష్టల' మాదిరిగా ఉందన్నారు. అబద్ధాలతో ప్రజలను భ్రమింపజేయలేరని, కేంద్రీయ విద్యాలయం, వంద పడకల ఆసుపత్రి, శివాలయం వంటి పనులకు సంబంధించి ఐఏఎస్ అధికారులను సాక్ష్యం అడిగి నిజాలు తెలుసుకోవాలన్నారు. మీ ఐదేళ్ల పాలనలో నియోజకవర్గంలో అభివృద్ధికి ఆస్కారం లేకుండా పోయింది. మాయ మాటలతో ప్రజల్ని దోచుకున్న వైసీపీ నాయకులు ఇప్పుడు నీతులు చెప్పడం దారుణమన్నారు.

**అర్హత లేని విమర్శలు మానుకోండి!**

పీపీపీ విధానం ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధికి దోహదపడుతుంటే, ఆ విధానాన్ని మీరు తప్పు పట్టడం కేవలం అభివృద్ధిని అడ్డుకోవడానికి మాత్రమే కాదా? మీ పాలనలో రైతులకు, ఇసుక, గ్రావెల్ తవ్వకాల విషయంలో జరిగిన అన్యాయం అంతా ఇంతా కాదు. ఆ విషయాల గురించి కనీసం ప్రశ్నించే అర్హత కూడా మీకు లేదు. దళితులపై దాడులు జరిగినప్పుడు, వారి పథకాలను నిలిపివేసినప్పుడు ఎప్పుడైనా మీరు ప్రశ్నించారా? కంచికచర్లలో దళిత విద్యార్థిపై దాడి జరిగినప్పుడు దాడి చేసిన వారికి మీరు కొమ్ము కాసిన విషయం ప్రజలు చూడలేదా? మొండితోక సోదరుల దుర్మార్గపు పాలన నుండి ప్రజలు విముక్తి చెందారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని వ్యవహరించండి. రాజకీయ వేదికపై ఎదురైన సవాళ్లకు రాజకీయంగా జవాబు ఇవ్వలేక, తంగిరాల సౌమ్యపై వ్యక్తిగత విమర్శలకు దిగడం, మహిళలను అమర్యాదకరమైన పదజాలంతో దూషించడం అత్యంత హేయమైన చర్య. ఇది మీ సంస్కారాన్ని, నిస్సత్తువను తెలియజేస్తుంది. మొండితోక జగన్మోహన్ రావు... ఈ ధోరణిని తక్షణమే మానుకోండి. మీ ఇంట్లో కూడా మహిళలు ఉన్నారు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. మీరు ఇదే దిగజారుడు విధానాన్ని కొనసాగిస్తే, అదే స్థాయిలో, అదే పద్ధతిలో తిరిగి విమర్శించాల్సి వస్తుందని టీడీపీ ఎస్సీ సెల్ తరపున తీవ్రంగా హెచ్చరిస్తున్నామని తెలియజేశారు.

# జాతీయ రహదారుల ఆధునికీకరణకు ఆద్యులు వాజ్‌పేయ్

**● నెల్లూరులో మాజీ ప్రధాని ఏబీ వాజ్‌పేయ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి**



నెల్లూరు (చైతన్యరథం): జాతీయ రహదారుల ఆధునికీకరణకు ఆద్యులు ఏబీ వాజ్‌పేయ్ అని, ప్రజా సమస్యలపై పోరాటమే పరమావిధిగా వ్యక్తిగత విమర్శలకు దూరంగా నిలిచిన ఆదర్శప్రాయ నాయకుడు, హుందాతనంతో ప్రత్యర్థి పార్టీల నేతలతోనూ ప్రత్యేకంగా గౌరవించబడిన గొప్ప నేత వాజ్ పేయ్‌అని సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం నెల్లూరులోని హరనాథపురం సెంటరులో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ విగ్రహ ఆవిష్కరణలో ఆయన పాల్గొన్ని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్యేలు కావ్యా కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ... "వాజ్ పేయ్ గారి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను. 2000 సంవత్సరానికి ముందు మద్రాసుకు వెళ్లాలంటే నాలుగు గంటలకు పైగా సమయం పట్టేది. ప్రధానిగా వాజ్ పేయ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత స్వర్ణచతుర్భుజి కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారుల రూపు మార్చారు. అప్పట్లో హైవేల నిర్మాణానికి రూ.50 వేల కోట్లు కేటాయించడం ఒక సంచలనం. వాజ్ పేయ్ మార్గంలోనే ఎన్డీఏ ప్రభుత్వం పయనిస్తోంది... ప్రస్తుతం కేంద్ర రోడ్డు ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రూ.50 లక్షల కోట్లు కేటాయించారు. జాతీయ రహదారుల ఆధునికీకరణకు పునాదులు వేసిన ఘనత వాజ్ పేయికే దక్కుతుంది. నెల్లూరు నుంచి విజయవాడకు 3 గంటల్లో చేరుకుంటున్నామంటే ఆయన పుణ్యమే... నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ప్రధానులుగా వ్యవహరించిన సమయంలో ప్రతిపక్ష పాత్ర పోషించారు. మొరార్జీ దేశాయ్ ప్రభుత్వంలో కేంద్రమంత్రిగా వ్యవహరించారు. వ్యక్తిగతంగా ఎవరినీ విమర్శించని నాయకుడిగా గుర్తింపు పొందిన వాజ్ పేయ్... పార్లమెంటులో మాత్రం ప్రజా సమస్యలపై తీవ్రస్థాయిలో గళమెత్తేవారు. రాజకీయాలకు అతీతంగా అందరి అభిమానం చూరగొన్న నాయకుడిగా, దార్శనికుడిగా గుర్తింపు పొందిన మార్గదర్శకుడైన నాయకుడు. నేను ఉమ్మడి ఏపీ క్రీడల శాఖ మంత్రిగా వ్యవహరించిన సమయంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఆఫ్రో ఏషియన్ గేమ్స్ కార్యక్రమానికి ప్రధానమంత్రి హోదాలో వచ్చినప్పుడు వాజ్ పేయ్‌ని కలిశాను. ఆ కార్యక్రమం నాకు జీవితాంతం గుర్తుండిపోతుంది." అని సోమిరెడ్డి వ్యాఖ్యానించారు.

# ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తల ఆసక్తి

**●800 కోట్ల పెట్టుబడితో ఫిబ్రవరిలో శంఖుస్థాపనకు సన్నాహాలు**

**●ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల స్థాపనతో కోవూరు నియోజకవర్గ నిరుద్యోగ సమస్యకు పరిష్కారం**

**●వెల్లడించిన నియోజకవర్గ టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**



కొవూరు (చైతన్యరథం): మనిషి మరణించాక చేసే కర్మ కృతువులు ఆత్మీయత, అనుబంధాలకు నిదర్శనం అన్నారు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. బుచ్చిరెడ్డి పాళెం పట్టణం 12 వ వార్డులో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి కైలాస భూమికి అనుసంధానంగా కర్మ కాండలు నిర్వహించే భవన నిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో శిథిలావస్థకు చేరిన కర్మ కృతువులు నిర్వహించే భవనం స్థానంలో నూతన భవన నిర్మాణానికి ఆయన 25 లక్షలు ఎంపి లాడ్స్ నిధులు కేటాయించారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... కర్మ కృతువులు లాంటి అత్యవసర పనుల కోసం ఎంపి లాడ్స్ నిధులు అందచేయడం చాలా సంతోషంగా వుందన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితో కలిసి బుచ్చిరెడ్డి పాళెం పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బుచ్చి పట్టణ మెయిన్ రోడ్డు నిర్మాణానికి 8.5 కోట్లు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని రూ.800 కోట్ల పెట్టుబడితో రెండు మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్ ఫిబ్రవరిలో శంఖుస్థాపన చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని అభినందిస్తూ 2 వేల 700 ఎకరాలున్న ఇఫ్కో సెజ్‌లో పారిశ్రామిక అభివృద్ధి గురించి రాష్ట కేబినెట్‌లో చర్చ జరిగిన విషయాన్ని ఎంపి వేమిరెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల స్థాపనతో కోవూరు నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అభిస్తాయనన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చొరవను ఎంపీ వేమిరెడ్డి ప్రశంసించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితోనే కోవూరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ...** ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామాలలో పర్యటిస్తున్నప్పుడు తాను గుర్తించిన ప్రధాన సమస్యల్లో స్మశాన వాటికల సమస్య ఒకటన్నారు. కోవూరు నియోజకవర్గంలో చాలా గ్రామాలలో ఇప్పటికి స్మశాన వాటికలు లేవని, కొన్ని చోట్ల కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాక చాలా గ్రామాలలో స్మశాన వాటికలకు స్థల కేటాయింపులు ఎంపి వేమిరెడ సహకారంతో సి.ఎస్.ఆర్ మరియు ఎంపి లాడ్స్ నిధులతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక బుచ్చి పట్టణంలో జరిగిన రోడ్లు, డ్రైన్లు తదితర అభివృద్ధి పనుల గురించి వివరించారు. బుచ్చి పట్టణంలోని ఇస్కపాళెం రోడ్డు మరియు మంగలి కట్ట ప్రాంతాలలోని స్మశాన వాటికలలో కాంపౌండ్ వాల్స్ తదితర మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. గాంధీనగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న కర్మ కృతువుల భవన నిర్మాణం త్వరతగతిన పూర్తి చేయాలని కోరారు.

# పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి శ్రీకారం

కావలి (చైతన్యరథం): కావలి మండలంలోని మన్నంగిదిన్నె గ్రామ పంచాయతీ భవనానికి, సీసీ రోడ్ల నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తాందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయకత్వంలో కావలి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. మండలంలోని గీత కార్మికులకు ఎమ్మెల్యే ఐడెంటిటీ కార్డులను పంపిణీ చేశారు.



# రాష్ట్ర సాధనలో పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

**●చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య**



చీరాల (చైతన్యరథం): తెలుగు ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు, ప్రత్యేక రాష్ట్రం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా, వేటపాలెం నందు ఆయన విగ్రహానికి శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలుగు ప్రజలందరికీ ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే ఏకైక ధృఢ నిశ్చయంతో పొట్టి శ్రీరాములు సుదీర్ఘ పోరాటం చేశారని కొనియాడారు. "పొట్టి శ్రీరాములు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన త్యాగం మనందరిలో దేశభక్తిని, నిస్వార్థ సేవను నింపాలని. ఆయన కేవలం ఆంధ్ర రాష్ట్రం కోసం మాత్రమే పోరాడలేదని, దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు తన ఆత్మార్పణతోనే నాంది పలికారన్నారు. భారతదేశ చరిత్రలోనే ఒక భాషా సమూహం కోసం ప్రాణత్యాగం చేసిన మొట్టమొదటి వ్యక్తి పొట్టి శ్రీరాములు," అని తెలిపారు. శ్రీరాములు దీక్ష మరియు త్యాగ ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి, తెలుగు మాట్లాడే ప్రజల కోసం మొట్టమొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చిందని గుర్తు చేశారు. ఈ చారిత్రక ఘట్టం దేశంలోని ఇతర భాషా సమూహాలకూ స్ఫూర్తినిచ్చి, భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్విభజనకు దారి తీసిందని ఆయన పేర్కొన్నారు. తెలుగు భాష, సంస్కృతి, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటానికి పొట్టి శ్రీరాములు చేసిన ఈ మహోన్నత త్యాగాన్ని ఎన్నటికీ మర్చిపోకూడదని ఎమ్మెల్యే కొండయ్య పిలుపునిచ్చారు. వారి ఆశయాలకు అనుగుణంగా, మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు, అధికారులు, పలు ప్రజా సంఘాల ప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరజీవికి తమ నివాళులు అర్పించారు.

# మంగళగిరిలో రంగురాళ్ల చోరి కలకలం

**●విలువైన ముడి రంగురాళ్లను దోచుకున్న దోపిడి దొంగలు**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరికి చెందిన నాగరాజు యర్రపాలెం ఇండ్రస్ట్రీయల్ ఏరియాలో రంగు రాళ్లను సాన బెట్టే పరిశ్రమను నిర్వహిస్తున్నారు. విలువైన ముడి రంగురాళ్లను తీసుకొచ్చి వాటికి పాలిష్ పడతారు. అనంతరం వాటిని బంగారు షాపులకు విక్రయిస్తుంటారు. ముడి రాళ్లను పాలిష్ చేసే ఫ్యాక్టరీలోకి రాత్రి పదిహేను మంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చారు. మూడు కార్లలో వచ్చిన వ్యక్తులు ఫ్యాక్టరీలోకి చొరబడ్డారు. ఫ్యాక్టరీ వాచ్ మెన్ ను అతని భార్యను కత్తులతో బెదిరించారు. వారి వద్ద కాపాలాగా ఐదుగురు వ్యక్తులు ఉండగా మరొకి ఐదుగురు ఫ్యాక్టరీ షట్టర్ తాళం పగులగొట్టి లోపలికి వెళ్లారు. పాలిష్ చేసిన ఏ గ్రేడ్ రాళ్లను మూడు సంచుల్లో సర్దుకున్నారు. మరొక ఐదుగురు కాపాలా ఉండగా మూడు సంచులను కార్‌లో పెట్టుకొని అక్కడ నుండి వెళ్లిపోయారు. ఆ తర్వాత మిగిలిన పది మంది కూడా అక్కడ నుండి ఉడాయించారు. వాచ్ మెన్ కొడుకుపై కూడా దాడి చేశారు. ఈ చోరి స్థానికంగా కలకలం రేపింది. అర్ధరాత్రి పన్నెండు గంటల సయమంలో ఫ్యాక్టరీలోకి వచ్చిన దొంగలు దాదాపు మూడు గంటల పాటు ఫ్యాక్టరీలోనే ఉన్నారు. ఫ్యాక్టరీ యజమాని నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు చేస్తున్నారు. సిసి కెమెరా విజువల్స్ లో గుర్తు తెలియని వ్యక్తులు ఫ్యాక్టరీలోకి ప్రవేశించినట్లు రికార్డు అయ్యాయి. అయితే తెలిసిన వ్యక్తులే చోరికి పాల్పడి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. అయితే రాజధాని పక్కనే ఉన్న ఫ్యాక్టరీలోకి అర్ధరాత్రి పదిహేను మంది ప్రవేశించి చోరికి పాల్పడటం కలకలం రేపుతోంది. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. దర్యాప్తు కొనసాగుతోంది.

# పొట్టి శ్రీరాములకు ఇంటూరి నివాళి



కందుకూరు (చైతన్యరథం): నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణంలోని వెంకటనారాయణ బజార్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు దేశంలో మొట్టమొదటిసారిగా బీజం వేసిన ఏకైక దార్శనికుడు పొట్టి శ్రీరాములని ఎమ్మెల్యే కొనియాడారు.. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల పేరుతో వైసీపీ రాద్ధాంతం

## ●మండిపడ్డ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటి (చైతన్యరథం): కోటి సంతకాల పేరుతో వైసీపీ అనవసరంగా రాద్ధాంతం చేస్తోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విమర్శించారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలోని క్యాంపు కార్యాలయంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ వైసీపీ నేతలు అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ఆయన ప్రశ్నించారు. వైసీపీ నేతలు గవర్నర్ను కలిసే బదులు రాబోయే శీతాకాల అసెంబ్లీ సమావేశాలకు అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలన్నారు. ప్రజలు ఓట్లేసి గెలిపించినప్పుడు అసెంబ్లీకి వెళ్లి మాట్లాడే హక్కు ఉంటుందనే విషయాన్ని వైసీపీ ఎమ్మెల్యేలు గుర్తించాలని ఆయన హితవు పలికారు. ఏదైనా సరే అసెంబ్లీ సాక్షిగా తేల్చుకోవాలని సూచించారు.

# పొట్టి శ్రీరాములకు మంత్రి టీజీ భరత్ పాలాభిషేకం



కర్నూలు (చైతన్యరథం): అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా చిన్న అమ్మవారి శాల వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి మంత్రి టీజీ భరత్ పాలాభిషేకం చేశారు. ఆపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు త్యాగం వల్లే ఆనాడు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడటానికి పొట్టి శ్రీరాములే కారణమని తెలిపారు. పొట్టి శ్రీరాములు ఒక కులానికి చెందిన వ్యక్తి కాదని.. ప్రజలందరి వ్యక్తి అని అన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధిస్తామని పొట్టి శ్రీరాములు నిరూపించారని చెప్పారు. అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతి వనం నిర్మాణానికి కూటమి ప్రభుత్వం 6.8 ఎకరాలు కేటాయించిందన్నారు. స్మృతివనం శంకుస్థాపన రోజు మొదటి దాతగా 1 కోటి రూపాయలు తమ టీజీవీ సంస్థల నుండి విరాళం ఇచ్చినట్లు వెల్లడించారు. కర్నూలులో పొట్టి శ్రీరాములు విగ్రహం ఉన్న కూడలిలో అవసరమైన అభివృద్ధి పనులు చేస్తామని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతి కార్యక్రమాలు చిన్న అమ్మవారి శాల వద్ద ఉన్న ఆయన విగ్రహం వద్దనే నిర్వహిస్తామని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

# సమస్యలను పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చిన బిల్వంపల్లి గ్రామ ప్రజలు



ధర్మవరం (చైతన్యరథం): ధర్మవరం రూరల్ మండల పరిధిలోని బిల్వంపల్లి గ్రామానికి చెందిన బాల ఓబులేసు, బాల నరసింహులు పిలుపు మేరకు వారింట జరిగిన కేశఖండన కార్యక్రమానికి ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. బాలా ఓబులేసు కుటుంబ సభ్యులు పరిటాల శ్రీరామ్‌కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిల్వంపల్లి గ్రామ ప్రజలు గ్రామంలోని పలు సమస్యలను పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. పెన్షన్లు తొలగించారని కొత్త పింఛన్లు ఇవ్వాలని వారు పరిటాల శ్రీరామ్‌ను కోరారు. త్వరలోనే కొత్త పింఛన్లు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. గ్రామంలో కడుతున్న రచ్చ కట్ట పనులకు అడ్డంకులు సృష్టిస్తున్నారని, వెంటనే పనులు జరిగేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని పరిటాల శ్రీరామ్ ను గ్రామ ప్రజలు కోరారు.. రోడ్లు బురద మయంగా ఉండడంతో అక్కడున్న ప్రజలను ఆరా తీయగా నీరు వెళ్లడానికి దారి లేదని అన్నారు. వెంటనే వారితో చర్చిస్తూ ఈ నీటిని పక్కనే ఉన్న బావిలోకి వెళ్లేలా చూడాలని అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మహేష్ చౌదరి, గొట్లూరు శ్రీనివాసులు, మేకల రామాంజనేయులు, విజయ సారధి, ఏలుకుంట్ల రమణ, బిల్వంపల్లి బాబు, రవి, ముచ్చురామి కిష్ట, బాలా ధనుష్ , నేలకోట రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

**తెలుగువారి సేవలో తరిస్తూ... తెలుగునేలకు ఖండాంతర ఖ్యాతిని తేవడం తెలుగుదేశం సిద్ధాంతం**

# అంగన్వాడీల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను

- అంగన్వాడీలకు సెల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- 3మండలాల్లోని 187 మందికి సెల్ ఫోన్లు అందజేసిన ఎమ్మెల్యే
- 16 మంది మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా ఉన్నతీకరణ ధ్రువీకరణ పత్రాలు పంపిణీ

రాప్తాడు (చైతన్యరథం): అంగన్వాడీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు, సూపర్వైజర్లకు సెల్ ఫోన్లు అందజేశారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడీలు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ పరిధిలోని 179 మంది అంగన్వాడీలకు, 8మంది సూపర్వైజర్లకు సెల్ ఫోన్లు అందజేశారు. ఇదే కార్యక్రమంలో 15మంది గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. అలాగే బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు. అలాగే 16 మంది అంగన్వాడీ మినీ వర్కర్స్ కు మెయిన్ వర్కర్స్ గా ఉన్నతీకరణ అనుమతులు రాగా వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు కొన్ని సమస్యలపై ఎమ్మెల్యే సునీతకు వినతి పత్రం అందజేసారు. అంగన్వాడి టీచర్లకు ప్రస్తుతం 11వేల 5వందల రూపాయలు జీతం ఇస్తున్నారని.. పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. అలాగే తమకు మిగిలిన మహిళలతో సమానంగా ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. ప్రస్తుతం అంగన్వాడి వర్కర్లకు ఇచ్చిన సెల్ ఫోన్ లో కేవలం శాఖపరమైన యాప్స్ మాత్రమే కాకుండా అన్ని యాప్స్ ఓపెన్ అయ్యేవిధంగా చూడాలన్నారు. వీటిన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీ వ్యవస్థ మరింత మెరుగ్గా పని చేసేందుకు ఈ సెల్ ఫోన్లు అందజేసినట్టు చెప్పారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలను అందించడం, పిల్లల పోషణ, బరువు, ఎత్తు కొలతలు వంటి వాటిని నమోదు చేయడంతో పాటు ప్రతి రోజూ బాల సంజీవని, పోషణ్ ట్రాకర్, మాతృవందన యోజన.దితర యాప్‌ల ఆధారంగా సౌకర్యవంతంగా విధులు నిర్వర్తించాలానే ఆలోచనతో వీటిని అందజేస్తున్నట్టు చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో అంగన్వాడీలతో పాటు ఉద్యోగులు ఎవరూ ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం పని చేసిందన్నారు. అప్పట్లో4వేల 500రూపాయలు ఉన్న వేతనాన్ని 11వేల 5వందలకు పెంచింది.. ముఖ్యమంత్రి చంద్రబాబేనని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక న్యాయమైన డిమాండ్ల కోసం ధర్నాలు చేస్తే.. వారిపై ఉక్కుపాదం మోపాలని చూశారన్నారు. కనీసం వారు టెంట్లు వేసుకునేందుకు అవకాశం లేకుండా తాగునీరు కూడా లేకుండా చేశారన్నారు.



ఆ సమయంలో అంగన్వాడీలు భిక్షాటన చేసిన విషయాన్ని కూడా నేను మర్చిపోలేదన్నారు. మీకు ఆ రోజు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రస్తుతం మీ సమస్యల్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామి ఇచ్చారు. గ్రామాల్లో బాల్య వివాహాల జరగకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కన్నబిడ్డల కంటే ఎక్కువగా మీరు పిల్లల్ని చూసుకుంటున్నారని.. అయితే వారికి అందించే ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అంతకముందు రాప్తాడు మండలంలోని 9పాఠశాలల విద్యార్థులకు ఎస్.ఎస్.సి యుటిఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేశారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ద్వారా మొత్తం 377 మంది పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు యుటిఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేశారు. పదవ తరగతి పరీక్షల చక్కటి ప్రణాళిక ముందుకెళ్లాలని... ఉపాధ్యాయులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.

# శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలకై టీటీడీ వినూత్న ప్రయోగం

తిరుమల వచ్చే భక్తులకు అందుతున్న సేవలను మరింత మెరుగుపరచేందుకు టీటీడీ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. దేవస్థానం తరపున అందుతున్న సేవలు, సిబ్బంది పనితీరుపై భక్తుల నుంచి విస్తృతంగా అభిప్రాయ సేకరణకు టీటీడీ తెర తీసింది.సీఎం చంద్రబాబు నాయుడి ఆదేశం మేరకు వివిధ రకాల ఫీడ్‌బ్యాక్ సర్వేలను రూపొందించిన టీటీడీ..ఐవీఆర్ఎస్, వాట్సాప్, శ్రీవారి సేవకుల ద్వారా భక్తుల అభిప్రాయాలు సేకరిస్తోంది. ఈ సర్వే ద్వారా భక్తులు తిరుమల యాత్ర పూర్తి అనుభవం, అన్న ప్రసాదం, కళ్యాణ కట్ట, శ్రీవారి ఆలయం, వసతి, లగేజ్ కౌంటర్ తోపాటు ప్రైవేట్ హొటళ్ల ధరలపై మొత్తం 17 ప్రశ్నలపై యాత్రికులు అభిప్రాయాలను వ్యక్తం చేయవచ్చు. తిరుమల, తిరుపతిలోని వివిధ ప్రాంతాల్లో టీటీడీ భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై శ్రీవారి సేవకుల సహకారంతో ప్రత్యక్షంగా అభిప్రాయ సేకరణ టీటీడీ చేస్తోంది. ఈ విధానంలో సేవకులు ప్రశ్నావళితో కూడిన పత్రాలను అందిస్తారు. ఇందులో భక్తులు వివరాలు నమోదు చేసి తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు. భక్తుల అభిప్రాయాన్ని గౌరవిస్తూ, సేవలను మరింత మెరుగుపరచడం కోసం ఈ సర్వే ద్వారా వారి ప్రత్యక్ష అనుభవాలను సేకరించడం జరుగుతోంది. ప్రతినెలా మొదటి శుక్రవారం టీటీడీ నిర్వహించే డయల్ యువర్ ఈవో కార్యక్రమం ద్వారా టీటీడీ ఈవో స్వయంగా భక్తులతో మాట్లాడి సలహాలు, సూచనలు స్వీకరిస్తారు. ఇందుకు భక్తులు 0877-2263261 కు కాల్ చేసి తమ అభిప్రాయాలను టీటీడీ ఈవోకు నేరుగా తెలుపవచ్చు. టీటీడీ అందిస్తున్న సేవలను మరింత మెరుగుపరిచేందుకు టీటీడీ ఉన్నతాధికారులకు మెయిల్ ద్వారా కూడా భక్తులు తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు.

# పిన్నెల్లి సోదరుల పాపం పండింది : ఎమ్మెల్యే జూలకంటి

మాచర్ల (చైతన్యరథం): వైసీపీ సీనియర్ నేత, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఒక నరహంతకుడు అని మండిపడ్డారు. ఆ నరహంతకుడు జైలుకు పోయాడు అని మాచర్ల ప్రజలు మళ్లీ దీపావళి సంబరాలు చేసుకుంటున్నారు అని చెప్పుకొచ్చారు. ప్రజలు ఆనందంగా ఉంటుంటే..వైసీపీ రాజకీయ కక్షతో డ్రామాలు ఆడుతోంది అని మండిపడ్డారు. అధికార మదంతో చేసిన నేరాలు, ఘోరాలు శాపాలుగా వెంటాడుతున్నప్పుడు, అక్రమ కేసులని సానుభూతి కోసం టాపిక్ డైవర్షన్ రాజకీయాలు చేయటం వైసీపీకే చెల్లుతుంది అని మండిపడ్డారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు చేసిన దాడులు, దౌర్జన్యాలు, హత్యలను ప్రజలు కళ్లారా చూశారు. తురకా కిషోర్ వంటి రాక్షసులను తయారు చేసి ప్రజల మీద వదిలేసి, వారి ఆర్తనాదాల మధ్య జగన్మోహన్ రెడ్డితో కలిసి సైకో ఆనందం పొందిన నీచులు పిన్నెల్లి సోదరులు అంటూ మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజమెత్తారు.

### పిన్నెల్లి సోదరుల పాపం పండింది

"జై జగన్' అనలేదని టీడీపీ కార్యకర్త తోట చంద్రయ్యను పీక కోసేశారు. జల్లయ్యని పొట్టన పెట్టుకున్నారు. బడుగు-బలహీన వర్గాలను హింసించి, హతమార్చి ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసారు... వాళ్ళు మనుషులు కాదా? నరహంతకులను వెనకేసుకునే జగన్మోహన్ రెడ్డికి కనీసం మానవత్వం లేదా?'అని ఎమ్మెల్యే జూలకంటి



బ్రహ్మానందరెడ్డి మండిపడ్డారు.'ఒక హంతకుడి పాపం పండి కోర్టు ఆదేశాలతో అరెస్టు అయితే అక్రమ నిర్బంధన అంటున్న వైసీపీకి కోర్టు అంటే లెక్క లేదు, ప్రజాస్వామ్యం పట్ల గౌరవం లేదు.. జగన్మోహన్ రెడ్డి లాంటి సైకో నాయకులు రాష్ట్రంలో ఉండటం రాష్ట్రానికి ప్రమాదం' అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు



### అభివృద్ధి భారత్ దిశగా

## పార్టీ పటిష్టం: నితిన్ నబీన్

న్యూఢిల్లీ: బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నితిన్ నబీన్ పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారంనాడు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్‌షా, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా తదితర పార్టీ ప్రముఖులు హాజరయ్యారు. నితిన్ నబీన్‌ను సన్మానించారు. దీనికి ముందు ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద నబీన్‌కు ముఖ్యమంత్రి రేఖాగుప్తా, పలువురు పార్టీ నేతలు సాదర స్వాగతం పలికారు. పార్టీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం నబీన్ మాట్లాడారు. సేవ, సంస్థ, అంకితభావం అనే మార్గంలో కలిసికట్టుగా ముందుకు వెళ్లి 'అభివృద్ధి భారత్' సాధించగలమనే నమ్మకం తనకు ఉందన్నారు.

## జనవరిలో ముంబాయి స్థానిక ఎన్నికలు

ముంబయిలో స్థానిక ఎన్నికలకు నగరా మోగింది. బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు 28 కార్పొరేషన్లకు జనవరి 15న పోలింగ్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. అలాగే 32 జిల్లా కౌన్సిళ్లు, 336 పంచాయతీ సమితులకు ఒకే విడతలో ఓటింగ్ జరగనుంది. తర్వాత రోజు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వెల్లడించింది. బీఎంసీతో పాటు పుణె, థాణె వంటి ప్రధాన జిల్లాలకు జరగనున్న ఈ స్థానిక ఎన్నికలను రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తుంటాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వంపై ప్రజల మూడు ఇవి తెలియజేస్తుంటాయని భావిస్తుంటారు. బీఎంసీ దేశంలోనే అతి పెద్ద కార్పొరేషన్.. బడ్జెట్ పరంగా ఆసియాలోనే అతి పెద్దది.

### మెస్సీ పర్యటనలో కుర్చీల ధ్వంసం..

## మరో ఇద్దరి అరెస్ట్

'గోట్ టూర్ ఆఫ్ ఇండియా'లో భాగంగా అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ శనివారం కోల్‌కతాలో నిర్వహించిన ఈవెంట్లో పాల్గొన్న విషయం తెలిసిందే. ఆ సమయంలో స్టేడియంలో ఉద్రిక్తత నెలకొన్న ఘటనలో పోలీసులు సోమవారం ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. స్టేడియంలోని కుర్చీలను ధ్వంసం చేసి, గందరగోళం సృష్టించినందుకుగాను శుభోప్రతిమ్, గౌరబ్ బసు అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు మొత్తం ఐదుగురిని అరెస్టు చేయగా.. ఆరుగురు ఈవెంట్ మేనేజర్లకు నోటీసులిచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై పూర్తి నివేదికను మరో 15 రోజుల్లో ప్రభుత్వానికి అందజేస్తామని దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు.

### ఏఐ ర్యాంకింగ్స్..

## మూడో స్థానంలో భారత్

ఏఐ సాంకేతిక అభివృద్ధి, వినియోగంలో అంతర్జాతీయంగా భారత్ మూడో స్థానంలో ఉంది. ఈ మేరకు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ '2025 గ్లోబల్ ఏఐ వైబ్రెన్సీ టూల్' నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. గతంతో పోలిస్తే భారత్ నాలుగు స్థానాలు పైకి ఎగబాకింది. ఏఐకి సంబంధించి 'పరిశోధన–అభివృద్ధి, బాధ్యతాయుత ప్రవర్తన, ఆర్థిక వ్యవస్థ, నైపుణ్యాలు, విధాన నిర్ణయాల అమలు, ప్రజాభిప్రాయం, మౌలిక వసతులు' వంటి అంశాల ఆధారంగా గతేడాది వ్యవధిలో వచ్చిన మార్పులను పరిగణనలోకి తీసుకుని..స్టాన్‌ఫోర్డ్ వివిధ దేశాలకు తాజాగా ర్యాంకులను ప్రకటించింది. ఈ నివేదిక ప్రకారం.. ఏఐ పురోగతిలో అమెరికా 78.6 స్కోరుతో అగ్రస్థానంలో కొనసాగుతుంది. చైనా(36.95) రెండో స్థానంలో ఉండగా.. భారత్ (21.59)తో మూడో స్థానానికి చేరింది. ఈ సూచీలో సౌత్ కొరియా(17.24), యునైటెడ్ కింగ్‌డమ్(16.64), సింగపూర్ (16.43), స్పెయిన్(16.37), యూఏఈ(16.06), జపాన్ (16.04) మన కంటే దిగువనే ఉన్నాయి.

**పెట్టుబడులు ఇలా..**

వివిధ ప్రభుత్వాలు కూడా ఏఐలో పెట్టుబడులు పెడుతున్నాయి. కెనడా 2.4 బి.డా.(సుమారు రూ.21,600 కోట్లు), చైనా 47.5 బిలియన్ డాలర్ల (సుమారు రూ.4.27 లక్షల కోట్ల) సెమీకండక్టర్ నిధి, ఫ్రాన్స్ 109 బిలియన్ యూరోలు (సుమారు రూ. 11.44 లక్షల కోట్లు), భారత్ 1.25 బి.డా.(సుమారు రూ.11,250 కోట్లు), సౌదీ అరేబియా 100 బి.డా. (సుమారు రూ.9 లక్షల కోట్ల) పెట్టుబడులను ఈ రంగానికి ప్రకటించాయి.

# మూడు దేశాల పర్యటనకు ప్రధాని మోదీ



భారత ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం నుంచి వెస్ట్ ఆసియా, ఆఫ్రికాలలో కీలక భాగస్వామ్యులైన జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ దేశాల పర్యటనకు వెళ్లారు. ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటనకు బయలుదేరడానికి ముందు అనుకోని విధంగా స్వల్పంగా బ్రేక్ పడింది. సోమవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలోనే ఆయన మూడు దేశాల పర్యటను బయలు దేరాల్సి ఉండగా ఢిల్లీలో పొగమంచు ఎక్కువగా ఉండటంతో మోదీ పర్యటనకు బ్రేక్ పడింది. ఇందిరా గాంధీ అంతర్జాతీయ (ఐజీఐ) విమానాశ్రమంలో పొగమంచు కారణంగా తక్కువ విజబిలిటీ సమస్య ఏర్పడింది. దీంతో ప్రధాని మోదీ విమానం అక్కడినుంచి బయలు దేరడానికి అంతరాయం ఏర్పడింది. అయితే ఎట్టకేలకు గంట తర్వాత ఆయన జోర్డాన్ బయలు దేరి వెళ్లారు.




## పహల్గాం ఉగ్రదాడి..ఎన్ఐఏ ఛార్జిషీట్

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి కేసులో దర్యాప్తు చేస్తున్న నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ సోమవారం జమ్మూలోని ప్రత్యేక కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేసింది. దాడి ప్రధాన సూత్రధారిగా పాకిస్థాన్ నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తున్న లష్కరే తొయిబా కమాండర్ సాజిద్ జాట్‌ను పేర్కొంది. హహల్గాం దాడి కేసులో లష్కరే తొయిబా, దాని ఫ్రంట్ ఆర్గనైజేషన్ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'తో సహా ఏడుగురు నిందితులపై ఎన్ఐఏ ఛార్జిషీటు నమోదు చేసింది. హహల్గాం దాడిలో పాకిస్థాన్ కుట్ర, నిందితుల పాత్ర, వాటిని బలపరచే సాక్ష్యాలను ఛార్జిషీటులో ఎన్ఐఏ చేర్చింది. ఈ మేరకు 1,597 పేజీల ఛార్జిషీటును ప్రత్యేక కోర్టుకు ఎన్ఐఏ సమర్పించింది.

# ఢిల్లీని కమ్మేసిన పొగమంచు..100 విమానాలు రద్దు



ఉత్తర భారతదేశాన్ని చలి గడ గడలాడిస్తుంది. ఢిల్లీ సహా పంజాబ్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఉత్తర్ ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పడిపోవడంతో విపరీతమైన పొంగమంచు కమ్ముకోవడంతో చలి తీవ్రత పెరిగిపోయింది. ఉదయం పూట హైవే పై దట్టంగా పొగమంచు కమ్ముకోవడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని. దీంతో వాహనదారులు ఎంతో ఇబ్బందిపడుతున్నారు. ఢిల్లీ–ఎన్సీఆర్ ప్రాంతంలో పొగమంచి విపరీతంగా కమ్మేసింది. దీంతో విమాన, రైలు రాకపోకలపై ప్రభావం పడింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ఒకేసారి 100కు పైగా విమానాలను రద్దు చేసినట్లు తెలుస్తుంది. అంతేకాదు 300 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు సమాచారం. మరోవైపు పొగమంచు కారణంగా సుమారు వంద రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఢిల్లీలో పొగమంచు పరిస్థితి నేపథ్యంలో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ప్రయాణికులకు కీలక సూచన జారీ చేసింది. ప్రయాణికులు ఎప్పటి కప్పుడు తమ విమానాల స్టేటస్ చెక్ చేసుకోవాలని తెలిపింది. ఎయిర్‌లైన్ సిబ్బంది వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని, ఢిల్లీ విమానాశ్రయ ఆధికారులతో సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపింది. భద్రతా ప్రోటోకాల్ కు అనుగుణంగా పనిచేస్తున్నాయని ఎయిర్‌లైన్స్ పేర్కొంది. మరోవైపు ఇండిగో, ఎయిర్ ఇండియా వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పలు విమానాలు రద్దు కాగా, మరికొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయని తెలిపింది. స్టేటస్ గురించి తెలుసుకోవాలంటే వెబ్‌సైట్స్‌కి వెళ్లి చెక్ చేసుకోవాలని సూచించింది.

# గ్రామీణ ఉపాధి హామీ స్థానంలో కొత్త చట్టం



గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కేంద్రం తీసుకొచ్చిన పథకమే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం. ప్రస్తుతం.. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసి దీని స్థానంలో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టే దిశగా కీలక ముందడుగు వేసింది. 'ది వికసిత్ భారత్.. గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవక మిషన్ గ్రామీణ్' పేరిట నూతన స్కీమ్‌ను ప్రతిపాదిస్తూ.. సంబంధిత బిల్లును లోక్‌సభకు పంపింది. ఇది ఆమోదం పొందినట్లయితే.. ఎమ్ఎన్ ఆర్ఈజీఏ స్థానంలో రానుంది. కొత్త పథకం ప్రకారం.. పని దినాల సంఖ్య 125 రోజుల కు పెరగనుంది. గతంలో 100 రోజుల పని మాత్రమే ఉండేది. తొలుత ఈ పథకం NREGAగా 2005లో అమలులోకి వచ్చింది. కాగా అప్పటి యూపీఏ ప్రభుత్వం 2009 అక్టోబర్ 02 నుంచి దేశవ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చింది. ఈ పథకం కింద.. ప్రతి గ్రామీణ నిరుపేద కుటుంబా నికి ఒక ఆర్థిక ఏడాదిలో 100 రోజుల ఉపాధి పొందే హక్కు ఉంటుంది. దీని పనితీరును పరిశీలించేందుకు 2022లో ఓ ప్రత్యేక కమిటీని నియమించింది ఎన్డీఏ ప్రభుత్వం. ఆ కమిటీ తన నివేదికను గతేడాది ప్రభుత్వానికి సమర్పించింది. కమిటీ నివేదిక ప్రకారం.. 2024–25 ఏడాదిలో ఈ పథకం కింద ప్రతి కుటుంబం సగటున 50 రోజుల ఉపాధిని పొందాయి. 40.7 లక్షల కుటుంబాలు మాత్రమే 100 పని దినాలు పూర్తి చేశాయి. ఇక.. ప్రస్తుత ఆర్థిక ఏడాదిలో కేవలం 6.74 లక్షల కుటుంబాలే ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నాయి. గతంలో.. ఈ పథకం కింద అందించే ఉపాధి రోజులను పెంచాలని ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ సహా అనేక రాష్ట్రాలు కేంద్రా న్ని డిమాండ్ చేశాయి. గతేడాది.. 290 కోట్ల వ్యక్తిగత పని దినాలతో ఆయా రాష్ట్రాలు తమ సొంత బడ్జెట్‌ను ఉపయోగించి రూ.4.35 కోట్లతో తక్కువ పని దినాలను కల్పించాయి. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, హిమాచల్ ప్రదేశ్, కేరళ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, తెలంగాణా వంటి రాష్ట్రాలు సొంత వనరులను వినియోగించుకుని ఎక్కువ పనిని సృష్టించుకోగలిగాయి.

# దగ్గుమందు కేసు..కానిస్టేబుల్ ఇలు చూసి షాక్



దగ్గు మందు రాకెట్ కేసుకు సంబంధించి ఈడీ అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ కేసుతో సంబంధం ఉన్న పోలీస్ కానిస్టేబుల్ అలోక్‌ను కొద్దిరోజుల క్రితం అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా, లక్నోలోని అతడి ఇంటిపై రైడ్ చేశారు. అత్యంత ఖరీదైన అతడి ఇంటిని చూసి అధికారులే షాక్ అయ్యారు. ఆ ఇంటి విలువ ఏడు కోట్ల రూపాయలుగా గుర్తించారు. అత్యంత ఖరీదైన పలు వస్తువుల్ని ఇంటినుంచి సీజ్ చేశారు. అలోక్ లగ్జరీ లైఫ్ అధికారులనే ఆలోచనల్లో పడేసింది. ఓ సాధారణ కానిస్టేబుల్ ఎలా ఇంత లగ్జరీ లైఫ్ గడిపాడన్నదానిపై ఆరా

### ఈడీ సోదాల్లో లగ్జరీ వస్తువులు

తీస్తున్నారు. శుక్రవారం 7 వేల చదరపు అడుగుల అలోక్ ఇంటిలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అత్యంత ఖరీదైన హ్యాండ్ బ్యాగ్స్ ప్రద, గుచ్చీలు, రాడో వాచీలు, పలు లగ్జరీ వస్తువుల్ని స్వాధీనం చేసుకున్నారు. రెండు అంతస్తుల ఆ ఇంటి నిర్మాణ ఖర్చులే 5 కోట్ల రూపాయలు ఉంటుందని అధికారులు గుర్తించారు. దగ్గు మందు వ్యాపారంలో కానిస్టేబుల్ అలోక్ భాగస్వామిగా ఉన్నాడు.

# ఆస్ట్రేలియా బాండి బీచ్ దాడి..ఉగ్రదాడే

ఆస్ట్రేలియా: పోలీసు అధికారులు బోండి బీచ్‌లో మారణకాండకు పాల్పడ్డ ఆ దుర్మార్గులను తండ్రీ కొడుకులుగా గుర్తించారు. 50 ఏళ్ల సాజిద్ అక్రమ్, 24 ఏళ్ల నవీద్ అక్రమ్‌లు ఈ దాడికి పాల్పడ్డారు. సాజిద్ పోలీసుల కాల్పుల్లో అక్కడికక్కడే చనిపోయాడు. 'హనూకా' వేడుకల్లో పాల్గొన్న వందలాది మంది యూదులపై నలుపురంగు దస్తులు ధరించిన దుండగులు కాల్పులు జరిపారు. సిడ్నీ నగరంలో బాండి బీచ్ పర్యాటక కేంద్రంగా మంచి గుర్తింపు ఉంది. యూదుల పండుగ మొదటి రోజే ఘటన జరగ్గా ముసుగు ధరించిన ఇద్దరు దుండ గులు దాదాపు 50 రౌండ్ల వరకు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 16 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. సుమారు ఏడు నిమిషాలపాటు మారణహోమం జరిగింది. ఈ క్రమంలో అహ్మద్ అనే వ్యక్తి ధైర్యంగా ఓ ఉగ్రవాదితో కలబడి తుపాకీ లాక్కున్నాడు. లేదంటే మరింత మంది ప్రాణాలు పోయేవి. బోండి బీచ్‌లో జరిగింది ఉగ్రదాడేనని న్యూసౌత్‌వేల్స్ పోలీస్ కమిషనర్ మాల్



లన్యన్ ప్రకటించారు. తనిఖీల్లో ఉగ్రవాదులకు చెందిన కారులో ఒక బాంబు, పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. మారణకాండకు పాల్పడ్డ ఆ దుర్మార్గులను తండ్రీ కొడుకులుగా గుర్తించారు. సాజిద్ పోలీసుల కాల్పుల్లో అక్కడికక్కడే చనిపోయాడు. నవీద్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని మాల్ లాన్‌యాన్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అంతర్జాతీయ మీడియా సంస్థ సీబీఎస్ కథనం ప్రకారం.. ఆ ఇద్దరు పాకిస్తాన్ మూలాలు కలిగిన వ్యక్తులు. చేపలవేటకు వచ్చి వ్యూహం అమలుచేశారు. నవీద్ అక్రమ్‌కు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్ పోలీసులకు లభించింది. అందులో నవీద్ డేట్ ఆఫ్ బర్త్ 2001, ఆగస్టు 12వ తేదీ అని ఉంది. అంతేకాదు.. డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఇచ్చిన ఫొటోలో అతడు పాకిస్థాన్ క్రికెట్ టీమ్ ధరించే టీషర్ట్‌ను పోలి ఉన్న టీషర్ట్ ధరించాడు.

- కాల్పులు జరిపింది పాక్‌కు చెందిన తండ్రీకొడుకులే
- 16కు చేరిన మృతుల సంఖ్య
- చేపలవేటకని వచ్చి అమలు
- త్రుటిలో తప్పించుకున్న ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ వాన్

**తప్పించుకున్న క్రికెటర్**

ఈ కాల్పుల నుంచి ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ తృటిలో తప్పించుకున్నారు. మేమంతా ఓ రెస్టారెంట్‌లో బంధించబడ్డాం.. ఆ క్షణాలు ఎంతో భయంకరంగా ఉన్నాయి. నేను సురక్షితంగా బయట పడ్డాను. రెస్క్యూ టీమ్, వైద్య బృందాలకు నా ధన్యవాదాలు' అంటూ తన సోషల్ మీడియా ఖాతాలో రాసుకొచ్చారు.



## జోర్డాన్‌లో ప్రధాని మోదీకి ఘనస్వాగతం

భారతీయ సంతతి భారత్-జోర్డాన్ సంబంధాలకు గణనీయమైన కృషి చేస్తున్నారని భారత ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ప్రధాని మోదీకి జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో భారతీయ సంతతి నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ఇవాళ మూడు దేశాల పర్యటనలో భాగంగా మొదటి జోర్డాన్‌కు చేరుకున్న ప్రధాని మోదీని హోటల్ వద్ద జోర్డాన్ లోని భారత సంతతికి చెందిన వారు భారత జాతీయ జెండాను చేతబట్టి ప్రధాని మోదీకి నమస్కరించి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని వారిని ప్రేమతో పలుకరించారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం నుంచి ఈ నెల 18 వరకు జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ మూడు దేశాల్లో పర్యటిస్తారు.

## తరచూ బాత్ రూమ్‌కు ఉద్యోగి..

### తొలగిస్తూ షాకిచ్చిన కంపెనీ

చైనా: తరచూ బాత్‌రూమ్‌కు వెళ్తున్న ఉద్యోగిని ఓ సంస్థ తొలగించింది. అతడు కోర్టును ఆశ్రయించి రూ.41 లక్షలు డిమాండ్ చేశాడు. కోర్టు విచారణలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటన చైనాలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి కథనాన్ని హాంకాంగ్ కేంద్రంగా పనిచేసే ఓ వార్తాసంస్థ ప్రచురించింది. తూర్పు చైనాలోని జియాంగ్సు ప్రావిన్స్‌కు చెందిన లీ అనే వ్యక్తి 2010లో ఓ సంస్థలో ఉద్యోగంలో చేరాడు. అలెర్ట్‌గా ఉంటూ, కంపెనీకి సంబంధించిన ముఖ్యమైన మెసేజ్‌లకు తక్షణం స్పందించడం అతడి డ్యూటీ. దీంతో సీసీటీవీ ఫుటేజీ పరిశీలించగా.. గతేడాది ఏప్రిల్-మే మధ్యకాలంలో 14 సార్లు బాత్‌రూమ్ బ్రేక్ తీసుకున్నట్లు సదరు సంస్థ ఉన్నతాధికారులు గుర్తించారు. కంపెనీ నిబంధనలను ఉల్లంఘిస్తున్న కారణంతో అతడిని జాబ్ నుంచి తొలగించింది. దాంతో లీ స్థానిక కోర్టును ఆశ్రయించాడు. వాదనలు విన్న న్యాయస్థానం.. అతడి మాటల్లో నిజం లేదని అభిప్రాయ పడింది. అయితే, సంస్థకు అందించిన సేవలు, నిరుద్యోగం తర్వాత అతడి ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని 30,000 యువాన్‌లను (సుమారు రూ.4లక్షలు) చెల్లించాలని ఆదేశించింది.

# ప్రాణాలొడ్డిన రియల్ హీరో అహ్మద్

- దుండగుడ్ని పట్టుకున్న ధీశాలి
- ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు
- కాల్పుల సమయంలో చనిపోతానేమో అంటూ చెప్పిన మాటలు వైరల్

సిడ్నీ: ఆస్ట్రేలియాలోని సిడ్నీలో యూదులపై ఉగ్రదాడి యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపాటుకు గురిచేసింది. ఈ భయానక ఘటనలో ఉగ్రవాదులకు ఎదురొడ్డి ఎంతోమంది ప్రాణాలు కాపాడారు 'రియల్ హీరో' అహ్మద్ అల్ అహ్మద్. బీచ్ సమీపంలోని పార్కింగ్ ఏరియాలో ఉగ్రవాది కాల్పులు జరుపుతున్నప్పుడు అహ్మద్ ఉగ్రవాదిని అడ్డగించి షాట్‌గన్‌ను లాక్కున్నాడు. ఆ తర్వాత ఆయుధాన్ని ఉగ్రవాది వైపు తిప్పి అతన్ని భయపెట్టి వెనక్కి తగ్గించాడు. దీంతో మరింత మంది ప్రాణాలు పోకుండా కాపాడినవాడయ్యాడు. న్యూ సౌత్ వేల్స్ ప్రీమియర్ క్రిస్ మిన్స్ ఈ హీరోను 'నిజమైన వీరుడు'గా ప్రశంసించారు. ఆస్ట్రేలియా పోలీసులు ఈ దాడిని ఉగ్రవాద దాడిగా ప్రకటించారు. ఈ దాడికి ఉపక్రమించిన వారిలో ఒక ఉగ్రవాదిని మట్టుపెట్టగా మరొకడ్ని కస్టడీలోకి తీసుకున్నారు. ప్రాణాలు పోకుండా కాపాడిన సదరు వ్యక్తిని ఆస్ట్రేలియా ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసిస్తూ అతని వీరత్వానికి జేజేలు కొడుతున్నారు.

**తాను చనిపోతానేమో...**

దాడి సమయంలో అహ్మద్ చెప్పిన మాటలు అందరి హృదయాల్ని కదిలిస్తున్నాయి. ఈ పోరాటంలో తాను చనిపోతా నేమోనని, తన కుటుంబానికి చెప్పాలని అహ్మద్ పక్కనున్న వారితో అన్నారు. అహ్మద్ అల్ అహ్మద్ స్వదేశం సిరియా. నిత్యం అంతర్యుద్ధంతో నలిగిపోయే ఆ దేశాన్ని వీడి భవిష్యత్తుపై కలలు కంటూ దశాబ్దం క్రితం ఆస్ట్రేలియాకు వలస వచ్చారు. కుటుంబంతో కలిసి దక్షిణ సిడ్నీలో సదర్లాండ్ షైర్లో కొత్త జీవితాన్ని ప్రారంభించా





రు. ఈయనకు ఇద్దరు చిన్న పిల్లలు. స్థానికంగా ఓ పండ్ల దుకాణం పెట్టి కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఉగ్రదాడి జరిగిన ఆదివారం ఉదయం అహ్మద్ బోండ్ బీచ్‌లో తన బంధువు జోజీ అల్కాంజ్‌తో కలిసి కాఫీ షాప్‌లో ఉన్నారు. ఒక్కసారిగా కాల్పుల శబ్దాలు వినిపించగానే వీరిద్దరూ భయపడిపోయారు. కాసేపటికి అహ్మద్ తేరుకున్నారు. ఉగ్రవాదులను చూడగానే వారిని ఎలాగైనా అడ్డుకోవాలనుకున్నారు. ఈ క్రమంలోనే తన ప్రాణాలు పోతాయని తెలిసినా ఆయన వెనకడుగు వేయలేదు. "నేను చనిపోబోతున్నా. నా కుటుంబాన్ని చూసుకో. ఒకవేళ నాకేదైనా జరిగితే ఇతరుల ప్రాణాలను కాపాడే క్రమంలో నేను నేలకొరిగానని నా కుటుంబానికి చెప్పు" అని ఆహ్మద్ తన బంధువుతో చెప్పారు. ఈ విషయాన్ని అల్కాంజ్ మీడియాకు వివరించారు. ఉగ్రవాదిని అడ్డుకునే సమయంలో అహ్మద్ గాయపడగా.. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

**ట్రంప్ ప్రశంసలు.. స్పందించిన మోదీ**

ఆహ్మద్ సాహసాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసించారు. ధైర్యంగా ఉగ్రవాదులకు ఎదురునిలిచారని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్రదాడి దారుణ మని, బాధితులకు భారత ప్రజల తరఫున ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నానని 'ఎక్స్'లో తెలిపారు. ఉగ్రవాదాన్ని భారత్ ఏ మాత్రం సహించే ప్రసక్తేలేదన్నారు.

# లోయలో స్కూల్ బస్సు బోల్తా: 17 మంది విద్యార్థుల మృతి

కొలంబియాలో తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. ఆంటియోక్వియా ప్రాంతంలో రెమోడియోస్ మున్సిపాలిటీ సమీపంలో స్కూల్ బస్సు లోయలో పడిపోయింది. 16 నుంచి 18 సంవత్సరాల వయసు గల విద్యార్థులు గ్రాడ్యుయేషన్ వేడుకలు పూర్తి చేసుకొని మెడెలిన్‌కు తిరిగి వస్తున్న సమయంలో బస్సు 40 మీటర్ల లోతులో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 17 మంది చనిపోగా 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సంచల నం సృష్టించిన ఈ ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు మొదలు పెట్టారు. ఆంటియోక్వెనో హైస్కూల్ యాజమాన్యం ఈ విషాదం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసింది. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసింది. తోటి విద్యార్థులు వారికి నివాళులర్పించారు. కొలంబియా అధ్యక్షులు గుస్తావో పెట్రో బాధిత కుటుంబాలకు సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఇది ఎంతో దురదృష్ట సంఘటన అని.. బంగారు భవిష్యత్ ఉన్న విద్యార్థులు ఇలా కన్నుమూయడం ఎంతో బాధాకరంగా ఉందని అన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ఉండటానికి బాధ్యతాయుతమైన డ్రైవింగ్, ట్రాఫిక్ చట్టాలను పాటించే లా చూస్తామని కొలంబియా జాతీయ రోడ్డు భద్రత సంస్థ చెప్పింది.



## హెచ్1బీ వీసాలు తాత్కాలిక రద్దు

విదేశీ ఉద్యోగులు, విద్యార్థులకు వీసాల జారీలో ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్న అమెరికా.. ఆ దేశంలోని విదేశీ ఉద్యోగులపై కూడా చర్యలకు ఉపక్రమించింది. అమెరికాలో హెచ్1బీ, హెచ్4 వీసాలతో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులకు.. వారి వీసాలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఈమెయిల్స్ పంపింది. అయితే, వీసాలు తాత్కాలికంగా రద్దయినా ఆ ఉద్యోగులు తమ వీసాల గడువు సహజంగా ముగిసే వరకు అమెరికాలో చట్టబద్ధంగా నివసించవచ్చు. ఇది శాశ్వత వీసా తిరస్కరణ కాదని ఇమిగ్రేషన్ అటార్నీ న్యూమన్ తెలిపారు.

# వరల్డ్‌కప్‌లో సూర్య, గిల్ రాణిస్తారు..



వచ్చే ఏడాది జరిగే టీ 20 వరల్డ్‌కప్‌లో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రాణించి మ్యాచ్‌లు గెలిపిస్తారని ఓపెనర్ అభిషేక్ శర్మ ధీమా వ్యక్తం చేశాడు. టీమిండియా టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గత కొంత కాలంగా పేలవ ప్రదర్శన చేస్తున్నారు. సౌతాఫ్రికాతో జరిగిన మూడో టీ 20 లోనూ వీరిద్దరూ విఫలమయ్యారు. ఇప్పటికే సూర్య, గిల్‌పై క్రికెట్ అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీమిండియా స్టార్ బ్యాటర్ అభిషేక్ శర్మ వీరిద్దరికీ మద్దతుగా నిలిచాడు. మూడో టీ20లో గెలిచిన అనంతరం అభిషేక్ ప్రెస్‌మీట్‌లో మాట్లాడాడు. నన్ను నమ్మండి.. సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్ ఇద్దరూ టీ20 ప్రపంచ కప్‌లో భారత్ మ్యాచులను గెలిపిస్తారు. వారికి ఆ సత్తా ఉంది. ప్రపంచ కప్‌కు ముందు కూడా కీలక ఇన్నింగ్స్ ఆడతారు. గిల్‌తో చాలాకాలంగా కలిసి ఆడుతున్నాను. అతను ఏ పరిస్థితుల్లో, ఎలాంటి పిచ్‌లపై రాణించగలడో నాకు బాగా తెలుసు. అతనిపై నాకు పూర్తి నమ్మకం ఉంది. త్వరలోనే అందరికీ అతడిపై నమ్మకం కలుగుతుందని అభిషేక్ శర్మ ధీమాగా చెప్పాడు.

టీ20ల్లో ప్రస్తుతం సూర్య, గిల్ ఇద్దరూ గడ్డు పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు. ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్నారు. ఈ ఏడాది సూర్య కేవలం 213 పరుగులు మాత్రమే చేశాడు. గిల్ కూడా ఈ ఏడాది 291 పరుగులే చేశాడు. గత సెప్టెంబర్‌లో ఓపెనర్‌గా వచ్చినప్పట్నుంచి ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోయాడు.

దక్షిణాఫ్రికాతో మూడో టీ20లో కూడా గిల్ దూకుడుగా ఆడలేకపోయాడు. బ్యాటింగ్ చేయడంలో ఇబ్బందిపడినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఎంతోసేపు క్రీజులో ఉన్నా 28 పరుగులకే ఔటయ్యాడు. ఇక సూర్యకుమార్ (12) ఎప్పటిలాగే బౌండరీలు కొట్టి పెవిలియన్‌కు చేరాడు. తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ వీరిద్దరూ విఫలమవ్వడం, స్వదేశంలో త్వరలోనే టీ20 ప్రపంచకప్ ప్రారంభమవుతుండటంతో వీరిపై ఒత్తిడి పెరుగుతోంది.

మరోవైపు తనపై వస్తోన్న విమర్శలపై సూర్యకుమార్ స్పందించాడు. “ఫామ్‌లో లేను అనే మాటను నేను అంగీకరించను. నెట్స్‌లో నేను అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నా. పరుగులు ఎప్పుడు రావాలో అప్పుడు కచ్చితంగా వస్తాయన్నాడు. మూడో టీ20లో దక్షిణాఫ్రికాపై ఏడు వికెట్ల తేడాతో భారత్ గెలవడంపై మాట్లాడుతూ.. మన బౌలర్లు ఉత్తమ ప్రదర్శన కనబర్చారని, వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పాడు.

# తిలక్ వర్మ అరుదైన ఘనత



టీమిండియా టీ20 స్టార్ తిలక్ వర్మ సరికొత్త చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్ ఛేదనలో అత్యుత్తమ సగటుతో పరుగులు సాధించిన క్రికెటర్‌గా నిలిచాడు. తద్వారా ఇన్నాళ్లుగా భారత బ్యాటింగ్ దిగ్గజం విరాట్ కోహ్లి పేరిట ఉన్న ఈ ప్రపంచ రికార్డును తిలక్ బద్దలు కొట్టాడు.

స్వదేశంలో సౌతాఫ్రికాతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో కటక్ వేదికగా తొలి టీ20లో నాలుగో స్థానంలో వచ్చిన తిలక్ వర్మ 32 బంతుల్లో 26 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ లో భారత్ గెలిచిన విషయం తెలిసిందే. ఇక ముల్లన్‌పూర్‌లో జరిగిన రెండో టీ20లోనూ ఇదే స్థానంలో ఆడిన తిలక్ వర్మ కేవలం 34 బంతుల్లోనే 62 పరుగులు సాధించాడు. అయితే ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమి పాలుకావటంతో అతడి పోరాటం వృథాగా పోయింది. తాజాగా ఆదివారం నాటి మూడో టీ20లో మాత్రం తిలక్ తనదైన మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ధర్మశాలలో మూడో టీ20లో సౌతాఫ్రికా విధించిన 118 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనను టీమిండియా 15.5 ఓవర్లలోనే పూర్తి చేసింది. ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ మూడు ఫోర్ల సాయంతో 25 పరుగులతో అజేయంగా నిలిచాడు. జట్టు గెలుపులో తన వంతు పాత్ర పోషించాడు. ఈ క్రమంలోనే తిలక్ వర్మ అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయ టీ20 లక్ష్య ఛేదనలో.. కనీసం 500 పరుగులు సాధించిన ఆటగాళ్ల (టెస్టు హోదా కలిగిన దేశాలు) జాబితాలో అత్యుత్తమ సగటు కలిగిన బ్యాటర్‌గా నిలిచాడు.

అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్లో లక్ష్య ఛేదనలో అత్యుత్తమ సగటు కలిగిన బ్యాటర్లు (కనీసం 500 పరుగులు)

తిలక్ వర్మ (ఇండియా)- 68.0 సగటుతో, విరాట్ కోహ్లి (ఇండియా)- 67.1 సగటుతో, ఎంఎస్ ధోనీ (ఇండియా)- 47.71 సగటుతో, జేపీ డుమిని (సౌతాఫ్రికా)- 45.55 సగటుతో, కుమార సంగక్కర (శ్రీలంక)- 44.93 సగటుతో.

# ఐసీసీ ప్లేయర్ అఫ్ ది మంత్ షెఫాలి వర్మ



భారత మహిళా క్రికెటర్ షెఫాలి వర్మ నవంబర్ 2025 గాను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు గెలుచుకుంది. ఇటీవల జరిగిన భారత మహిళల జట్టు 2025 వన్డే ప్రపంచ కప్‌లో భారత్ గెలుపొందగా.. టోర్నీ చివర్లో ప్రతీక రావల్ గాయపడటంతో అనుహ్యంగా జట్టులోకి వచ్చిన షెఫాలి.. సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్లో ఆల్ రౌండ్ ప్రదర్శన కనబర్చింది. 78 బంతుల్లోనే 87 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచి భారత్ టైటిల్ గెలవడంతో కీలకపాత్ర పోషించింది. బంతితోనూ షెఫాలి ఆకట్టుకుంది. ఏడు ఓవర్లు వేసిన ఆమె 36 పరుగులు ఇచ్చి కీలక సమయంలో రెండు వికెట్లు పడగొట్టి మ్యాచ్‌ను మలుపుతిప్పింది. ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు దక్కడంపై షెఫాలి వర్మ సంతోషం వ్యక్తం చేసింది. ఫైనల్లో జట్టు విజయానికి నేను దోహదపడినందుకు సంతోషిస్తున్నా. స్వదేశంలో ప్రేక్షకుల ముందు మొదటిసారిగా ప్రపంచకప్‌ను గెలిచి చరిత్ర సృష్టించడంలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉన్నా. నవంబర్ నెలకుగాను మహిళల విభాగంలో ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు ఎంపిక కావడం గౌరవంగా భావిస్తున్నా. ఈ అవార్డును నా సహచరులు, కోచ్‌లు, కుటుంబం, ఇప్పటి వరకు నా ప్రయాణానికి మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ అంకితం చేస్తున్నాను. మేము జట్టుగా గెలుస్తాం... ఈ అవార్డు విషయంలో కూడా అంతే అని షెఫాలి వర్మ పేర్కొంది.

**పురుషుల విభాగంలో సౌతాఫ్రికా స్పిన్నర్ హార్మర్**

పురుషుల విభాగంలో నవంబర్ 2025 కిగాను సౌతాఫ్రికా స్పిన్నర్ సైమన్ హార్మర్ కు ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు దక్కింది. భారత్‌తో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో హార్మర్ 17 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ అవార్డుకు ఎంపిక కావడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. సౌతాఫ్రికా తరపున ఆడాలనే నా కల నిజమైంది. దాని ఫలితంగా వచ్చే ఫలితమేదైనా బోనస్ లాంటిది. మరింత కాలం సౌతాఫ్రికాకు ఆడి జట్టు విజయాల్లో భాగస్వామ్యం కావాలని కోరుకుంటున్నానని సైమన్ హార్మర్ తెలిపాడు.



# స్క్వాష్ ప్రపంచకప్ భారత్ కైవసం

భారత స్క్వాష్ జట్టు చరిత్ర సృష్టించింది. స్క్వాష్ ప్రపంచకప్‌ను సొంతం చేసుకున్న తొలి ఆసియా జట్టుగా రికార్డులకెక్కింది. చెన్నైలో ఆదివారం జరిగిన ఫైనల్లో భారత్ 3-0తో హాంకాంగ్ పై ఘనవిజయం సాధించింది. మహిళల సింగిల్స్ సీనియర్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప 3-1 (7-3, 7-5, 7-1)తో లీ కాయిని ఓడించి భారత్‌కు శుభారంభం అందించగా.. అభయ్ సింగ్ పురుషుల సింగిల్స్‌లో 3-0 (7-1, 7-4, 7-4)తో అలెక్స్ లవును చిత్తు చేశాడు. రెండో మహిళల సింగిల్స్‌లో అనాహత్ సింగ్ 3-0 (7-2, 7-3, 7-5)తో టమోటో హోను ఓడించడంతో భారత్ విజయం పూర్తయింది. చివరి మ్యాచ్‌లో వేలవన్ సెంథిల్ కుమార్ బరిలోకి దిగాల్సిన అవసరం లేకపోయింది. భారత బృందం క్వార్టర్స్‌లో దక్షిణాఫ్రికాను, సెమీస్‌లో ఈజిప్ట్‌ను ఓడించింది. ఇప్పటిదాకా 2023 లో మూడో స్థానంలో నిలవడమే భారత్‌కు టోర్నీలో ఉత్తమ ప్రదర్శన.

# జాతీయ మహిళల చెస్ విజేత నందిత



జాతీయ మహిళల చెస్ చాంపియన్ షిప్‌లో తమిళనాడుకు చెందిన పీవీ నందిత విజేతగా నిలిచింది. నిర్ణీత 11 రౌండ్ల తర్వాత నందిత 9.5 పాయింట్లతో అగ్రస్థానాన్ని దక్కించుకుంది. తొమ్మిది గేముల్లో గెలిచిన నందిత, ఒక గేమును ‘డ్రా’ చేసుకొని, మరో గేమ్ లో ఓడిపోయింది. చాంపియన్‌గా నిలిచిన నందితకు విన్నర్స్ ట్రోఫీతో పాటు రూ. 7 లక్షలు ప్రైజ్‌మనీగా లభించాయి. పెట్రోలియం స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు (పీఎస్పీబీ)కు చెందిన మేరీ ఆన్ గోమ్స్ 9 పాయింట్లతో రన్నరప్ ట్రోఫీని సొంతం చేసుకుంది. త్రిపుర అమ్మాయి ఆర్షియా దాస్ 8.5 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. శుభి గుప్తా (ఉత్తరప్రదేశ్), కల్యాణి సిరిన్ (కేరళ), సృష్టి పాండే (మహారాష్ట్ర), వర్షిణి (తమిళనాడు), సాచి జైన్ (ఢిల్లీ), ఏజీ నిమ్మీ (కేరళ) 8 పాయింట్లతో ఉమ్మడిగా మూడో స్థానంలో నిలిచారు. మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా వీరి ర్యాంకింగ్‌ను వర్గీకరించగా వరుసగా 4 నుంచి 9 స్థానాల్లో నిలిచారు. పాయింట్లు సమంగా ఉన్నపుడు మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకింగును వర్గీకరించారు.

తెలంగాణ అమ్మాయి వేల్పుల సరయు 7.5 పాయింట్లతో 11వ ర్యాంకును దక్కించుకుంది. సరయు ఏడు గేముల్లో గెలిచి, మూడు గేముల్లో ఓడిపోయి, ఒక గేమును ‘డ్రా’ చేసుకుంది. తెలంగాణకు చెందిన శివంశిక 7 పాయింట్లతో 21వ స్థానంలో, గాదె శరణ్య 6.5 పాయింట్లతో 33వ స్థానంలో, స్నేహ భరతకోటి 6.5 పాయింట్లతో 37వ స్థానంలో నిలిచారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పొట్లూరి సుప్రీత 7.5 పాయింట్లతో 14వ స్థానంలో, భీమరశెట్టి శ్రావ్యశ్రీ 7 పాయింట్లతో 18వ స్థానంలో, మోడిపల్లి దీక్షిత 7 పాయింట్లతో 24వ స్థానంలో నిలిచారు.

## శ్రీవిష్ణు కొత్త సినిమా 'విష్ణు విన్యాసం'




టాలీవుడ్ హీరో శ్రీవిష్ణు మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ సినిమాకు యదునాథ్ మారుతి రావు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో నయన సారిక హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ చిత్రాన్ని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టైటిల్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ప్రత్యేక టీజర్‌ను విడుదల చేశారు. కామెడీ ప్రధానంగా ఉన్న ఈ టీజర్ ఆకట్టుకుంటోంది. ఈ సినిమాకు 'విష్ణు విన్యాసం' అనే టైటిల్ ఖరారు చేశారు. హీరో పేరుతోనే మూవీ టైటిల్ పెట్టడం విశేషం. కాగా.. ఈ చిత్రంలో సత్య, మురళీ శర్మ, బ్రహ్మాజీ, ప్రవీణ్, సత్యం రాజేష్, శ్రీకాంత్ అయ్యంగార్, శ్రీనివాస్ వడ్లమాని, గోపరాజు రమణ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీకి రాధన్ సంగీతమందిస్తున్నారు.

## పవన్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నట వారసుడు అకీరా నందన్ టాలీవుడ్ ఎంట్రీ కోసం అభిమానులు కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు.



ఇప్పటికిప్పుడు అకీరాని లాంచ్ చేయడానికి పవన్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే నిర్మాతలు పవన్ ఇంటి ముందు క్యూ కడతారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. తాజాగా ఒక పాడ్‌కాస్ట్‌లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ తన మనసులోని మాటను బయటపెటారు. పవన్ కళ్యాణ్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే కనుక అకీరాతో పాన్ వరల్డ్ సినిమా చేయాలని ఉందని చెప్పుకొచ్చాడు. పవన్ కళ్యాణ్‌తో నాకు మంచి అనుబంధం ఉంది. సినిమాలు అనే కాదు పర్సనల్‌గా కూడా మంచి బంధం ఉంది. ఆయనతో మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. అలా అని నేను వెళ్లి సినిమాలు చేయండి అనడం కరెక్ట్ కాదు. అకీరాతో సినిమా చేయమని పవన్ గ్రీన్ సిగ్నల్ నాకు ఇస్తే కచ్చితంగా చేస్తా. ఎలాంటి జోనర్ అంటే.. అది అకీరాకు నచ్చాలి. కచ్చితంగా పాన్ వరల్డ్ సబ్జెక్టుతోనే తీస్తానన్నారు.

## ఎంఎస్ సుబ్బులక్ష్మి బయోపిక్‌లో సాయి పల్లవి?



సినిమాల్లో బయోపిక్స్ కొత్తేం కాదు. నాలుగైదేళ్ల ముందు విపరీతంగా వచ్చాయి. ప్రస్తుతం ట్రెండ్ మారిపోవడంతో జీవితకథలు అపుడప్పుడు మాత్రమే సినిమాలుగా తెరకెక్కిస్తున్నారు. ఈ మధ్య కాలంలో తెలుగులో వచ్చిన బెస్ట్ బయోపిక్ అంటే చాలామంది చెప్పే మాట 'మహానటి'. ఇది తెలుగు ఇండస్ట్రీ స్థాయిని పెంచిందని చెప్పొచ్చు. ఇప్పుడు టాలీవుడ్‌ల్లో మరో క్రేజీ బయోపిక్‌కు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పాన్ ఇండియా మూవీ 'రామాయణ్' లో సీతగా చేస్తున్న సాయిపల్లవి.. త్వరలో తెలుగు బడా నిర్మాణ సంస్థ తీయబోయే ఓ బయోపిక్ లో నటించబోతుందని తాజాగా రూమర్స్ వస్తున్నాయి. అదే దిగ్గజ గాయని ఎమ్మెస్ సుబ్బులక్ష్మి జీవితకథ. భారతదేశంలో 'భారతరత్న' పొందిన తొలి సంగీత విద్వాంసురాలు, రామన్ మెగసెసే అవార్డును అందుకున్న మొదటి భారతీయ సంగీత కళాకారిణి ఈమెనే కావడం విశేషం. భారతదేశపు నైటింగేల్‌గా పేరుపొందిన ఎంఎస్ సుబ్బులక్ష్మిగా సాయిపల్లవి కనిపించనుందనే విషయం.. సోమవారం ఉదయం నుంచి సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. మళ్లీ రావా, జెర్సీ, కింగ్‌డమ్ చిత్రాలు తీసిన గౌతమ్ తిన్ననూరి.. ఈ మూవీని తెరకెక్కించబోతున్నారని వార్తలు వస్తున్నాయి. త్వరలోనే ఈ సినిమా విషయమై ప్రకటన వచ్చే అవకాశముందంటున్నారు. అనిపిస్తోంది.



### రాజకీయాలకు అతీతుడు ఎస్‌పీ బాల సుబ్రహ్మణ్యం

తన తండ్రి, ప్రముఖ గాయకుడు ఎస్‌పీ బాల సుబ్రహ్మణ్యం రాజకీయాలకు అతీతంగా ఉండేవారని ఎస్పీ చరణ్ గుర్తుచేసుకున్నారు. ఆయనకు అందరూ ఒకటే అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆవరణలో సోమవారం ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చరణ్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, తెలుగు ప్రజలు, బాలు విగ్రహం ఏర్పాటుకు నాలుగేళ్లుగా కృషి చేసిన బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి అందరితో ఎంత స్నేహపూర్వకంగా ఉండేవారన్న దానికి ఈ కార్యక్రమం ఓ నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్రావు ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

## రూ.550 కోట్లు దాటిన ధురంధర్ వసూళ్లు



కలెక్షన్స్ పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది బాలీవుడ్ మూవీ 'ధురంధర్'. డిసెంబరు 5న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ సినిమా ఇప్పటి వరకూ రూ.552 కోట్లకు పైగా వసూలు చేసింది. ఈ విజయంపై హీరో రణ్‌వీర్ సింగ్ స్పందిస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. అదృష్టానికి మంచి అలవాటు ఉంది. సమయానికి తగ్గట్టు అది మారుతూ ఉంటుంది. కానీ, ఓర్పు చాలా ముఖ్యం..అని పేర్కొన్నారు. తన గత చిత్రాల ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని ఇలా రాసినట్టు అనిపిస్తోంది. 2025లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్‌ది ప్రస్తుతానికి నాలుగో స్థానం. 'కాంతార: చాప్టర్ 1' తొలి స్థానంలో, 'ఛావా' ద్వితీయ స్థానంలో, 'సైయారా' తృతీయ స్థానంలో ఉన్నాయి.

వాస్తవ సంఘటనల ఆధారంగా దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీ సినీ ప్రముఖులనూ విశేషంగా ఆకట్టుకుంది. నిడివి ఎక్కువైనా కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారని ఈ సినిమా (దాదాపు మూడున్నర గంటలు)తో మరోసారి రుజువైంది. హీరో రణ్‌వీర్‌తో పాటు కీలక పాత్ర పోషించిన అక్షయ్ ఖన్నాకు ఈ సినిమాతో మరింత పేరొచ్చింది.

ఈ సినిమాలో ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా నటించిన ఆర్ మాధవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ధురంధర్' ట్రైలర్లాంటిదని, అసలు సినిమా 'ధురంధర్ 2' అంటూ అభిమానుల్లో అంచనాలు పెంచారు. సీక్వెల్లో రణ్‌వీర్ నటన మరో స్థాయిలో ఉంటుందన్నారు. పార్ట్ 1తో పోలిస్తే పార్ట్ 2లో తన పాత్రకు స్కోప్ ఎక్కువ అని మాధవన్ తెలిపారు. 2026 మార్చి 19న 'ధురంధర్ 2' విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.

## ఆలీ విమానం ఆలస్యం.. రాజేష్‌కు వరం!

చిత్ర పరిశ్రమలో అదృష్టం ఎవరిని ఎప్పుడు వరిస్తుందో తెలియదు. ఒకరి కోసం అనుకున్న పాత్రల్లో మరొకరు నటించి, ఆ పాత్రతోనే పేరు తెచ్చుకున్న వారు ఎందరో. అలాంటి వారిలో 'సత్యం' రాజేష్ కూడా ఒకరు. విలన్ అవుదామని ఇండస్ట్రీకి వచ్చిన అతడు అవకాశాల కోసం రెండు, మూడేళ్ల పాటు స్టూడియోల చుట్టూ తిరిగారు. 'సర్.. విలన్ గా చేస్తా. అవకాశమివ్వండి' అంటే 'నువ్వా.. విలన్‌గానా .. అంటూ పెదవి విరిచేవారు. ఈ క్రమంలో సరైన తిండి లేక బరువు తగ్గిపోవడంతో ముఖం కూడా పీక్కుపోయి, సన్నగా చిన్న పిల్లాడిలా కనిపించడంతో, విలన్ పాత్రలు అడిగితే నవ్వుకునేవారట. పట్టు వదలకుండా ఆడిషన్స్‌కు వెళ్లిన రాజేష్‌కు తొలుత హీరో స్నేహితుల బృందంలో ఒకడిగా అవకాశాలు రావడం మొదలు పెట్టాయి. వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని, గుర్తింపు తెచ్చుకునే సమయంలోనే సుమంత్ 'సత్యం' మూవీ రాజేష్ కెరీర్‌ను మలుపుతిప్పింది. అందులో సుమంత్ స్నేహితుడి పాత్ర కోసం తొలుత హాస్యనటుడు అలీని అనుకున్నారు. అప్పటికే సినిమా షెడ్యూల్ మొదలవడంతో అలీ కూడా షూటింగ్ లో పాల్గొనాల్సి ఉంది. అదే సమయంలో ఆయన దుబాయ్ వెళ్లారు. ఇండియాకు తిరిగి వచ్చే సమయంలో అక్కడ విమానం క్యాన్సిల్ అవడంతో రెండు రోజులు దుబాయ్ లోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఈలోగా అనుకున్న షెడ్యూల్ ఆలస్యమవుతుండటంతో దర్శకుడు సూర్య కిరణ్... రాజేష్‌ను ఆ పాత్రకు తీసుకుందామనుకున్నారు. ఇదే విషయాన్ని నిర్మాత నాగార్జున దృష్టికి తీసుకెళ్లడంతో



ఆయన తొలుత ఒప్పుకోలేదు. 'అలీ వచ్చేదాకా వేచి చూద్దాం' అన్నారు. దీంతో సూర్య కిరణ్ కలగజేసుకుని, 'రాజేష్ నటనతో పాటు, కామెడీ టైమింగ్‌పై నాకు నమ్మకం ఉంది. అవకాశం ఇవ్వండి' అనడంతో ఎట్టకేలకు నాగార్జున ఒప్పుకొన్నారు. అలా 'సత్యం'లో సతీష్ పాత్రకు రాజేష్ ఎంపికయ్యారు. తన నటన, కామెడీ టైమింగ్, 'పులి రాజా' అంటూ ఆయన చేసే హంగామా ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. ఇక కెరీర్లో వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది. ఈ సినిమాతో రాజేష్ బాబు కాస్తా.. 'సత్యం' రాజేష్ అయ్యారు. కమెడియన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గానే కాకుండా వైవిధ్యమైన పాత్రలను రాజేష్ పోషిస్తున్నారు. 'క్షణం'లో పోలీస్ ఆఫీసర్‌గా నటించి మెప్పించారు. ఇక 'మా ఊరి పొలిమేర'తో అందరికీ థ్రిల్ పంచారు. 'మా ఊరిపొలిమేర 2'లో తన నటనతో మరో మెట్టు ఎక్కారు. చేతబడులు చేసే వ్యక్తి కొమిరి పాత్రలో జీవించేశారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది.